THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fifteenth day of the Sixth Session of the

Andhra Pradesh Legislative Assembly.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 5th August, 1971.

The House met at Half-Past-Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

ORAL ANSWERS TO QUESTIONS

TELANGANA CLASS IV EMPLOYEES STRIKE IN 1969

281—

*1425 (1444-U) Q.—Sri Konda Lakshman Bapuji (Bhuvanagiri) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Telangana Class IV Employees went on strike in 1969;

(b) if so, on which date;

(c) on which date the said strike was withdrawn;

(d) on what assurances the strike was withdrawn;

(e) what were their demands;

(f) what are the developments pertaining to their demands;

(g) is it a fact that against the oral assurance given by the Chief Minister and the Chief Secretary, the Government refused to give due recognition to their organisation namely "Telangana Class IV Employees Central Association"; and

(h) why the said organisation has not been duly recognised?

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :—

(a) Yes, Sir. Some of the Telangana Class IV employees went on strike in 1969.

(b) The employees observed a token strike on 15th April, 1969 and again went on strike from 10-6-69 to 17-7-1969 (both days inclusive).

(c) The strike was called off on 17-7-1969.

(d) No assurances were specifically given to Class IV employees of Telangana.

(e) The demands made by the Class IV employees along with other employees were:

(1) Restoration of Hyderabad Mulki Rules with retrospective effect.

(2) Rectification of injustices done to Telangana services through a High Power Commission headed by a Supreme Court Judge.

(3) Maintenance of 1 : 1 ratio in the offices of the Heads of Departments and the Secretariat.

(4) Revision of pay scales on the basis of 1947 Pay Commission.

(5) Stopping forthwith victimisation of employees in all forms.

(f) A statement showing the developments pertaining to the demands is laid on the Table of the House.

(g) No such oral assurance was given.

(h) There being already a recognised service association viz., the All Andhra Pradesh Government Class IV Employees Central Association representing the Class IV employees of both Andhra and Telangana regions, the Government did not consider it either necessary or expedient to grant separate recognition to the Telangana class IV employees Association.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE WITH REFERENCE TO ANSWER TO CLAUSE (f) OF STARRED QUESTION No. 144-U (S. No. 281)

DEMAND NO. (1): RESTORATION OF HYDERABAD MULKI RULES WITH RETROSPECTIVE EFFECT:

A Full Bench of the High Court of Andhra Pradesh in its judgment, dated 9-12-1970 held that the Mulki Rules existing in the former Hyderabad State prior to the commencement of the Constitution of India in so far as they fix the qualification of 15 years residence for purposes of appointment to a post under the Government or other authority still continue as a valid law in force. The administrative steps that should be taken for implementing the judgment are under active consideration of the State Government in consultation with the Government of India.

DEMAND NO. (2): RECTIFICATION OF INJUSTICES DONE TO TELANGANA SERVICES THROUGH A HIGH POWER COMMISSION HEADED BY A SUPREME COURT JUDGE:

A High Powered Committee headed by the retired Chief Justice of the Allahabad High Court has been constituted in G. O. Ms. No. 85, General Administration (S. R.), dated 3-2-1970 to look into the grievances of Telangana employees, falling into the following categories :—

(a) Non-compliance with any directive of the Government of India regarding the equation of posts and integration of services ; and

(b) non-observance of any special provisions in the matter of recruitment, promotion, pay, etc. intended for safeguarding the service conditions of the Telangana employees.

DEMAND No. (3): MAINTENANCE OF 1 : 1 RATIO IN THE OFFICE OF THE HEADS OF DEPARTMENTS AND SECRETARIAT:

The demand was found to be altogether new and vague, inasmuch as it did not spell out in what categories the ratio was to be maintained. Nor is it possible to make provision for the maintance of 1 : 1 ratio in the offices of Heads of Departments and the Secretariat which are composite and statewide in character.

DEMAND NO. (4): REVISION OF PAY SCALES ON THE BASIS OF 1947 PAY COMMISSION:

A One Man Pay Commission was appointed to consider the various aspects of the pay scales. The One Man Pay Commission recommended 26 Classifications for the existing 143 scales in its Report after hearing almost all the Service Associations and Heads of Departments. The Government after considering the report, issued orders in G. O. Ms. No. 173, Finance (P. C.), dated 13-6-1969, revising the pay scales of Government Employees. The question of revision of pay scales based on the recommendations of Pay Commission of 1947 at this stage did not arise.

DEMAND No. (5): STOPPING FORTHWITH VICTIMISATION OF EMPLOYEES IN ALL FORMS:

Government issued the necessary orders in G. O. Ms. No. 479, General Administration (Ser. C), dated 17-7-1969 and G. O. Ms. No. 524, General Administration Department (Ser. C), dated 29th July, 1969.

శ్రీ కొండా లక్ష్మన్ బాపూజీ:—తెలంగాణా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ యొక్క స్ట్రెంగ్త్ ఎంత ఉన్నది? ఆంధ్ర ప్రాంతములో వారి స్ట్రెంగ్త్ ఎంత ఉన్నది? రెకగ్నైజ్ చేయడానికి స్ట్రెంగ్త్ బేసిక్ పాయింట్ కాదా?

శ్రీ కె. బ్రహ్మానందారెడ్డి:—స్ట్రెంగ్త్ పర్టికులర్సు కాదండి. మరి ఎప్పుడైతే ఆంధ్రా అండ్ తెలంగాణాకు కలిసి ఒక అసోసియేషన్ ఉన్నదో, సెపరేట్ అసోసియేషన్ అవసరంలేదు. A separate association was not necessary.

శ్రీ కొండా లక్ష్మన్ బాపూజీ:—ఎప్పుడైతే మీరు బేసిక్‌గా రీజినల్ సర్వీసస్‌ను రెకగ్నైజ్ చేస్తున్నారో, ఏవిధంగా అయితే తెలంగాణా ఎన్. జి. ఓస్ అసోసియేషన్ మీరు రెకగ్నైజ్ చేసినారో ఆ దృష్టితోనే మీరు ఈ ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయీస్‌కు కూడ ఒక సెపరేట్ అసోసియేషన్ రెకగ్నైజ్ చేయడం అనేది న్యాయము కదా? మరి మీ పోలసీ ఏమిటి? ఎక్కువ నోరు ఉన్నవారిని రెకగ్నైజ్ చేస్తారు, ఈ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ పేదవారు గనుక, నోరులేనివారు గనుక వారికి మాత్రము ఈ రీజినల్ బేసిస్ మీద చేయ మంటారా? ఈ డీవియేషన్ ఎందుకు వీరి విషయంలో?

Sri K. Brahmananda Reddy:—Because there is already an Association consisting of the entire Class IV people in the entire State.

Sri Konda Lakshman Bapuji :—You are saying that you have taken into account the strength of the Association. Whether the A.P. Association represents the Majority of the 4th class employees or not you are not able to say. You say you do not take into account the strength. You have already the Telangana N. G. Os. Association to represent the Telengana service. IV Class employees as a matter of fact.....మీకు జ్ఞాపకము చేస్తున్నాను. మీ ఛేంబర్‌లో వాళ్ళు మిమ్ములను కలుసుకొన్నప్పుడు, వాళ్ళ విషయము ఫేవరబుల్‌గా కన్సిడర్ చేస్తామని ఇండికేషన్ ఇచ్చారని వాళ్ళు అంటున్నారు. అది యథార్థమేనా ?

Sri C. V. K. Rao (Kakinada) :—The Chief Minister says that since Telengana N. G. Os. Association has been recognised, the Class IV need not be recognised. What is the harm in that, I do not know ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇప్పుడు ఆంధ్ర ఎన్. జి. ఓస్ అసోసియేషన్ ఒకటి ఉన్నది. తెలంగాణా నాన్‌గెజెటెడ్ ఆఫీసర్సు యూనియన్, ఇది 56 కు ముందే ఉన్నది. అవి రెకగ్నైజ్ అయి వస్తున్నాయి. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ మట్టుకు ఆంధ్ర అండ్ తెలంగాణా కలిసి ఒకటే ఉన్నది. వారు అందరికంటే తెలివైనవాళ్ళు. ఇద్దరు కలిసి ఒకటే పెట్టుకొన్నారు. అది న్యాయము కూడ.

శ్రీ సి. వి. కె. రావు :—ఆంధ్ర, తెలంగాణా కలిసి వారు ఒకటే పెట్టుకొన్నారు కదా ? మరి వారితో సంప్రతింపులు చేసేటప్పుడు, ఇద్దరిని కూర్చోపెట్టుకొని ఎందుకు చర్చించడంలేదు ? ఇద్దరు వస్తే, నీవు వద్దు, నీవు వద్దు అని అనడం ఎందుకు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను అనలేదు.

శ్రీ సి. వి. కె. రావు :—ఇద్దరు కలిసి కూర్చోవచ్చునని అనలేకపోయినారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వాళ్ళు ఇరువురు కలిసి చెప్పుకొనేటప్పుడు తప్పకుండా వింటాము.

Sri Kona Prabhakara Rao :—Under what provision of law these unions are being recognised. No. 2 is, when they are being recognised under the Trade Unions Act, is the Government aware that the High Court has held that the Government employees do not come under Trade Unions ? If so, whether the Government has thought out any alternative, whether to conduct negotiations with these employees' unions ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ట్రేడ్ యూనియన్ కాదు అనేది మీకు తెలుసు, నాకు తెలుసు. హైకోర్టువారు చెప్పారు అని తమరు చెబుతున్నారు. బాగానే ఉంది. ఇది ఆర్టికల్ 309 ఆఫ్ ది కన్‌స్టిట్యూషన్ క్రింద యీ అసోసియేషన్సును కన్‌సల్ట్ చేయటం, రికగ్నైజ్ చేయటం జరుగుతూ ఉంటుంది.

శ్రీ టి. పురుషోత్తమరావు :—తెలంగాణా ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌ను రికగ్నయిజ్ చేస్తారా అంటే వారికి జిల్లా కేడర్‌లో ఎపాయింట్‌మెంట్ ఉంది కాబట్టి యీ సమస్య ఉత్పన్నము కాదు అంటున్నారు. అది అర్థం కానటువంటి విషయము. ఎన్. జి. ఓ లను కూడ జిల్లా కేడర్‌లో ఎపాయింట్‌చేసే అధికారం జిల్లా కలెక్టర్స్‌కు ఇచ్చారు.

తెలంగాణా క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్‌కు ప్రత్యేక ప్రాబ్‌లమ్స్ ఉన్నవి కాబట్టి తెలంగాణా క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్ ఎసోసియేషన్‌ను ఇప్పటికైనా ఒప్పుకోటానికి కన్‌సిడర్ చేస్తారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—లేదు.

Mr. Speaker:—According to the Chief Minister, the Telengana N. G. Os. Association is in existence even prior to the formation of Andhra Pradesh State. It is not as though this Government has recognised. It has been there even before. The question is that the Telengana Class IV Employees Association should be recognised. According to him both of them have joined and formed into an association which has already been recognised. The Government does not see the necessity to recognise a separate union.

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తమ స్టాండ్ మారుస్తున్నారు. బాధ్యతగలిగినవారు తమ స్టాండ్ మారుస్తున్నారు. ముందు రికగ్నిషన్ కొరకు బేస్ అనేదానిలో వారి మెంబర్‌షిప్‌ను కన్‌సిడర్ చేయాలంటే—మెంబర్‌షిప్‌ను కన్‌సిడర్ చేయము అంటున్నారు. ఎపాయింట్‌మెంట్ విషయంలో ఇక్కడ జిల్లా లెవెల్‌లో ఎపాయింట్‌మెంట్ సమస్యలు ఉన్నవి అన్నారు. ఇక్కడ సెక్రటేరియట్‌లో హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్‌లో వారిని ఎపాయింట్ చేయటానికి 1 : 2 పోస్టులు వారికి ఉన్నవి. తెలంగాణా సమస్య వేయ ఉన్నప్పుడు, ముల్కీ సమస్య వేరే ఉన్నప్పుడు వారు స్వయంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాశారు. ఈ పర్వీసులను రీజినలైజ్ చేయాలని వ్రాశారు. రీజినలైజ్ చేయాలనేదానికి ఒకవైపు ఒప్పుకొంటూ, రెండవవైపు రీజినలైజేషన్‌ను వెనక్కుచేస్తూ ఇంకొకవైపు ఆంధ్రప్రదేశ్ అనేమాట మాట్లాడటం సరైనది కాదు. మొదట—వారి స్ట్రెంగ్త్‌ను గమనిస్తారా అని అడగదలచుకొన్నాను. ఆ రెండు ఆర్గనైజేషన్స్ స్ట్రెంగ్త్‌ను గమనించి నిజంగా తెలంగాణా అసోసియేషన్‌లో స్ట్రెంగ్త్ ఎక్కువ ఉన్నట్లయితే దానిని తప్పకుండా రికగ్నయిజ్ చేయవలసిన పరిస్థితి ఉంది. వారు నామినల్ స్ట్రెంగ్త్‌తో ఆర్గనైజేషన్ పెట్టుకొని వారు ఇంటరెస్ట్ సేఫ్‌గార్డ్ చేయలేరుకదా.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—లేదండి. రికగ్నయిజ్ చేయటం అన్న క్వశ్చన్ రాదు. ఇపుడు సెక్రటేరియట్ అసోసియేషన్స్‌లో — ఆఫీసర్స్ అసోసియేషన్‌కూడ సెపరేట్‌గా లేదు. It is a common thing. It is good.

Rules for the Recognition of Service Associations

282—

*1420 (1442-P) Q.—Smt. J. Eshwari Bai (Yellareddy):—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government is aware that the A. P. High Court has held in W. A. No. 500/69 that the Government has no power to issue rules under proviso to Article 309 of the Constitution of India in respect of service Associations;

(b) if so, whether the Government has taken action to repeal the rules for the recognition of Service Associations issued by it; if not, the reasons therefor ; and

(c) whether the Government intend to allow all Service Associations in the State to function on equal footing as it is the fundamental right of a distinct class of employees to form them-

selves into an Association under Article 19 (1) of the Constitution of India?

Sri K. Brahmananda Reddy:—(a) The implications of the judgment of the Andhra Pradesh High Court in Writ Appeal 500/69 with reference to A. P. C. S. (Recognition of Service Association Rules) 1962 are being examined by Government.

(b) & (c): Do not arise.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్ష, 1969 లో ఎ. పి. క్లాస్‌ఫోర్ ఎసోసియేషన్ ఫారమ్ అయింది. అది గవర్నమెంట్ రికగ్నయిజ్ చేసిందా? చేయకపోతే కారణం ఏమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—దాని సందర్భంలో అందరిని కనుక్కొన్నతర్వాత - The views of the Andhra N. G. Os. Association and the Telengana N. G. Os. Union were obtained. Both these bodies claimed that they represented 80 to 90 percent of the ministerial categories of all departments. కాబట్టి ఇది అనవసరము.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం):—అధ్యక్ష. అసోసియేషన్స్ రికగ్నయిజ్ చేయటం అన్నది ఫండమెంటల్ రైట్‌కదా. అది ఆలోచన చేయటం ఏమిటి? తప్పకుండా అది ఫండమెంటల్ రైట్‌గా గుర్తించి వెంటనే అమలుజరపాలి.

Sri K. Brahmananda Reddy:—Association may be a fundamental right, but recognition is not a fundamental right.

Sri P. Subbaiah:—Without recognition, how can an Association function, Sir?

Sri K. Brahmananda Reddy:—Why not?

Sri P. Subbaiah:—Recognition also is a part and parcel of the right of Association.

Sri K. Brahmananda Reddy:—For instance you and Mr. C. V. K. Rao may join together and form an Association. It does not mean that it should not function.

CONCESSION IN AGE LIMIT FOR THE TEMPORARY SERVICE

283—

*1607 (1674-T) Q.—Sri Vavilala Gopalakrishnayya (Sathenapalli):—Will hon. the Chief Minister be pleased to state:

whether the Government propose to give concession in age limit for those who had rendered temporary service in Government before becoming over-aged?

Sri K. Brahmananda Reddy:—No, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నో - అంటే ఏమిటి? వివరించి చెప్పాలి.

Sri K. Brahmananda Reddy:—Generally temporary appointments are made by the concerned appointing authorities where it is necessary in the public interest to fill emergency vancies.....

Mr. Speaker:—That is not the question. If a man has put in nearly two years temporary service and at a future date he might have been ousted.

Sri K. Brahmananda Reddy:—With a view, however, to see that the candidates who are working under the emergency provisions are not put to hardship. The age limit prescribed for recruitment for various services when competetive examinations or selections for recruitment of appoinments are to be followed for one reasen or the other, the Government issued general orders giving age concession to all the persons to the effect that the maximum age limit prescribed in Andhra Pradesh State and Subordinate Service Rules or the relevant special rules for direct recruitment for the services and posts under the State Government to be made by the A. P. Public Service Commission to be raised uniformly by a period not exceeding the period during which the recruitment of the posts fell due but was not made.

Mr. Speaker:—It does not cover these cases.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ ప్రతి సంవత్సరం జరగటం లేదు. కొన్ని సంవత్సరాలు రిక్రూట్‌మెంట్ జరగకపోతే ఎన్ని సంవత్సరాలు రిక్రూట్‌మెంట్ జరగలేదనేది కూడ కన్‌సిడర్‌చేసి ఏజ్ లిమిట్ కన్‌సెషన్ ఇవ్వవలసినది అని చెప్పినారు.

మిస్టర్ స్పీకర్:—స్పెసిఫిక్ ఇన్‌స్టెన్స్—23 సం. లు ఉన్నటువంటివాడు రెండు సం. లు సర్వీసు చేస్తే—Some man who has about 23 years of age would have put in two years service as a temporary clerk. Again when a vacancy arises he might have been over aged. The service which he has put in, i. e., 2 years is not taken into consideration for the purpose of computing the age.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—డిస్ట్రిక్ట్ కలెక్టర్‌కు కూడ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. అది 28 ఉంటే అటువంటి కేసులలో 30 చేసినారు.

మిస్టర్ స్పీకర్:—వారి పాయింట్ ఏమిటంటే - వారు ఇన్ని సం. లు సర్వీసు చేసినపుడు—That is not taken into consideration. It should be taken into consideration. It seems there is reason for the Government to consider.

Sri K. Brahmananda Reddy:—I do not know. There are several orders on the subject. If they specifically come and discuss with me or write to me, I will get that examined.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మీరు ఇచ్చిన ఏజ్‌కు వాడు ఉద్యోగంలో చేరాడు. ఐదారు ఉద్యోగాలు వచ్చేవి ఉన్నవి. ఇంతలోకి యీ ఉద్యోగంలోకి వెంటనే రమ్మనేటప్పటికి వచ్చాడు. ఈ ఉద్యోగం రెండుమూడు నెలలు చేసి వెళ్లేటప్పటికి సరిగా రెండు రోజులలో వాడికి ఏజ్ వెళ్ళిపోతున్నది. అందువల్ల గవర్నమెంట్ సర్వీసులో చేరిన తర్వాత (వాడికి ప్రయారిటీ ఇవ్వమని అడగటంలేదు) డిస్‌క్వాలిఫికేషన్ లేకుండా ఆ ఏజ్ మాత్రం ఎక్సెంట్ చేయాలని చెబుతున్నాను.

Sri K. Brahmananda Reddy:—In that connection, some instructions have already been issued. But if the instructions already there do not cover all the cases, we will consider.

శ్రీ జి. వెంకటరెడ్డి (కొవ్వూరు) :—గవర్నమెంట్ ఇదివరకు 25 సం. ల లోపు ఉన్నవారికి ఉద్యోగాలు అని నిర్ణయం చేసినారు. ఇపుడు 28 సం. లకు పెంచేందుకు నిర్ణయం చేసిందా? ఆ ఆర్డర్ ఇస్యూ చేసిందా? కలెక్టర్‌కు రిక్రూట్‌మెంట్ విషయంలో క్వాలిఫికేషన్స్ రూల్సు ప్రిస్క్రిబ్‌చేసి యీ పద్ధతి ప్రకారం చేయాలని డైరక్షన్స్ ఇచ్చారా?

Sri K. Brahmananda Reddy:—Yes, Sir. To both the questions 'yes'.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :—అసలు ఉద్యోగాలు లేనేలేవు అనే విషయం తెలుస్తున్నది. కనుక వయఃపరిమితి తీసివేసి ఎప్పటికైనా అవకాశం వచ్చేటట్లు చూడడం మంచిదేమో ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—50 ఏండ్లకు అప్పాయింట్ చేయమని తమ అర్థమా? సర్వీస్ ఉంటే అతనికి జీవితంలో ఒక ఆశ ఉండాలి, ప్రమోషన్ ఉండాలి. రిటైర్ అయితే పెన్షన్ ఉండాలి. ఇవన్నీ ఉండాలి. అందుకని ఒక పరిమితి ఉండడం న్యాయం. 25 సంవత్సరాలే మంచిది. మనకు ఉన్నటువంటి పరిస్థితులలో 28 చేశాము. ఏదైనా ఎమర్జన్సీ రిక్రూట్‌మెంట్ అయితే 30 అన్నాము.

Dr. T. V. S. Chalapathi Rao (Vijayawada - East):—Sir, it is conceded by the Planning Commission, the Government of India and all Governments in the country that from Plan to Plan there is back-log of these unemployed people. Every year there is addition of force. So the unemployed who is unemployed in the first plan period continues to be unemployed during the rest of the Plans also. So, recently they have decided to abolish the date of recruitment not as he said upto 50 years but upto 30 years. Will the Government be pleased sympathetically to consider this because it is not the fault of the candidates who have applied for employment but it is because of the failure of the Government to provide them employment from Plan to Plan, this contingency has arisen. Therefore, it deserves sympathetic consideration Sir. Will the Chief Minister give a sympathetic lead to this?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వెంకటరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు 28 వీళ్ళు చేశాము అని చెప్పాను.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :—28 చాలదు. 29 అంగీకరించారు కనుక 30 చేస్తే న్యాయంగా ఉంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అప్పటికే పిల్లల బారం వగైరా ఎక్కువ అవుతుంది.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—షెడ్యూల్ కాస్ట్స్‌కు యిచ్చిన కన్‌సెషన్స్, క్రిష్టియన్స్‌కు ఎక్‌స్టెండ్ చేస్తారా? ఇద్దరు సేమ్ లివింగ్ కండిషన్స్‌లో ఉన్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—క్రిష్టియన్స్ అంటే దీనిలో రకరకాలైన క్రిష్టియన్స్ ఉన్నారు. హరిజన్స్‌గా ఉండి కన్‌వర్‌టెడ్ క్రిష్టియన్స్ ఉన్నారు. సోషల్ ఎకనమిక్

స్టేటస్ ఉన్నవారు ఉన్నారు. వేరే క్రిష్టియన్స్ ఉన్నారు. నాకు ఆక్షేపణ లేదు. But Harijan Christians, their name is not mentioned anywhere in the Constitution as being entitled to any kind of concession. వాళ్ళకు చేస్తే కడమవాళ్ళకు ఎందుకు చేయకూడదని డిస్‌క్రిమినేషన్ వస్తే రావచ్చు. They are all grouped under one head. They do not come under separate category. Whether we can take a particular group out of it and do something must be considered, Sir. దానికి నాకేమీ ఆక్షేపణ లేదు.

Sri Y. Venkata Rao:—This is a thing to be considered. No, no. That is a thing which must be examined. For instance....

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:—సోషల్ వెల్‌ఫేర్ సందర్భంలో కూడ మనం అనేకమైన కన్‌సెషన్స్ హరిజన్స్‌కు యిస్తూ ఉన్నాము. హౌస్‌సైట్స్ విషయంలో గాని స్కాలర్‌షిప్స్ వగైరాలలో వాళ్ళకు సెపరేట్ ట్రీట్‌మెంట్ చేస్తూనే ఉన్నాము. బాక్‌వర్డ్ క్లాసెస్ కమిషన్‌లో కూడ హరిజన్ క్రిష్టియన్స్‌కు కూడ ఒక స్థానం యిచ్చాము. అడ్మిషన్స్‌కే గాని యితర రకాలై నటువంటి.....

Sri Y. Venkata Rao:—Just the same way, you may extend the same kind of facility or concession.

Mr. Speaker:—He said he will get it examined.

Sri K. Brahmananda Reddy:—We will see that.

(శ్రీ) పి. సుబ్బయ్య:—ముఖ్యమంత్రిగారు జనరల్‌గా వయఃపరిమితి పెంచడం ఒకటి; పెంపరరీ ఉద్యోగులకు వాళ్ళ వయస్సు పోతున్నదని యివ్వడం. పి.డబ్ల్యు.డి. లో ప్రాజెక్ట్సులో వర్క్ చార్జ్‌డ్ అంతా, వాళ్ళు డిప్లొమా హోల్డర్స్ వర్క్‌చార్జ్‌డ్‌గా పనిచేస్తూ ఉంటారు. 7, 8 సంవత్సరాలు అయిన తరువాత వారిని యింటికి పంపిస్తారు. అప్పటికి వారి వయస్సు మించిపోతుంది. అట్లాంటివారికి ఎగ్జంప్షన్ యివ్వాలి. అది ముఖ్యమైనది.

Sri K. Brahmananda Reddy:—There are already some instructions on the subject. Some others have been considered and they have been found to be violating Art. 14 and 16 of the Constitution. If you want, I can arrange for a small discussion.....

Mr. Speaker:—Please do one thing. I would request the Leaders of the Parties to go and discuss with the Chief Minister about this matter and come to some kind of decision.

IRREGULAR APPOINTMENTS AND PROMOTIONS ORDERED PRIOR TO THE FORMATION OF ANDHRA PRADESH

284—

*1577 (1672-H) Q.—Sarvasri G. Latchanna (Sompeta), and B. Rathnasabhapathy (Rajampeta):—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that with a view to give, out of the way benefits, irregular and untenable appointments and promotions were ordered by the Government of Ex-Hyderabad State immediately prior to (6 months) the formation of Andhra Pradesh on 1—11—1956, contrary to the letter and spirit of the instruction

given by the Home Ministry of Government of India; if so, please furnish the detailes of such appointments and promotions together with the sanctioned strength and the actual posts existing against the same; if the number of actual posts was in excess of the sanctioned strength, what steps were taken to rectify this position;

(b) whether similar irregularities were committed in ex-Andhra State prior to 1—11—1956? and

(c) if so, furnish full details?

Sri K. Brahmananda Reddy:—The particulars have been called for from all the Departments for examining whether any irregular appointments were made in contravention of the instructions of the Government of India. The particulars after receipt will be placed on the Table of the House.

శ్రీ బి. రత్నసభాపతి :—అసెంబ్లీ సమావేశం అయ్యేలోపుగా పర్టిక్యులర్స్ వస్తాయని ఆశిస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇది చాల పెద్ద క్వశ్చన్. This requires gathering of lot of material, Sir. And I do not think we can get it so soon.

శ్రీ జి. వెంకటరెడ్డి :—ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు ఆంధ్ర సర్వీస్‌లో ప్రొబేషనరీ పీరియడ్, టెంపరరీగా ఉన్నవారిని పర్మనెంట్ చేయలేదు. ఇక్కడ హైదరాబాద్‌లో విత్‌ఇన్ టు మన్త్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడుతుందనగా, అందరినీ రెగ్యులర్ చేశారు. అందువల్ల ప్రమోషన్స్‌లోగాని లిస్ట్‌లోగాని చాల డిఫరెన్స్ కనబడుతున్నది. That is the spirit of the question. Whether the Government is prepared to examine that anomaly.

Sri K. Brahmananda Reddy:—I understand the spirit of the question, Sir. But the point is, we have asked for information from the Heads of Departments. It will take some time. After the information is received, then only it can be further examined.

శ్రీ బి. రత్నసభాపతి :—ఇన్‌ఫర్మేషన్ గేదర్‌చేయడానికి చాల టైమ్ పడుతుంది అన్నారు. ఈ సమావేశంలో రాదేమో ? ఈ టరమ్‌లో కూడ మనకు యిన్‌ఫర్మేషన్ వస్తుందనే నమ్మకం లేదనే అభిప్రాయం ఏర్పడింది. అట్లాంటి యిరెగ్యులారిటీస్ ఆంధ్రప్రదేశ్ ఫార్మేషన్ కాకమునుపు జరిగినాయని ఆంధ్రప్రదేశ్ ఫార్మేషన్ అయిన తరువాత దృష్టికి వచ్చినాయా ? వచ్చిఉంటే రెండు ప్రాంతాల యిరెగ్యులారిటీస్‌ను కరెక్ట్ చేయడానికి ఏమి యాక్షన్ తీసుకున్నారు ? అట్లాంటిది ఏదైనా యిన్‌ఫర్మేషన్ యివ్వగలుగుతారా ?

మిస్టర్ స్పీకర్ :—స్పెసిఫిక్ యిన్‌స్టెన్స్ ఏదైనా దృష్టికి తేవాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ముందు యిన్‌ఫర్మేషన్ రావాలి. యిన్‌ఫర్మేషన్ వచ్చిన తరువాత రెగ్యులర్ యిరెగ్యులర్ చూడాలి. ఒకవేళ యిరెగ్యులర్‌గా వారు చేసినా వీరు చేసినా దానిని ఎట్లా సరిదిద్దాలి ? సరిదిద్దితే వచ్చే కాంప్లికేషన్స్ ఏమిటి ? ఇవన్నీ ఎగ్జామిన్ చేయాలి.

Sri G. Rajaram:—May I know from the Government, Sir, whether a representation has been made by the Assistant Engineers of the Telangana region to the effect that in the Andhra region prior

to the formation of Andhra Pradesh overseers were promoted as Junior Engineers on whole-sale basis to enable them to come to the competition of the Assistant Engineers of this region ?

Sri K. Brahmananda Reddy :—Separate question.

Sri C. V. K. Rao :—Now it appears that the information is very inconvenient for the Government, as such much delay is being caused. What is the point in coming before the House when the information is not there.

Sri K. Brahmananda Reddy :—As the L. A. Q. is posted for answer to-day, I had to reply, Sir.

(శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—ఈ ఇన్‌ఫర్‌మేషన్ ఎక్స్-హైదరాబాద్ గవర్న్‌మెంటునుండి, ఈ గవర్న్‌మెంటునుండి రెంటినుండి కలెక్ట్ చేస్తున్నారా ? లేక ఒకచోటనుండే కలెక్ట్‌చేస్తున్నారా ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఈ కొశ్చెన్ వచ్చినప్పుడు సహజంగా వారు చేసిండీ, మీరు చేసిందీ కూడా అడగాలి.

(శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—అడగాలి సరే, అడుగుతున్నారా ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అనుకుంటున్నాం.

World Tour of Andhra Pradesh Ministers

285.—

*1474 (1665-G.) Q.—Sarvashri A. Madhava Rao (Nellore), R. Mahananda (Darsi), D. Venkatesam (Kuppam), T. S. Murthy (Warangal), P. Narasinga Rao, T. Purushatham Rao and N. Ramachandra Reddy, M. L. As. :—Will hon. the Chief Minister be pleased to state :

(a) how many ministers of our State undertook World tour recently ;

(b) the purpose of their visit and the benefit the State achieved therefrom ;

(c) the cost incurred by the State towards the tour ; and

(d) what is the foreign exchange involved ?

Sri K. Brahmananda Reddy :— (a) Chief Minister and Minister for Commerce and Export Promotion visited Japan in September, 1970.

(b) Chief Minister visited Japan and other South East Asian Countries in August/September, 1970 to meet representatives of Industry and the Government of Japan with a view to exploring the possibilities of establishing more industries in this State with their collaboration. The Minister for Commerce and Export Promotion visited Japan and other South East Asian Countries in September, 1970 and he led a study team from this State to those countries.

The purpose of his visit was to develop contacts and to study conditions in the South East Asian Countries to promote Export of the products of Andhra Pradesh. As a result of these contacts, there are possibilities of getting orders for exporting certain minerals of the value of Rs. 33 lakhs.

(c) (1) The following expenditure was borne by the Government in respect of the tour of Chief Minister :—

(a) 1st Class air travel fare to and fro ... Rs. 7144/-

(b) Daily allowance at £ 20 (Sterling) per day for the entire period including stay abroad.

(c) £ 100 (Sterling) towards entertainment expenditure.

(2) The following expenditure was borne by the Government in respect of the tour of Minisfer (Commerce & Export Promotion) :—

1. Air fare etc.	...	Rs. 6,500-00
2. Daily allowance and other incidental charges	...	Rs. 7,020-00
3. Expenditure on excess baggage		Rs. 4,380-03
Total		Rs. 17,900-03

(d) The foreign exchange involved is as follows :—

For Chief Minister ... £ 420 (Sterling)

For Minister (Commerce & Export Promotion) ... £ 334 (Sterling)

Sri C. V. K. Rao :—I would like to know one thing. Will the hon. Chief Minister tell us whether the Ministers including the Chief Minister during their tour to Japan and other South East Asian Countries had good time?

Mr. Speaker :—You mean, what did they do in those countries?

Sri C. V. K. Rao :—That is, did they discharge their duties?

శ్రీ ఆర్. మహానంద :—ఆయా దేశాల ఆర్డర్సుకు సంబంధించి 33 లక్షలమేరకు ఆర్డర్సు సేకరించామన్నారు. సేకరిస్తే యిప్పటివరకు దాని ఫలితమేమిటి? ఏమైనా అమలు జరిపారా? రెండవది—ముఖ్యమంత్రిగారేగాక, ఇంకా కొంతమంది యితర మంత్రులు కూడా పర్యటన చేసినట్లుగా పత్రికలలో చూశాము. వారి పర్యటనోద్దేశమేమిటి? వాటివలన మన రాష్ట్రానికి కలిగిన ఫలితమేమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు వారి డబ్బుతోనే పర్యటనచేశారు. గవర్న్మెంటు డబ్బుతో కాదు. గవర్న్మెంటు డబ్బుతో పోయింది మేమిద్దరమే.

Dr. T. V. S. Chalapathi Rao :—It was reported in the Press that the Chief Minister was invited by the Government of Japan. In fact their officer had met him here and discussed with him all the details. Such being the newspaper report, how is it, we are

surprised this Government has borne out all the expenditure? No. 2. In the past Assembly when you were also the Speaker, when Sri A. C. Subba Reddy visited Japan and Chenna Reddi visited the European countries they submitted reports and placed them on the Table of this House. Why the Chief Minister and the other Minister failed to furnish such reports to this House?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇన్విటేషన్ వారు యిచ్చినంతమాత్రాన వారే ఖర్చు పెట్టుకుంటారని ఎక్కడా లేదు.

Dr. T. V. S. Chalapathi Rao :—We are all proud that the Chief Minister was invited by the Government of Japan.

Sri K. Brahmananda Reddi :—It is true. There is no doubt about that. But we went there at our own expense.

Dr. T. V. S Chalapati Rao :—On previous occasion Sri A. C. Subba Reddi submitted a report, when he visited Japan. Similarly Dr. Chenna Reddi when he visited East Asian Countries he placed the report on the Table of this House. At least will you be pleased to place them before the close of the Session, Sir?

Sri K. Brahmananda Reddi :—I don't think it is very necessary. Some other officer accompanied me. The Managing Director of the Industrial Development Corporation accompanied me. I can ask him to do so.

Dr. T. V. S. Chalapati Rao :—We feel so, Sir.

శ్రీ డి. వెంకటేశం :—ముఖ్యమంత్రిగారు 33 లక్షలరూపాయిల మేరకు ఆర్డర్సు సంపాదించామన్నారు. అవి ఏ కమొడిటీస్‌కు సంబంధించి?

Sri K. Brahmananda Reddy :—As a result of the contacts there are possibilities of getting orders for exporting 6000 tons of parts and 6000 tons of granite stones to Japan. The total foreign exchange likely to be earned is about Rs. 33 lakhs. Besides there are prospects of getting orders for further quantities. But how much has been exported afterwards, I will get the information and tell you.

Mr. Speaker :—Please get the information and inform the House.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—జపాన్ పర్యటన సందర్భంలో ముఖ్యమంత్రి గారితోబాటుగా మద్ది సుదర్శనంగారు కూడా వెళ్ళినట్లున్నది. వారి ఖర్చు ఎవరు భరించారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఈస్టు గోదావరినుండి కూడా కొంతమంది వచ్చారు. వారి ఖర్చు వారే భరించారు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—ఉప్పువుందా? అంటే చింతపండు వుంది అన్నట్లుగా వుంది వారి సమాధానం.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏదీ లేదని చెప్పడంకంటే వున్నవి చెప్పడం మంచిదిగదా.

మిస్టర్ స్పీకర్ :—ఉప్పువున్నదా ? అంటే ఉప్పు వున్నది, చింతపండు వున్నది, మిరపకాయలు కూడా వున్నాయి అంటున్నారు.

ISSUE OF PATTA FOR HUNDRED ACRES IN HASTHAPUR, CHEVELLA TALUQ

286—

*1582 (1668-T) Q.—Sri Ch. Rajeswara Rao (Sircilla) : —Will the Hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that one Mr. Abdul Rasheed, an employee of the Municipal Corporation of Hyderabad had fraudulently obtained patta for S. No. 57/2 to 57/7 measuring 100 acres in Hastapur of Chevella Taluq, Hyderabad District in the year, 1966 ;

(b) whether it is also a fact that the same land was transferred to Mr Kore Venkaiah, the Malipatel of Hastapur under Section 50-B of the Tenancy and Agricultural Lands Act ; and

(c) Whether the matter was brought to the notice of the Hon. Minister for Revenue and if so, the action taken thereon ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :— (a) (b) and (c) The answer is placed on the Table of the House.

PAPER TO BE PLACED ON THE TABLE OF THE HOUSE

Vide L. A. Q. No. 1668-T (starred) 286 by Sri Ch. Rajeswara Rao, M. L A.; Cls. (a) (b) & (c) According to the reports available with the Government there are certain judgments of the Civil Courts to the effect that Sri Abdul Rasheed and Sri Kore Venkaiah are the lawful owners of the land in S No. 57 Hastapur Village, Chevella Taluk, Hyderabad District It is also reported that all the cases pending with the Tahsildar Chevella under section 50-B of the Hyderabad Tenancy and Agricultural Land Act, 1950 have been disposed of. However, the representation of Sri Banda Jangaiah and others alleging, irregularities and fraud in the transactions is under the consideration of Govt. and appropriate orders will be passed as early as possible.

OCCUPATION OF I. S. F. AND NON I. S. F. LAND IN BANJARA HILLS BY THE EX-NIZAM

287—

*1562 (1671-K) Q. - Sri Vavilala Gopala Krishnayya :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether Sri Vavilala Gopalakrishnayya, M.L.A. had sent a representation on 16th February 1970, to the Revenue Minister relating to the occupation of land in Banjara Hills, I. S. F. and Non I. S. F. lands by Ex-Nizam ; and

(b) if so, what was the action taken so far ?

Sri P. Thimma Reddy :—(a) Yes, Sir.

(b) It is under the active consideration of the Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—'యాక్టివ్ కన్సిడరేషన్' అంటారేమిటి? వారు 600 ఎకరాల పొలం కాజేశారు. ఎవిక్ట్ చేయమని జాయింట్ కలెక్టరును పంపారు. జాయింట్ కలెక్టర్ వెడితే ఆయనను పంపేశారు. ఇప్పుడు యాక్టివ్ కన్సిడరేషన్ అంటారేమిటి ?

Sri P. Thimma Reddy: The Board of Revenue has again fixed a date of hearing. One of the parties has asked for an adjournment. It is likely to come up on 21st August, 1971.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రెవిన్యూబోర్డు అంటారేమిటి ? అది కాబినెట్ కాదా ? గవర్నమెంటును మేము అడిగాము. ఎంక్వయిరీ అన్నారు. రెవిన్యూబోర్డు షెల్వ్ చేసి కూర్చున్నది. గ్వినీగారిని ఎంక్వయిరీ చేయమంటే ఆయన తమ ఎంక్వయిరీలో యిది తప్పు అని చెప్పారు. రెవిన్యూబోర్డు మెంబర్ యిది తప్పు అని చెప్పారు. మళ్లీ మంత్రిగారు రెవిన్యూబోర్డు అంటారేమిటి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇప్పుడు మనకున్న చట్టము, రూల్సుప్రకారం రెవిన్యూ బోర్డువారు దీనిని పరిష్కారం చేయాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎన్నాళ్ళు చేస్తారు ? నేను యిచ్చింది '70, ఫిబ్రవరిలో.' ఇప్పటికి సంవత్సరమున్నర దాటింది. అంతకుముందు రెండుసంవత్సరాలైంది ఎంక్వయిరీలో.

Mr. Speaker:—The Revenue Minister may please ask them to expedite it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రెవిన్యూబోర్డును రద్దయినా చేయండి. లేకపోతే, రెవిన్యూ రికార్డును, దానినంతా మీకు సబార్డినేట్ అయినా చేయండి. లేకపోతే వారు కాబినెట్ నెత్తిమీద కూర్చుంటున్నారు. కాన్‌స్టిట్యూషన్‌లో ఎక్కడా రెవిన్యూబోర్డు లేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నేను అవన్నీ చదవలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కాన్‌స్టిట్యూషన్ చదవకుండా వారు బి. ఎల్. ఎట్లా చదివారు ?

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—రాజకీయబాధితులకెవరికీ అయిదెకరాలకంటే ఎక్కువ యివ్వలేదు; ఆయనగారికి ఆరువందల ఎకరాలు ఎట్లా యిచ్చారు ? బీదవాడికి ఒక పెంటు భూమి కూడా దొరకడం కష్టమైపోతున్నదిగదా, వారికి ఆరువందల ఎకరాలు ఎట్లా యిచ్చారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆయన కూడా రాజకీయ బాధితుడే, రాజకీయాల బాధితుడే.

COLLECTION OF KISTS IN NELLORE AND CHITTOOR DISTRICTS.

288—

*1569 (1671- Y) Q.—Sri K. Munuswamy (Satyavedu):-Will the Hon. Minister for Revenue be pleased to state:

(a) whether is it a fact that a special drive to collect kists was introduced and the Revenue Officials are harassing the Ryots at Nellore district and Chittoor district with effect from 1-12-1970;

(b) whether the Government are aware that due to untimely rains crops were now raised and they will come for harvest in the month of March, 1971; and

(c) if so, will the Government instruct the Collectors of both the Districts to postpone the drive to March 1971?

Sri P. Thimma Reddy:—(a) Government have issued instructions to launch a special drive for collection of land revenue arrears with effect from 1-12-1970 to middle of March, 1971 in view of the good crop prospects in the year 1970 and that the special drive does not likely cause hardship to the ryots. The taluk officers of Chitoor District are instructed not to take coercive steps in case of small ryots. The Collector of Nellore also issued instructions not to resort to coercive processes in collecting dues wherever crops failed.

(b) In Chittoor District there was wide spread rain fall during June to September, 1970 and the condition of the crops was satisfactory except Pallam Firka of Srikalahasti Taluk and harvesting of the crops was over. In Nellore District the rain-fall during June to September, 1970 was more than the normal in all the Taluks, but the rain-fall received during North East monsoon period has been considerably below normal. The paddy and Jowar was already harvested during January to March, 1971 whereas the groundnut (un-irrigated) was harvested in December, 1970.

(c) Does not arise in view of (a) & (b).

(శ్రీ కె. మునిస్వామి :—నదరన్ ఏరియాలో సామాన్యంగా మార్చిలో హార్వెస్ట్ వస్తుంది. నవంబరు, డిసెంబరు నెల్లో డిమాండు వస్తుంది. అల్లాకాకుండా హార్వెస్ట్ ఐన తర్వాత డిమాండు ఇచ్చేట్లు ఆర్డర్సు ఇస్తారా?

Shri P. Thimma Reddi:—That can be considered.

(శ్రీ పి. శివయ్య :—తమరు కొయర్సివ్ మెథడ్స్ తీసుకోవద్దని చెప్పామని అన్నారు. కాని టార్గెట్స్ ఫిక్సుచేసి ఇన్ని లక్షలు వసూలుచేసి ఇవ్వాలని ఇదివరకే పంపారు. కొయర్సివ్ స్టెప్స్ తీసుకోవద్దని టెలిగ్రాం పంపినప్పటికి అంతకుముందే టార్గెట్స్ ఫిక్స్ చేసారు. టార్గెట్స్ దృష్టిలో పెట్టుకొని ఐనా కొయర్సివ్ స్టెప్స్ తీసుకోవద్దని చెప్పారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—వసూలుచేయవలసిన అవసరం ఉంది. కొయర్సివ్ స్టెప్స్ తీసుకోవద్దంటే ఇంటివద్ద కూర్చోవచ్చును. వసూలుచేయాలని ప్రయత్నంచేస్తారు. వసూలు చేయలేదని దండించడం లేదు, in the case of small ryots.

Mr. Speaker:—They are not being asked because they have not reached targets.

(శ్రీ డి. వెంకటేశం :—చిన్న రైతులపై కొయర్సివ్ స్టెప్స్ తీసుకోవద్దంటే చిన్న రైతులంటే డిఫినిషను ఏమిటి?

Sri P. Thimma Reddy:— We have issued instructions. రు. 200 లు కంటె తక్కువ డ్యూ ఉన్న వారికి తొందరచేయవద్దని అన్నాం.

శ్రీ అంజనరెడ్డి :—రు. 200 లు ఒక ఫసలీకి సంబంధించినదా ? ఐదారు ఫసలీ లై తే చిన్న రైతుకు కూడా పేరుకుపోయి అంతవరకు వస్తుంది. రిమిషన్ ఇచ్చినవారికి కూడా జప్తులు వేస్తున్నారు. దానిపై ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—డ్యూస్ అన్నాం. ఇన్ని ఫసలీలని అనలేదు. It may be from the old faslies also.

DISPUTE REGARDING THE ASSIGNMENT OF BANJAR LANDS IN SRIKALAHASTI TALUK

289—

*1578 (1672) Q.—Sri R. Satyanarayana Raju :—Will the Hon'ble Minister for Revenue be pleased to state :

(a) Whether the Goverment are aware of the disputes going on between nearly 2 thousand Harijans and the landlords belonging to Vagaledu, Yalavedu, Sanigalamitta, Palachur Pulluru, Jeelapaturu, Neluballi, Aarlapadu, Katuru, Chillakuru, Kandluru, Bheemavaram, Poyya, Palla nalak Butchinayudu Kandriga and Yempedu villages in Srikalahasti Taluk, Chittoor District with regard to assignment of Banjar lands ; and

(b) the reasons for the delay on the part of the Government in passing orders for the immediate issue of pattas to the Harijans for the said lands under dispute ?

Sri P. Thimma Reddy :—(a) and (b) The answer is placed on the Table of the House.

ANSWER PLACED ON THE TABLE OF THE HOUSE

Vide L. A. Q. No. 1672 Q. (Starred) S. No. 289. It is reported that there are disputes between Harijans and land-lords in respect of assignment in some villages. The reason for the delay in passing orders for the immediate issue of pattas to the Harijans for the lands under dispute are generally in following :

(i) Disposal of objections.

(ii) Change of classification of land.

(iii) Fixation of market value.

(iv) Disposal of Writ Appeal.

(v) Pending receipt of technical opinion form P. W. D. in respect of tank bed lands.

(vi) Refusal of the Village Assignment Committee to sign assignment proposals.

The detailed reasons for the delay in assignment of lands in respect of each of the villages are as follows :

1. Vagaledu : Survey work has been completed in respect of S. No. 87. It is reported that transfer proposals are being sent to the Sub Collector, Chandragiri. Out of an extent of 105 acres in which assignments were made during F. 1377, in respect of about

57.00 acres, assignments were made to ineligible landlords and action is being taken to cancel the pattas and re-assign these lands to landless poor.

2. Senigalamitta: There are objections against the lands already assigned and the matter is pending enquiry with the Sub-Collector, Chandragiri. The Collector has reported that action will be taken after the assignments already made are cancelled. There is no other land available in this village. Hence there is proposal to assign the lands covered by S. No. 302 of Akkurthi Village.

3. Palachur: 90 acres of Assessed Waste wet lands are project affected lands Proposals for fixing market value of the lands are pending. A decision has recently been taken delegating powers to Collectors to fix market value, instead of referring every case to the Board of Revenue. Orders in this regard are under issue. Assignment of these land will be speeded up.

4. Valavedu: The Collector has stated that action will be taken to assign the lands after approval of the proposals sent to the Sub Collector, Chandragiri by the Tahsidar, Srikalahasti. The Collector has also reported that some objection petitions have been received stating that the lands were assigned to some landed ryots; that enquiries have been taken up in such cases and that steps are being taken to cancel lands assigned to the landed ryots and to assign them to the landless poor.

5. Pullur: The Collector has stated that transfer proposals are due from the Tahsildar, Srikalahasti and action will be taken to assign the lands after change in the classification is effected.

6. Jeelaputur: S. No. 2 measuring 328 acres was granted on ryotwari patta to Sri Chengaiah and 18 others. On the revision petition filed by the Collector to the Director of Settlements, it was rejected as time barred. The matter is pending under writ appeal before the High Court.

7. Neluballi: 22 acres of Assessed Waste Wet lands are project affected lands. They are under the sivaijama occupation. The Collector has reported that action for assignment of these lands will be taken up after fixation of market value.

8. Arlapadu: The Collector has reported that action for assignment will be taken after change of classification in respect of S. Nos. 286, 326 and 327 classified as grazing ground poramboke.

9. Katur: The land to be assigned in S. No. 195 classified as Road Poramboke is covered by Settlement dispute and assignment will be made only after the matter is finally disposed of by Settlement Authorities.

10. Chillakur: Change of classification in respect of S. No. 1 and 3 classified as Adivi and Grazing Ground Poramboke respectively have to be effected before assignment. The Collector has reported that action is being taken accordingly. In respect of 22 acres assessed Waste Wet lands, market value has to be fixed as they are project affected lands.

11. Kandloor: About 40 acres of Unassessed Waste Wet land is available for assignment. This was proposed for assignment for harijans. It is under the sivaijama occupation of the harijans. These lands could not be assigned to them as the other ryots of the village opposed the assignment of these lands on the ground that they are required for communal purposes.

12. Bhimavaram: There is no assignable land in Bhimavaram. The Collector has reported that lands available in Ravulapadu are being assigned to the Harijans.

13. Poyya: There is no land available for assignment.

14. Pallamala: An extent of 200 acres in S. No. 220 classified as Unassessed Waste is covered by Settlement disputes and it can be assigned only after the matter is finally disposed of by the Settlement authorities.

15. Buchinaidu Kandriga: There is no land available for assignment.

16. Yempedu: No report from the Collector about this village.

(శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకాలో 16, 17 గ్రామాలలో రెండువేలమంది హరిజన కుటుంబాలకు సంబంధించిన భూమి తగాదాలు ఉండడం మంత్రిగారికి తెలుసు. ఇదివరకు మహజర్లు ఇచ్చినప్పటికి భూస్వాముల చేతులలోనుంచి తీసుకోడం జరుగలేదు. తొలగిస్తాం అనడమే కాని తొలగించడం జరుగలేదు. మంత్రిగారు ఆ జిల్లావారే కాబట్టి చర్య తీసుకుంటారా ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—వెస్టుగోదావరి వారైనా సత్యనారాయణరాజుగారే ఇంత శ్రమ తీసుకున్నప్పుడు నేను ఎందుకు శ్రమ తీసుకోను ? నేను అక్కడకు వెళ్ళినప్పుడు ఉద్యోగులను పిలిపించి చెప్పాను. శ్రద్ధ తీసుకుంటున్నాను.

INCIDENCE OF TITANUS DISEASE

290—

*1108 (1555) Q.—Sri T. V. S. Chalapathi Rao:—Will the Hon. Minister for Health and Medical be pleased to state:

(a) The incidence of Titanus disease in our State during 1968—69:

(b) The value of (1) Titanus vaccine and (2) Antititanus Serum supplied to the Primary Health Centres during the same year.

The Minister for Health and Medical (Sri Mohd. Ibrahim Ali Ansari) :-

(a)

In-patients		Out patients
Cases	Deaths	
3410	965	5964

(b) The value of Titanus vaccine and Anti-Titanus Serum supplied to Primary Health Centres is not available. Information is awaited from all the 415 Primary Health Centres. However this

information will be furnished directly to the Member if necessary after receipt of information from all the Primary Health Centres.

Dr. T. V. S. Chalapathi Rao:—I am very sorry to submit that the answer given by the Hon. Minister is not at all correct. After so many years, he says that Anti Titanus Serum is not available. Even we, the private practitioners are getting in abendance. Always the Government gets priority over the private practitioners.

తెలుగులో చెబుతాను. గ్రామసీమలలో ప్రైమరీ హెల్త్ సెంటర్లను ప్రివెంటివ్ మెడిసిన్‌కై పెట్టాం. క్యూరేటివ్‌కు కాదని అన్నారు. ఆరుసంవత్సరాలుగా దీనిని పర్‌స్యూచేస్తున్నాము. గ్రామాలలో వ్యవసాయదారులకు, కూలీలకు ధనుర్వాతం వస్తూంటుంది. బురదలో తిరగడంవల్ల ముల్లుగుచ్చుకున్నా వస్తుంది. దానిని ప్రివెంట్ చేయడానికి ఇవ్వాలి. ప్రివెంటివ్‌గా ఎంతచేసారంటే బడ్జెటులో ప్రొవిజన్ లేదని డైరక్టరుగారు అన్నారు. ఎప్పుడో ఎస్టిమేట్స్ కమిటీలో సిఫార్సుచేసాము. పర్‌స్యూ చేస్తున్నాము. 1968 నుంచి కన్సిదరేషనులో ఉంది అన్నారు. గుదిసెంలోనే చచ్చిపోయేవారు చాలామంది ఉంటారు.

Shri Mohd. Ibrahim Ali Ansari:—I have never mentioned that Anti Titanus serum is not available. I said the amount which we have to spend on it is not available. I have to get the information from the Primary Health Centres. The Anti Titanus serum is available and is being given.

CLOSURE OF TIRUPATI MEDICAL COLLEGE FOR WANT OF WATER

291—

*1100 (1506)–Sri T. C. Rajan (Palamaner):—Will the Hon. Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that Tirupathi Medical College was closed down for five days for want of Water during the month of September, 1970;

(b) whether any alternative arrangements to supply regularly water to this College as well as to the Hospital is proposed by the Government; and

(c) if so, the details of those proposals?

Sri Mohd. Ibrahim Ali Ansari:— (a) Yes, Sir. The classes for students were suspended for 4 days from 15–9–1970 to 18–9–1970 but not 5 days as stated by the Honourable Minister due to scanty supply of water.

(b) Yes, Sir.

(c) Proposals for sinking of two bore wells of 6" dia meter at a cost of Rs. 22,400/- each one in S. V. Medical College and the other in S. V. R. R. Hospital, Tirupathi to meet the emergency are under examination. Besides, the Kalyani Water Supply scheme estimated to cost Rs. 299-00 lakhs will be taken up to overcome the scarcity permanently. The L. I. C. of India has been approached for a loan of Rs. 180-00 lakhs in May, 1971. After the L. I. C. agrees to give the loan, the scheme will be given administrative and technical sanction and thereafter it will be taken up for execution.

RESIDENTIAL QUARTERS TO DOCTORS AND STAFF OF TIRUPATHI MEDICAL COLLEGE AND HOSPITAL

292—

* 1101 (1509) Sri T. C. Rajan :— Will the Hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether there are any proposals with the Government to construct residential quarters to all the Doctors and Staff members of the Medical College and the Hospital at Tirupathi in view of the paucity of private residential accommodation at Tirupathi ; and

(b) if so, what is the estimated cost of this scheme ?

Sri Mohd. Ibbrahim Ali Ansari :—

(a) Yes, Sir.

(b) Rs. 13.75 lakhs.

PRIVATE FINANCING CORPORATIONS IN RAYALASEEMA

293—

* 12 (2211) Q :— Sri R. Satyanarayana Raju :—Will the Hon. Minister for Home be pleased to state :

(a) The dist-wise number of private Financing Corporations in Rayalaseema, which are doing money lending business at exhorbitant rates of interest ; and

(b) The institution-wise particulars of the Capital invested and the number of persons who are doing the business together with the rates of interest being collected by them.

The Minister for Home (Sri J. Vengal Rao) :

(a) & (b) Statement placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

L. A. Q. No. 2211 S. No. 293

Name of the Financing Corporation	No. of persons doing business	Capital invested	Rate of interest that is being collected by them
1	2	3	4
1. Cuddapah	18 institutions	1 lakh each.	Rs. 1-50 on daily payments. Rs. 2-00 on monthly payments.
2. RAYACHOTY.			
1. Sri Lakshmi Venkateswara Commercial Syndicate, Rayachoty.	9	94,545	18%,20%,24%,36%

1	2	3	4
2. Balaji Financiers, Royachoty.	8	77,000	18%,20%,24%30%, 36%
3. Sri Srinivasa Financing Corporation.	10	90,160	20%,24%,26%.36%
4. S. C. Finance Corporation, Rayachoty.	9	10,000	18%,20,%,24%,36%
5. Mahalakshmi Prakash Finance Corporation, Rayachoty.	7	99,015	18%,20%,24%, 36%
6. Sri Nageswaraswamy Financiers, Rayachoty.	9	91,044	18%,20%,24%,36%
7. Sri Rama Finance Corporation, Rayachoty.	9	91,044	18%,20%,24%,36%
8. Sri Venkatachalapathy Finance Corporation, Rayachoty.	10	95,050	18%,20%
9. Sree Devi Finance Corporation, Rayachoty.	8	44,128	18%,20%,24%, 36%
10. Sri Vani Finance Corporation, Rayachoty.	10	90,160	18%,20%,24%, 36%
11. K.T.C. Funds, Rayachoty.	10	10,160	18%,20%,24%, 36%
12. Murali Chit Funds, Rayachoty.	Not doing money lending business.		
13. Mullangi Merchantile Corporation, Ltd., Chinnamandem.	5	75,000	18%, 21%, 24%
14. Sri Lakshmi Narasimha Finance Corporation, Chinnamandem.	10	99,000	18%,20%,22%
3. PRODDATUR.			
1. Mahalakshmi Finance Corporation.	5	26,276-38	18% P. A. for 100 days. 21% p. a. for 90 days
2. Commercial Finance Corporation	8	96,000-00	18% p.a. for 100 days and monthly loan for 3 months.
3. Balaji Finance Corporation.	9	99,000-00	18% to 24% according to requirements.

1	2	3	4
4. Thirumala Finance Corporation.	6	20,000-00	18% to 24% as per duration of instalments.
5. Proddatur Finance Corporation.	6	2,14,012-95	A) 3 months and 100 days at 18%.
శ్రీ యన్. రామచంద్రారెడ్డి:-జీరో అవరులో సభ్యులు రైజుచేసినదానికి మంత్రులు సమాధానాలు చెబుతున్నారు. మనం సాంప్రదాయాలను పాటించాలి. సభ్యులు ఏమయినా చెప్పుకొనడానికి అవకాశంఉంటుంది. దానికి సమాధానం చెప్పడానికి మంత్రులకు అవకాశం ఉంటుంది, తమరు సరయిన సమాధానం చెప్పవచ్చును, పార్లమెంటులోగాని ఇక్కడగాని రూల్సు లేకపోయినా సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొనే అవకాశం ఉండాలి.

Mr. Speaker:—There is no ruling I have simply read out the rule. Let me explain the position clearly. That rule was included because every day about $1\frac{1}{2}$ hours time of this House is being taken. Now the rule was included because if atleast half-an-hour's notice is given, a copy of the notice can be sent to the Minister and the Minister asked to make a statement Otherwise he will simply say: "I want notice; this can be taken up next day or the second day" " So I said, to enable the Minister to make a statement—after all when you raise a matter you want the concerned Minister to furnish information, that is the object with which you make a statement—certain matter would have appeared in the press—you raise a certain matter in the House and immediately want the Minister to make a statement. The Minister may or may not be ready; he may not be in a position to explain the correct position to the House So it is only with that object to give an opportunity to the Minister to give some time to the Minister to give full information to the House this rule was incorporated. All the same, as you say, according to the convention which is in vogue during the last 3 or 4 years about the zero hour and all that, members have been raising issues.

శ్రీ బి. రత్నసభాపతి:—ఇప్పుడు జీరో అవర్ పార్లమెంటు రూల్సులో కాని శాసనసభ ప్రివియస్ రూల్సులోగాని if the Member feels that it is necessary that it should be raised in the Assembly, it is being allowed. Therefore, it is a matter of convention and we have visualised such a situation. If such an important issue or matter has to be raised in the Assembly without the necessity of going through all the rules...it must be allowed.

Mr. Speaker:—The trouble is this Supposing a Member raises an issue straight-away and wants the Hon. Minister to answer and if he says, 'I am not in a position to answer', what is the position ?

శ్రీ బి. రత్నసభాపతి:—అది తమరి డిస్క్రిషన్‌మీద ఆధారపడుతుంది.

Mr. Speaker:—Second thing, if under rules, the Minister has got to make a statement and.....

Sri B. Ratnasabhapathi:— That is a separate issue. It depends on the subject and the sense of urgency. ఇవ్వగలుగుతారా లేదా అనేది ప్రివియస్ రూల్సులో లేక పార్లమెంటులోగాని జీరో అవర్ అన్నది లేదు. It is a convention we have developed out of our own experience. I am submitting this to you, Sir.

Sri K. Lakhmana Bapuji:—I am very sorry to note your observation even questioning here after your coming and occupying the Chair while the business is going on. స్పీకరుగారికి సంపూర్ణ అధికారం ఉంటుంది. అయితే వారికి మా భావం కూడా మా పక్షం మంచి తెలపడం మంచిదని నేను భావిస్తున్నాను. ప్రశ్నకు అవకాశం ఇవ్వడం మాత్రం జరిగింది. ఇటువంటి విషయాలలో డిస్క్రిషన్ పవర్ స్పీకరుకు లేకపోలేదు. చైర్మన్‌గారు పర్మిషన్ ఇచ్చారు. పర్మిషన్ ఇవ్వడం తప్పని తమరి నోటినుంచి రావడం బాధ కలిగింది. అది సభ్యులకు బాధ కలిగించేటటువంటి విషయం.

Mr. Speaker: -On the other hand, I feel that my observations have enhanced the prestige of the Chair. Why I am saying is, if a mistake is committed whether by myself or any Member who is in the Panel of the Chairmen, it is more graceful to accept the mistake.

Sri Konda Lakshman Bapuji :—It is not a mistake.

Mr. Speaker :—Even when I permit against the rules, it is a mistake.

Sri Konda Lakshman Bapuji:—It will be greatness if one admits a mistake. But, generally it does not happen.

Mr. Speaker :—On the other hand, not only myself if any Member realises his mistake, it will be graceful instead of simply persisting in saying that I am right.

Sri M. Manik Rao:—If the Minister expresses regret, everything will be all-right.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు:—ఆ యాస్పెక్టుమీద వారు రిగ్రెట్ కూడా ఎక్స్‌ప్రెస్ చేయకపోతే ఇంతవైము తీసుకొన్నందువల్ల కన్సిడర్ చేయాలని అంటున్నారు. సభకు వచ్చిన లాభం ఏమిటి. సభ్యులయొక్క హక్కులను తమరు కాపాడే మార్గమే మున్నది. వారు సరైన సమాధానం చెప్పే పొజిషనులో లేకపోతే దట్ రీజ్ ఫిఫరెంటు మేటర్. ఆయి ఎగ్రి విత్ యు. అది చెప్పకుండా శ్రీ నిరంజనరావుగారు చెప్పినట్లుగా he is persisting that Chalapathi Rao was also on the Board.

It is besides the question. That is not at all the point that was raised by him. The point is whether it is in order to exhibit the pictures of Lord Venkateshwara everywhere and anywhere. That is all. He thought by offending me yesterday, though I denied emphatically that it is not so..... It is for that aspect that we raised objection and after taking so much time if the Hon Speaker is not pleased to call upon the Minister to tender an apology or express regret, what is the useful purpose served and how our rights are not going to be trampled in the same manner even in future, Sir?

Mr. Speaker:—Now, in the first place, the Minister was not expected to make a statement. He was not obliged to make a statement. Now, after the Chair permitted..... వారేదో చెప్పారు. దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత వారిదైనా చైర్‌లో ఉన్నటువంటివారు మిమ్మలిని అడిగి నట్లయితే మీరు చెప్పవచ్చు. మీరు సమాధానం చెప్పేటప్పుడు raise చేసిన విషయాన్ని గురించి ఏమైనా సమాధానం చెప్పవచ్చుగాని దాన్ని కాదని మీరు బాధ్యులు, వారు బాధ్యులు, వీరు బాధ్యులని చెప్పడం దానికి సంబంధించిన విషయాలు కాకుండా ఏదో అప్రస్తుత విషయాలు చెప్పడం జరుగుతున్నది. మీరే కాదు ఏమంత్రి కూడా సరైన విషయాలు చెప్పడం లేదు. There is no need for any Minister to make a statement when he is not called upon to do so. But, when he is called upon to make a statement, if he is in a position to make a statement, he can make a statement, otherwise, he can request anybody in the Chair for time. నాకు ఇంత వైము కావలసి ఉంటుంది. ఈ విషయం గురించి రేపు కాదు ఎల్లుండి కాదు, వారంరోజులైన తరువాత ఈ విషయాన్ని గురించి సమగ్రంగా

చెబుతానని మీరు కానివ్వండి, సభ్యులు కానివ్వండి ఎవరైనా సరే చెప్పవచ్చు. సభ్యులు ఒక్కొక్కసారి ఉద్రేకంపైన ఏదో మాట్లాడుతుంటారు. మాట్లాడినప్పటికి అది వాళ్ళకు ప్రివిలేజ్‌గా అయిపోయింది. వారు మాత్రం విత్ డ్రా చేసుకోవడం అనేది లేనే లేదు, కాని మంత్రులు ఏదైనా చెపితే మాత్రం వాళ్ళు ఉత్సుకంతో ఉంచుకోవలసి వస్తుంది. ఇటు వంటి సంఘటనలు ఎన్ని కావలిస్తే అన్ని కోట్ చేయగలను.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :—సభ్యులు విత్ డ్రా చేసుకోనప్పుడు తాము ఎక్స్‌పంజీ చేయిస్తున్నారు కదండి. On so many occasions you got it expunged from the proceedings.

మిస్టర్ స్పీకర్:—ఎన్నైనా చెప్పగలం.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:—నాకు సంబంధించినంతవరకు నేను ఎప్పుడూ ఎఫెండు చేయలేదు. చేసినా విత్ డ్రా చేయమంటే చేయకుండా ఎప్పుడూ లేను. I can speak for myself.

మిస్టర్ స్పీకర్:—మీరు ఒక్కరా ఉన్నది. 280 మంది సభ్యులు ఈ హౌసులో ఉన్నారు. There are 288 and odd Members. If you want me to quote the instances 1, 2, 3, 4 number of instances I can quote. Why do you want me to drive to that extent? It is not necessary. Now, whatever the irrelevant things the Minister has said will be expunged from the records. They won't form part ot the record and then it won't be published also. Now, I go to Call Attention Notices.

Sri N. Ramachandra Reddy:—Sir, yesterday you were pleased to give a ruling, Sir, a lengthy ruling at 1-30 P.M. There was no opportunity for us to express our views on that ruling. Sir, anyway when the ruling has been given, the operative portion of the ruling is : "that the proper stage for the Minister to make any statement etc, regarding the Resolution would be when the periodical Report of the Action taken by the Government on the Resolution etc., etc.," That is the operative portion. When we take the operative portion into consideration, the best thing would be to expunge the remarks made by the Minister for Agriculture on that occasion, because that was not the proper stage as you have observed correctly. So, accordingly the observation made by the Agriculure Minister and the Chief Minister should be expunged from the records. That is my submission.

Mr. Speaker:—One thing I will do. I will examine the records and see what he has said and if I feel it should be expunged from the records, I shall do it. I will examine the records. I do not know the actual wording of the Minister. What exactly he said, I do not remember. I must go through the records.

Sri N. Ramachandra Reddy:—Thank you, Sir.

Sri K. Achutha Reddy—The Chief Minister also expressed the same view, uncalled for. It is misleading and far from truth.

Mr. Speaker:—He was careful in using his language. He

said, 'it appears to be misleading'. He never said misleading. It, appears to be misleading,' that is what he said.

Sri K. Achutha Reddy :—Kindiy see the proceedings.

Srl T. Purushothama Rao :—Far from truth and misleading, he said.

Sri K. Achutha Reddy :—You can see the proceedings. It is for that, an objection was raised.

Mr. Speaker : - The moment he placed it on the Table of the House, he raised an objection.

Sri K. Achutha Reddy :—Please verify, Sir.

Mr. Speaker :—I will get it verified with reference to the records. There won't be difficulty. Now, there are six Call Attention Notices.

శ్రీ టి. పురుషోత్తమరావు:—18 వ తేదీనాడు అరైజ్ అయిన విషయము నేను చెప్పాను.

Mr. Speaker :—I have gone through the whole of your statement in detail word by word. I tried to make out a case. But there is no case.

శ్రీ టి. పురుషోత్తమరావు:—ఒక సందర్భంలో నేను తమ దృష్టికి తెచ్చాను.

Mr Speaker:—That is exactly what you don't say in your notice. ఇప్పుడేమి చేయడానికి కాదు. There is no question. I have already disallowed it.

Shri C.V.K. Rao : I beg to request the Honourable Minister. I should not be penalised for the comments from the other members.

Mr. Speaker :— I am only asking to be brief. Why the question of penalising anybody ?

SHOW CAUSE NOTICE SERVED BY GOVERNMENT ON THE CHAIRMAN, MUNICIPAL COUNCIL, KAKINADA

Sri C.V.K. Rao:—Mr. Speaker, Sir, This is a veryi mportant Call Attention notice effecting certain fundamental principles, You know, Sir this Municipal Administration is a touch-stone. It is a touch-stone of the administration efficient in the State. Now it is also known how corrupt, anarchic, rotten and degenerate the municipal administration is, and in particular the instanee of Kakinada Municipality. It is no pleasure to me to point out the bottlenecks, inefficiency and corruption in the aspect of administration. But it is now the bounden duty of every honourable citizen not to speak of a legislator. If there is a dereliction of duty on the part of the elected

representative, he should not speak of an official because Caeser's wife herself is not chaste. Then there is no salvation to any human affairs. As such I wish to bring to your notice that when the state of affairs of Kakinada Municipality have become so rotten to echo, the entire State administration, all the gentlemen that are sitting on the Treasury Benches should put their heads in shame But, at the same time, for what is happening at a level where it should be pure, I should submit in all ends, in decency of the gentlemen that are sitting on the Treasury Benches, must bow their heads in shame. But they are in the charm and happiness. What is the matter? I don't think, no legislator whose senses are quite active, is not aware of the rotten state of affairs in the City of Rome and those particularly in Kakinada Municipality. This is a touch-stone. This is one grain to be tested whether it fits in well.

(Interruption) Sir, I want 8 minutes more.

This matter has been before the Government for the last four years. 28 charges have been levelled against the Kakinada Municipal Administration. All these have been proved to be correct. No. 1 allegation is that a dissent is submitted to the Council stating that any irregularity that is committed should be submitted to the Government within the prescribed time. When that is not submitted, it calls for action under the District Municipalities Act. The Government found that when the dissent was submitted, the Chairman did not bring to the notice of the Government. That is number one.

I am quoting G. O. Ms. No. 206 dated 20-3-1970.

(Mr. Deputy Speaker in the chair)

Mr. Deputy Speaker :—I appeciate if you close it soon.

Sri C. V. K. Rao :—Then give me time. I have taken five minutes and I want five minutes more. This gentleman is not following what I am saying. That is the tragedy.

Smt. T. Anasuyamma :—I am not able to follow the flowery oratory of Mr. C. V. K. Rao. He is talking about Rome and Ceaser's wife and all that.

Sri C. V. K. Rao :—I am illustrating my point. If any member interrupts me, I lose my precious time. I should be compensated. I said that there are 28 allegations and I have come to the first allegation, that allegation had been proved to be correct by the Government. It was discussed and the Minister himself called the Deputy Secretary and a G. O. has been issued.

No. 2 allegation is that the minutes of dissent given, are not considered for the Executive Committee. In a democracy, the majority had a right and the minority had a right. The Minister and the Department found that on these things the administration erred.

No. 3 allegation is there is certain amount for which work can be undertaken by the Municipal Administration. Rs 1,000 he can spend. But he cannot spend Rs. 10,000/- Thi, amount of Rs. 10,000/- has got to be placed before the Council. In order to avoid, he split it up into 10 items. Thus the Chairman is arbitrary. With that the executive authority and the Commissioner and others also difered in order to profit themselves and to profit the contractor. The Government found that charge also correct.

The Chairman of the Council is transferring and punishing officers according to his own will and pleasure.

Mr. Deputy Speaker :—Am I right in stopping you now ?

Sri C.V.K. Rao :—I am not bound to ask you for this. You have got to give me time I am serious. I am paid Rs 30 a day and I am not one who takes his job lightly. Here are 28 charges on which the Government has to take action. (Interruption) I can as well stop my speech for the simple reason that people do not take things seriously. What am I to do ?

Mr. Deputy Speaker :—You wanted time and you have got it

Sri C.V.K. Rao :—I have asked for five minutes ; and somebody does not follow this and take this lightly and you don't pull up such men.

Mr. Deputy Speaker :—I cannot do it to you and how can I ask others.

Sri C.V.K. Rao :—I started at 10-20.

Mr. Deputy Speaker :—I did not look to the time. I only said, 'am I right in stopping you ?'

Sri C.V K Rao :—There must be some rule for any game. And I am not a person who takes things in slipshod manner I take things seriously. Is it not the duty of the Chair to pull the member up (Member interrupting) ?

Mr. Deputy Speaker :—I do not take it seriously. It is all good. It is already ten minutes.

Sri C.V.K. Rao :—I lost four minutes. The Member cannot interrupt a Member like this. I am not prepared to speak Let him speak. That is the only way I can answer, if that pleases the Chair. Twenty-eight charges are there and what is the Government going to do ? I am very serious about this state of affairs,... and the people will think that either they are accomplices or they are cowards in not fighting them.

Sri A. Madan Mohan :—Sir, one outsider from Narsaraopet constituency, i.e. Chief Minister's Constituency, came and sat beside me.

Mr. Deputy Speaker:—Nobody can enter. We will take it very seriously. Nobody should be allowed. Now that you have brought it to my notice, I will find out.

Sri B. Ratnasabhapathi —Just now, the outsider has sat by his side,

Mr. Deputy Speaker:— Nobody, other than Members, can enter the House.

Sri Madan Mohan:—What is the action the Chair is going to take? He sat beside me and Mr. Raghava Reddi.

Mr. Deputy Speaker:—The Secretary will take steps to see that others will not come in.

Sri B. Ratnasabhapathi :—That person came here and sat here. The action is that the person should be prosecuted.

Sri C.V K. Rao:—Sir, in all seriousness I rise on a point of Order. You know pretty well that I was trying to speak on a Call Attention Notice and you have not permitted it.

Mr. Deputy Speaker:—I only said, 'am I right in stopping you'.

Sri C V K. Rao:—With due respect to you, it has entered your judgment that you wanted to stop me and I sat down. How on earth can that rule be interrupted? This is the point of Order.

Mr. Deputy Speaker:—You are perfectly right; there should be no interruption.

Sri A. Madan Mohan:—Sir, that person is within the precincts of the Assembly now.

Mr. Deputy Speaker:—He is not in the House. If he is in the House, it is wrong.

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu):—With reference to the hon. Member's Call Attention Notice the following are the facts of the case.

On the allegation petition sent by Sri Kasturi Subba Rao, Municipal Councillor, Kakinada and of the letter of hon. Member, the Director of Municipal Administration was instructed by the Government to make a detailed enquiry and submit a report. The Government examined the enquiry report of the Officer and issued orders in G.O. Ms. No. 206 M.A. dated 20-3-1970.

On a further set of petitions received from the hon. Member and Sri Kasturi Subba Rao, the Director of Municipal Administration was instructed to depute a Senior Officer of the Department

and to report whether the instructions issued in G.O. Ms. No. M.A. dated 20-3-1970 are being complied with or not.

A further petition alleging serious allegations against the Chairman, Municipal Council, Kakinada was received from Sri D. Prasada Rao, Municipal Councillor. The Director of Municipal Administration was instructed to personally investigate into the matter and submit a report to Government within one month.

The above enquiry reports were examined in detail. Along with the Chairman, Municipal Council, the Government felt that the following officers were also responsible for certain irregularities.

1. Municipal Commissioner,
2. Municipal Engineer,
3. Municipal Health Officer and,
4. The Town Planning Officer.

Simultaneously the explanations of the Officers were also called for through the Heads of Departments.

The Chairman, Municipal Council on 27-5-1971 sought for extension of time of 30 days to peruse the municipal records as these were not readily available due to the strike by the municipal employees. Accordingly extension of time was granted upto 7-7-1971. The Chairman Municipl Council, has furnished his explanation on 8-7-1971.

The explanation of the Chairman, Municipal Council could not be processed further for want of the explanation of the officers mentioned above. Necessary instructions have been issued to ensure that the explanations have been issued to ensure that the explanations are obtained from the concerned expeditiously.

Immediately on receipt of the required explanations from the concerned persons, the case will be examined, without anavoidable delay and orders issued expeditiously.

Sri C.V K. Rao :—It is a matter pending before the Government for the last one year and the Government did its job to arrive at certain findings. The findings are that 28 charges against the Chairman, Commissioner, Health Officer and the-Municipal Engineer, and the Town Planning Officer were framed and their explanations were called for. Now there was delay. In any case, let not the Government yield to unnecessary pressures. Let the Government discharge its duty. Otherwise it gets into contempt. The explanation was received from the Chairman, an elected representative; but from the officers the Government do not receive any explanation. Let them act quickly. That is the assurance I want from the Minister. Let the Minister assure this House that he acts expeditiously in this matter.

Mr. Deputy Speaker —The Minister read out the statement that he would look to it.

Sri K. Brahmananda Reddi;—He did not hear.

Sri C.V.K. Rao: The Chief Minister and yourself (the Chair) are the witnesses.

re: RENOVATION OF VEERABHADRA SWAMY TEMPLE, MOTUPALLI

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్ష, ఇది ఒక అపూర్వమైన సంఘటన. ఒంగోలు జిల్లాలో చీరాల తాలూకాలో మోటుపల్లి ఒకప్పుడు సిరిసంపదలతో తులతూగిన ఓడరేవు పట్టణము. చరిత్ర ప్రకారంచూస్తే-1032 లేక, 1332 వ సంవత్సరంలో కాకతీయుల రాణి రుద్రమదేవిగారు అక్కడ శ్రీ వీరభద్రస్వామి ఆలయానికి ప్రతిష్ట చేశారు. ఈనాడు ఆ ప్రాంతానికి కాసులదిబ్బ అని కూడ అంటూ ఉంటారు. అక్కడ నాలుగు దేవాలయాలు ఉన్నవి. కోదండరామస్వామి దేవాలయము. శ్రీ వీరభద్రస్వామి దేవాలయము, శ్రీ చెన్నకేశవస్వామి ఆలయము, శ్రీ గణపతిస్వామి ఆలయము. రెండు దేవాలయాలు సంపూర్ణంగా శిధిలమైపోయాయి. అవి ఎపుడు శిధిలమైపోయాయో ఎవరూ స్పష్టంగా చెప్పలేకుండా ఉన్నారు. గణపతి విగ్రహము మల్లేశ్వరస్వామి విగ్రహము, పార్వతీదేవి. ఇవి వీరభద్రస్వామి ఆలయంలో మూలవిరాటులు పడి ఉన్నవి. అలాగే చిన్నకేశవస్వామికి సంబంధించిన మూలవిరాటులు కోదండరామస్వామి ఆలయంలో పెట్టి ఉన్నవి. ఈ మోటుపల్లి రేవుపట్టణము శిధిలమైపోయిన తర్వాత అక్కడ ఉన్నవారంతా పొరుగుగ్రామాలకు పట్టణాలకు వలస వెళ్ళిపోయారు. అక్కడ 100 ఇండ్లు మాత్రమే ఉన్నవి. వారు కూడ యీ దేవాలయాలకు మైలున్నర దూరంపోయి మరొక కొత్తగ్రామాన్ని కట్టుకోవటం జరిగింది. దురదృష్టవశాత్తు యీ దేవాలయానికి పెద్ద ఆస్తులుకూడ ఏమీ లేవు. 900 సం.ల క్రితం మహారాజులు యీ దేవాలయం శంఖుస్థాపన వేసినప్పటికీ యీ దేవాలయానికి ఆస్తులు అంటూ లేవు. పూజారులు యీ ఉదయం వెళ్ళి అక్కడ దీపారాధనచేసి నైవేద్యం చెల్లించి వచ్చి మళ్ళీ రేపు ఉదయమే ఆ దేవాలయానికి చేరుతూ ఉంటారు. జూన్ 22 వ తేదీన అకస్మాత్తుగా పందెళ్ళపల్లి వరకు పదిమంది టాక్సీకారుమీద వచ్చారు. అక్కడ కుందేరు అనే మురుగుకాలవ దాటి మోటుపల్లి పాయంత్రం 6, 7 గం.లకు చేరి ఆ ఆలయంలో ప్రవేశించారు. వారు ఎనిమిదిమందా, పదిమందా అన్నది స్పష్టంగా తెలియదు. వీరభద్రస్వామి విగ్రహము ఐదున్నర అడుగుల విగ్రహం. అది ఇప్పుడు శిల్పులు తయారు చేయటానికి సాధ్యమయ్యే విగ్రహం కూడ కాదు. దాని పీఠం లేవదీయాలంటే 25 మంది మనుషులు ఉంటేగాని లేవదీయటం సాధ్యంకాదని అక్కడి గ్రామస్థులు చెబుతున్నారు. అంత బరువైన విగ్రహం అది. ఆ పీఠాన్ని ఏదో చేస్తే తప్ప జరుగదు అని చెప్పారు. కాని-ఎలా జరిగిందో ఏమో-ఆ విగ్రహాన్ని పీఠంనుంచి తొలగించి ఆ గుడిలో ఒక గోడకు ఆన్చిపెట్టారు. ఆ పీఠం గజంన్నరపొడుగు ఉంది. గజం వెడల్పు ఉంది. 6 అంగుళాల మందం ఉంది. దానిని లేపాలంటే చాలా అసాధ్యమైన విషయము.

అక్కడ పనిముట్లు ఏమి తెచ్చారో తెలియదు. ఆ పీఠాన్ని లేపారు. అక్కడ గజంలోతు గుంట తీశారు. అది చరిత్ర ప్రసిద్ధమైన సిరినంపదలతో తులతూగే పట్టణము కాబట్టి అక్కడ నవరత్నాలు ఉన్నవి అని విశేషంగా బంగారం ఉన్నదని చెప్పుకొంటారు. అందుకే ఆ ప్రాంతానికి కాసులదిబ్బ అని పేరు కూడ ఉంది. తర్వాత ఆర్కియాలజికల్ డిపార్ట్‌మెంట్ స్వాధీనంలో ఆ ప్రాంతం ఉండి ఎవరూ అక్కడ ఏమీ త్రవ్వటంగాని, తీసుకోవటంగాని చేయకూడదు అంటారు. ఇప్పటికి ఆ కాసులదిబ్బ ప్రాంతంలో పర్వం పడితే అక్కడక్కడ కొంచెం కొంచెం బంగారం దొరుకుతుందని రత్నాలు దొరుకుతాయని చెబుతారు. గజంలోతు గుంట తీసి అందులో ఉన్నది కాస్త అపహరించుకుపోయారు. ఆ గ్రామ ప్రజలు చెప్పేది ఏమిటంటే—అలా నిలబెట్టిన విగ్రహం చాలా పెద్ద శబ్దంతో ఆ గుంటలో పడిపోయి మూడుముక్కలు అయినదని చెబుతున్నారు. ఇది 22 వ తేదీ రాత్రి జరిగింది. 23 వ తేదీ ఉదయం గ్రామమునసబుకు 11, 12 గం.లకు ఒక రిపోర్టు ఇవ్వటం జరిగింది. అది అక్కడ ఉన్నటువంటి పి. ఎస్. పి గారికి, కలెక్టర్‌కు ఎస్. పి. కి వ్రాయటం జరిగింది. ఆ దొంగలు ఎవరో చూడాలని వ్రాయటం జరిగింది. వాస్తవానికి ఆ గ్రామ ప్రజల కంటివెంట నీరు ఉంది. కోదండరామస్వామి ఆలయానికి ఎలాంటి రక్షణలేకుండా ఇనుక దిబ్బతో మండపం అంతా పూడిపోయి ఉంది. దేవాలయం కూడ పూచిక స్థితిలో ఉంది ఈ వీరభద్రస్వామి విగ్రహాన్ని విరగగొట్టటం, ఆస్తులన్నీ స్వాధీనం చేసుకొని వెళ్ళిపోవటం జరిగింది. దేవాదాయ మంత్రిగారు కామన్‌గుడ్ ఫండ్‌నుంచి అయినా కొంత ధనం సమీకరించి యీ వీరభద్రస్వామి దేవాలయమును పునఃప్రతిష్ట చేయించాలి. ఆ విగ్రహం రాయి అయినప్పటికి దానిని వేలితో కాస్త అంటే కంచుకంటే అదసంగా మోగుతున్నది. హోమ్ మినిస్టర్‌గారు కూడ ఇక్కడ ఉన్నారు. ఆ సంఘటన పరుచూరు ఎస్. ఐ. గారిని విచారించమని అంటే ఆయన హింసా కరస్పాండెంట్‌తో ఆ టీములో వారు ఇదంతా చేసి ఉంటారు-అని చాలా లైట్ హార్టెడ్‌గా చెప్పటం జరిగింది. హోమ్ మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దానికి కారకులు అయినవారిని పట్టుకొని శిక్షించాలి. దేవాదాయ మంత్రిగారు యీ వీరభద్రస్వామి ఆలయాన్ని, కోదండరామస్వామి ఆలయాన్ని పునరుద్ధరింపవలసిన ఆవశ్యకత ఉన్నది. వారు ఇందుపు ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటారని ఆశిస్తున్నాను.

(శ్రీ ఆర్. రామలింగరాజు:—అధ్యక్ష, ఒంగోలు జిల్లాలోని మోటుపల్లి గ్రామం చారిత్రాత్మకంగా ప్రసిద్ధి చెందింది. పూర్వకాలంలో మోహనగిరి అనే పేరుతో ఆ గ్రామం గొప్ప రేవుపట్టణంగా ప్రసిద్ధి చెందింది. క్రీ.శ. 1372 వ సం.లో రాణి రుద్రమదేవి ఆ దేవాలయాన్ని స్థాపించటం జరిగింది. రాణి రుద్రమదేవి వీరభద్రస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించినపుడు చాలా ధనము భూస్థాపితం చేయటం జరిగిందని నమ్మబడుతున్నది. వీరభద్రస్వామి విగ్రహం ఎక్కడా దొరకని రాతితో మలచబడింది. ఆ రాతిమీద చిన్న దెబ్బవేస్తే శంఖం ఊదినట్లు అందులోంచి వస్తుంది. ఆ విగ్రహం చాలా పెద్దది. దాని పొడుగు సుమారు ఐదారు అడుగులు ఉంటుంది. కేంద్రప్రభుత్వానికి చెందిన పురావస్తుశాఖ వారు ప్రాచీన చిహ్నాల చట్టంక్రింద యీ దేవాలయాలను పరిరక్షిత చిహ్నంగా తెచ్చారు. ఈ గుడి మంచి స్థితిలో లేదు. దానిని పునరుద్ధరణ చేయవలసిన అవసరం ఉంది. మోటు

పల్లిగ్రామం చీరాలకు 8 మైళ్ళ దూరంలో ఉంది. ఈ దేవాలయం మోటుపల్లి గ్రామానికి ఒకమైలు దూరంలో ఉంది. దేవాలయానికి చుట్టూ ఎవరూ నివసించటంలేదు. దేవాలయానికి ఒకటిన్నరమైళ్ళు దూరంలో ఉన్న పందిళ్ళపల్లి గ్రామంలో అర్చకుడు నివసిస్తున్నాడు. ఆయన ప్రతిరోజు ఉదయం దేవాలయానికి వెళ్ళి నైవేద్యంపెట్టి గుడితలుపులు వేసి తిరిగి వెడుతూ ఉంటాడు. ఆ గుడికి నిత్యం వచ్చి పూజచేసే భక్తులు లేరు. ఆ గ్రామ ప్రజలు పేడాదికి ఒకసారి గుడివద్దచేరి తిరునాళ్ళు జరుపుతూ ఉంటారు. ఇక దొంగతనం విషయంలో —22 జూన్ 71 వ తేదీ రాత్రి వీరభద్రస్వామి, భద్రకాళి విగ్రహములను వాటి ప్రతిష్టాపన స్థలంనుంచి తొలగించబడ్డాయి. గర్భాలయంలో మూల విరాట్టులను గోడకు ఆనించటం జరిగింది. ప్రతిష్టాపన స్థలం మూడు అడుగుల లోతుదాకా త్రవ్వటం జరిగింది. దాని మూలంగా మూలవిరాట్టు వీరభద్రస్వామి విగ్రహం క్రింద పడిపోయి చెబ్బతిన్నది. ఆ విగ్రహం పడిపోయిన కారణంచేత దానిని తిరిగి ప్రతిష్టాపనచేయటానికి వీల్లేకపోయింది. అర్చకుడు యీ విషయం గురించి ఒంగోలు సబ్‌కలెక్టర్‌కు, అసిస్టెంట్ కమీషనర్‌కు తెలియజేసి నివేదిక 22-6-71 అందింది. వెంటనే ఆ ప్రదేశానికిపోయి విచారించి రిపోర్టు పంపమని బాపట్లలో ఎండోమెంట్స్ ఇన్స్‌పెక్టర్‌ను కోరటం జరిగింది. అసిస్టెంట్ కమీషనర్ రిపోర్టు 8-7-71 న చేరిన వెంటనే యీ విషయం దర్యాప్తు జరపవలసినదిగా 17-7-71 న పోలీసు సూపరింటెండెంట్‌ను కోరటం జరిగింది. అదేరోజున ఎండోమెంట్ కమీషనర్ యీ విషయాన్ని నివేదించారు. పోలీసు యీ విషయం దర్యాప్తు జరుపుతున్నారు. ఈ దేవాలయానికి 5 ఎకరాల 18 సెంట్లు మాగాణిభూమి ఉంది. ఆ భూమినుండి సాలుసరి 500, 600 రు.లు ఆదాయం వస్తున్నది. ఆ భూమి మొత్తం అర్చకుని అనుభవంలో ఉంది. ఈ దేవాలయం ఎండోమెంట్‌శాఖ నిర్వహణలోగాని ఇదివరకటి హెచ్. ఆర్. ఇ. బోర్డు నిర్వహణలోగాని లేదు. అందువల్ల ధర్మకర్తలను నియమించటం జరగ లేదు. ఆ ప్రాంత ప్రజలు ఆ దేవాలయ పునరుద్ధరణకు సంసిద్ధులై ముందుకువచ్చి విరాళాలు వసూలుచేయటానికి ఉత్సాహం చూపే ఎడల ఎండోమెంట్‌శాఖవారు యీ పనిని ఇంజనీరింగ్ సెల్‌కుచెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థపతి పరిశీలన చేసినతర్వాత చేపట్టటం జరుగుతుంది. అవసరమైతే దానినిగురించి సమిష్టిశ్రేయోనిధినుంచి సహాయంచేయటం కూడ జరుగుతుంది. వీరభద్రస్వామి మూలవిరాట్టు ప్రతిష్టించుటకు ఇపుడు పగిలిపోయినదాని పైజులో అదేరకం రాతిలోనే తయారుచేయటం గురించి స్థపతి ఆ దేవాలయాన్ని పరీక్షించి నివేదిక పంపించినమీదట పరిశీలించటం జరుగుతుంది. ఆ దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టేదానికిముందు పురావస్తుశాఖవారి అనుమతికూడ పొందవలసి ఉన్నది.

శ్రీ ప్రగడ కోటయ్య:—ఆ గ్రామ ప్రజలు చాల పేదవారు. నిరుపేదలే అక్కడ మిగిలిపోయారు అంతా 70,75 యిండ్లు ఉంటాయి. వారికి ఉండే భూములు ఎకరం అరు ఎకరంకంటే ఉన్నటువంటివారు లేరు. అందువల్ల అక్కడ అట్టే విరాళాలు వస్తాయనే టటువంటిది లేదు. ఎవరూ దేవాలయానికి వెళ్ళడంలేదనేది సరైన విషయం కాదు. సముద్ర స్నానాల సందర్భంలోగాని యితర సందర్భములలోగాని చాల విశేషంగా కోదండరామ స్వామి ఆలయానికి వీరభద్రస్వామి ఆలయానికి వెడుతూ ఉంటారు. అందువల్ల దయచేసి ప్రభుత్వం సత్వరంగా సహాయంచేసేదానికి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ATROCITIES OF COMMUNISTS IN CERTAIN VILLAGES IN NALGONDA DISTRICT

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు):—అధ్యక్ష, ఇది ఎవరో ఒకరు మాట్లాడే విషయం కాదు. మూడు కాల్ అటెన్షన్స్ క్లబ్‌చేసి ఒక కాల్ అటెన్షన్ మోషన్ చేసినారు. పున్నారెడ్డిగారికి సంబంధించినది ఆలేరు విషయం. నేను యిచ్చినది నల్లగొండ తాలూకాకు సంబంధించిన విషయం. ఇద్దరు మాట్లాడవలసియున్నది.

నేను గత అసెంబ్లి సమావేశాలతో, ఇతర సమయాలలో కూడ రెండు కమ్యూనిస్టు పార్టీవారు రైట్ కమ్యూనిస్ట్‌పార్టీవారు వారి కార్యకర్తలుచేసే అట్రాసిటీస్ విషయంలో ఈ శాసనసభ ద్వారానే ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. వెంగళరావుగారు చాలసార్లు మేము తప్పకుండా చర్యలు తీసుకుంటామని, ఈ చర్యలు జరగకుండా అరికడతామని అస్యూరెన్స్ చేయడం జరిగింది. ఆ సబ్ యినస్పెక్టర్స్ అక్కడ ఉన్నటువంటి లోకల్ కమ్యూనిస్ట్‌పార్టీ వారితో లాలోచివడి ఏవిధంగా కూడ శాంతిభద్రతలు కాపాడడానికి సహకారంచేయడం లేదు. జూలై మాసం మొదటివారంలో కలవకుంట గ్రామంపైన దాదాపు 50 మంది కమ్యూనిష్టు కార్యకర్తలు దాడిచేసి కాంగ్రెస్‌కార్యకర్తను యింటినుంచి బైటికి గుంజి దెబ్బలుకొట్టడం జరిగింది. అతను తీవ్రంగా గాయపడి నల్లగొండ హాస్పటల్‌లో జాయిన్‌చేయబడ్డాడు. ఇది ఆ గ్రామంలో క్రొత్తకాదు. ఇదివరకు 5,6 సార్లు ఆ విధంగానే కాంగ్రెస్ కార్యకర్తల యిండ్లపై దాడిచేసి కాంగ్రెస్ కార్యకర్తలు వ్యవసాయంచేయకుండా చేసిన విషయం నేను ప్రభుత్వానికి యిదివరకు విన్నవించేసిన విషయం మంత్రిగారికి తెలుసు. అదేనెలలో మూడవవారంలో 80 మంది కమ్యూనిష్టు కార్యకర్తలు చుట్టుప్రక్కల గ్రామాలనుంచి సర్వేయరుగ్రామంపైన దాడిచేయడం జరిగింది. సర్వేయరుగ్రామం 3,500 జనాభాగల గ్రామం. అంతపెద్ద గ్రామంలో ఉదయం 8-30 గంటలకు దాడిచేసి కాంగ్రెస్ కార్యకర్తల యింటిపైబడి దేవులాడి, అతను లేకుంటే ఫీల్డ్‌పైకిపోయి యిష్టంవచ్చినట్లు దెబ్బలుకొట్టడం జరిగింది.

ఆ విషయంకూడ పోలీసువారి దృష్టికితేవడం జరిగింది. లోకల్ కమ్యూనిష్టుపార్టీ నాయకులు అయిన జంగారెడ్డి, జిన్నారెడ్డి, ఈ గుండాలు అంతా కమ్యూనిష్టు కార్యకర్తలనే పేరుపైన నక్సలైట్ యాక్టివిటీస్‌చేస్తూ మన ఎం. ఎల్. ఎ. రాఘవరెడ్డిగారి సహకారంతో వీరంతా ఈ విధంగా అట్రాసిటీస్ చేస్తున్నారు. ఈ అట్రాసిటీస్‌ను వెంటనే రూపుమాపాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వాన్ని, కోరుతున్నాను. హోమ్ మినిష్టర్‌గారు ఏదో రిటన్ స్టేట్‌మెంట్‌గా పోలీసువారు యిచ్చినది అసెంబ్లిలో చదువుతారు. అది మాత్రం మంచిదికాదు. దయచేసి మంత్రిగారు కూడ స్వయంగా విచారణజరిపి యిటువంటి అట్రాసిటీస్ జరగకుండా యికముందు జాగ్రత్తగా శాంతి భద్రతలను కాపాడాలని మనవిచేస్తున్నాను. శాంతిభద్రతలు లోపించడంవల్ల అక్కడ అభివృద్ధికరమైన కార్యక్రమాలు ఏమి జరగడానికి అవకాశం ఉండకుండా ప్రజలు అంతా భయభ్రాంతులు అవుతున్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఆయన నా పేరు చెప్పారు. ఇద్దరు సబ్‌యిన్‌స్పెక్టర్స్‌ను

మార్పించుకున్నారు. ఆ మార్పించినవాడినల్లా వచ్చి మందిని దెబ్బలు కొట్టమంటే కొట్టక పోయినంతమాత్రాన 200 మందిమీద కేసులు పెట్టడం, యిదేగ్రామంలో యింట్లమీద పడి మందిని అంతా దెబ్బలుకొట్టించి వచ్చిండు. మళ్ళా పగగనినికొట్టి మొత్తుకుంటున్నాడు. ఇది తమాషా. అందుకని హోమ్ మినిస్టర్‌గారితో చెపుతున్నాను. ఎస్. పి. ని వెళ్ళి స్వయంగా ఎంక్వయిరీ చేయించండి. లేకపోతే ఇ. ఐ. జి. నో, ఐ. జి. నో పంపించవచ్చు. అందులో ఏమాత్రం అయినా వాస్తవం ఉంటే ముజువుచేయడానికి సిద్ధంగా యున్నాము. పొరకనె అక్కడికిపోయి మందిని కొట్టించి వచ్చిండు. ఇక్కడవచ్చి మొత్తుకుంటున్నాడు. ఇది చాల విచిత్రంగా యున్నది. ఎస్. ఐ. లు కమ్యూనిస్టులు అయినారట. ఇద్దరిని మార్పించినారు. వారు బాగా కొట్టడంలేదని వీరిని. వీరు బాగా కొట్టడంలేదని వారిని.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: —హోమ్ మినిస్టర్‌గారు చెప్పినప్పుడు చూద్దాము.

Sri P. Govardhana Reddy:—This is too much, కాల్ అటెన్షన్‌లో మొత్తం మెంబర్స్‌ను మీ యిష్టంవచ్చినట్లు మాట్లాడించడం. కాంగ్రెస్ మెంబర్స్ ఉంటే మీకు చిన్న చూపుపుంటేమాత్రం యిది మంచిదికాదు, కాల్ అటెన్షన్‌కు ఆయనకు సంబంధంలేదు. అతను అనవసరంగా మాట్లాడుతున్నాడు. రాఘవరెడ్డి చేయించేవి అన్నీ గూండాపనులు. హోమ్‌మినిస్టర్‌గారికి తెలుసు. గూండాయిజం చేసుకుంటూ కమ్యూనిస్టుపార్టీ పేరుమీద నక్సలైట్‌లను పోషించుకుంటూ ఈ విధంగా చేయడం మంచిదికాదు.

శ్రీ రాఘవరెడ్డి:—అసలు గూండాల నాయకుడు, గూండాపు నీవు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:—గూండాలను ఎన్‌కరేజ్ చేస్తున్నవాడు గూండా తప్ప యింకొకడు గూండాకాదు. ప్రతిసారి అలవాటు అయిపోయింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—నాపేరు ఎందు అన్నట్లు, అనవసరంగా ఆయనే నాపేరు బజారుకు గుంజినాడు. నేను యిక్కడ కూర్చున్నాను. నాపేరు తీయడానికి ఆయనకు ఏమి అర్హతయున్నది. తాను గూండాగా వుండి మందిని గూండాలు అంటే ఏమిచి?

Sri B. Ratnasabhapathi;—Either you accord respectability to the word 'goonda' or expunge it

శ్రీ పున్నారెడ్డి:—కొలనుపాక 12న తారీఖున పబ్లిక్‌మీటింగ్‌కు హోమ్ మినిస్టర్ గారు వచ్చారు. మైనర్ యిరిగేషన్ మినిస్టర్‌గారు వచ్చి పబ్లిక్‌మీటింగ్‌పెట్టి పోయిన తరువాత ఉదయం మేము సమావేశంచేసుకొనిపోతూ వుండగా అక్కడ వుండే గ్రామ పంచాయితీ సర్‌పంచ్, మాయొక్క మండలి కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుశ్వానులను పట్టుకొని రోడ్డుపై దెబ్బలుకొడుతూ ఉంటే ఈవిధంగా దెబ్బలుకొడుతూ ఉన్నారని అక్కడ వుండే కాన్‌స్టేబిల్, జమేదారు స్వయంగా చూచి వారిని రొకాయించిన తరువాత అక్కడనుంచి మా మిత్రులు కొంతమంది సామి, భుజంగరావు కొడుతున్నారని రోడ్డుమీద పరికివస్తుంటే మధ్యన కొట్టినప్పుడు మస్తాన్ అనే జమేదారుకు కూడ దెబ్బలు తగిలివడిపోయినాకు. ఈ విధంగా ఎన్నోచేస్తూ సర్‌పంచ్ కొనుపాకలో దౌర్జన్యంచేయిస్తూ ట్రెయినింగ్‌కూడ యిస్తున్నారు. ఇంతకుముందు లోకల్ సబ్ యినస్పెక్టరుకు కూడ దరఖాస్తు యిచ్చి

చెప్పాము. ఈవిధంగా కార్యకర్తలకు బ్రెయినింగ్ యిచ్చి రాత్రులు యిండ్లమీద పడుతున్నారు. అంతకుముందు పోమవారం గ్రామంపోయి అక్కడవుండే ప్రజలనుకూడ చెదిరించివస్తే దరఖాస్తు పెట్టాము. పోలీసుస్టేషన్‌లో ఏమాత్రం విచారణలేదు. అదే విధంగా మంతపుగ్రామంలో కూడ చెబ్బలుకొట్టినారని దరఖాస్తుపెడితే ఆ పోలీసుస్టేషన్ సబ్‌యినస్పెక్టరు వారుకూడ విచారించి యింతవరకు వారిమీద ఏమి యాక్షన్ తీసుకోలేదు. ఈవిధంగా అన్యాయం జరుగుతూ రోజురోజుకు మితిమీరుతూ గ్రామాలమీద పడి చెబ్బలు కొడుతూవుంటే పోలీసువారు దానిపైన చర్యతీసుకోలేదు. ఇంకా మీదుగా మీరే చెబ్బలుకొట్టారని పోలీస్‌సర్కిల్ యినస్పెక్టరుకు రిపోర్టుచేస్తే అన్యాయంగా మావాళ్ళమీద కేసులు పెడుతూ వున్నారు. న్యాయంగా విచారించాలని చెప్తూ ఉన్నాను.

(Interruption by Sri Poola Subbaiah)

Mr. Deputy Speaker :—How does the hon. member come in ?

Sri Poola Subbaiah :—I went there, Sir, to enquire.....

శ్రీ పున్నారెడ్డి:—వారు స్వయంగా చూశారు. జరిగినదానిని మధ్య పెట్టి ఈ విధంగా చెబ్బలుకొట్టి పోలీసులు విచారించకుండా వుంటే యిప్పటికే రోజురోజుకు గ్రామాలలో భయంకరపరిస్థితులు ఏర్పడుతున్నారు. కనుక వారిని గురించి న్యాయంగా విచారించి చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్ష, మేము, నేను మహానంద, సుబ్బయ్య గారు యిటువంటి సంఘటనకు సంబంధించి ఒకటి పంపించాము—

శ్రీ సిహెచ్. ప్రభాకరచౌదరి :— సర్, ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్— వారు మొదట రైట్ కమ్యూనిష్టు అన్నారు. ఆ తరువాత ఉపన్యాసం యిచ్చేటప్పుడు నక్సలైట్స్ అన్నారు. అంతా క్లబ్ చేసి చెబుతున్నారు. అంతా క్లబ్‌చేసి మాట్లాడడం....

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్ష, నేను యిచ్చిన కాలెటన్‌షన్ మోషన్‌ను డిసెలప్‌చేశారు. వారు యిచ్చిన దానిని ఎలప్ చేశారు. అది ఎట్లా చేశారో నాకు అర్థం కావడంలేదు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :— అది ఫైల్ చూసి చెప్పాలి.

శ్రీ పి. సుబ్బయ్య :— మొట్టమొదట వారు గూండాయిజమ్ చేశామన్నారు. నేను యిచ్చిన కాలెటన్‌షన్ మోషన్‌ను....

Mr. Deputy Speaker :— I will have to look into the file and then say.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— కాలెటన్ మోషన్ యిద్దరు సభ్యులు యిచ్చారు. తమరు మిగతా మెంబర్సుకూడా మాట్లాడడానికి ఏవిధంగా అనుమతి యిస్తున్నారో నాకుఅర్థం కావడంలేదు. అట్లా అనుమతి యివ్వకూడదు. మీరు చైర్‌లో వున్నప్పుడు యీ కమ్యూనిస్టు పార్టీ మెంబర్సుకు అవకాశం ఎక్కువగా యిస్తున్నారు. అదిమాత్రం మంచిది కాదు.

Mr. Deputy Speaker :— They are doing with my permission.

శ్రీ ఎన్. రామచంద్రరెడ్డి :— స్పీకర్‌గారు చేసిన దానిని ఆయన విమర్శిస్తున్నారు. అక్కడ జరుపవలసినదంతా జరిపి, ఆయన యిక్కడకొచ్చి మొత్తుకుంటున్నాడు.

Sri N. Ramachandra Reddy :— 'Mr. Govardhana Reddy has cast aspersion on the Chair. It is highly objectionable.

మీరు చైర్‌లో వున్నప్పుడు యావిధంగా చేశారు అని ఆయన అన్నారు.

Mr. Deputy Speaker :—I think he should withdraw that; but he would have said it in emotion

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షి, ఒక లయాకారో జరిగిన ఒక సంఘటనకు సంబంధించి ఒక సభ్యుడు నోటీసు యిచ్చినప్పుడు, అదేవిధంగా మరొక తాలూకాలో జరిగిన మరొక సంఘటనకు సంబంధించిన మరొక సభ్యుడు నోటీసు యిచ్చినప్పుడు ఆరెంటినీ క్లబ్‌చేసి యిద్దరు సభ్యులకూ అవకాశం యిస్తున్నాను మాట్లాడమనడంవరకు, వాటిని ఒకేసారి చర్చించడంవరకు ఆయా సంఘటనలకు, అక్కడ జరిగిన వ్యవహారానికి సంబంధించి న్యాయం జరగదని మనవిచేస్తున్నాను. ఆ సమస్యకు న్యాయం జరగదు, అందులోనూ, ఒకటి ఎడ్మిట్ చేయడం తప్పు, మరొకటి ఎడ్మిట్ చేశారు.

Mr. Deputy Speaker :— Why it has been refused, I cannot say offhand here. That point does not arise now ; it will have to be examined

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— దానిని కూడా మేము ఎడ్మిట్ చేస్తేతప్ప ఆ సమస్యకు న్యాయం జరగదని మనవిచేస్తున్నాను. రేపయినా ఎడ్మిట్‌చేసి, వీరికి కూడా మాట్లాడడానికి అవకాశంయిచ్చి ఆ సమస్యను గూర్చి చర్చింపజేసి, ఆ సమస్యకు న్యాయం చేకూర్చండి.

Mr. Deputy Speaker :— That is why I will have to examine whether a motion once refused could be admitted again. I will have to look into it.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— దయచేసి అది కూడా ఎగ్జామిన్‌చేయండి.

శ్రీ జె. వెంగళరావు :— ఈ కాలెటన్‌షన్ మోషన్ నల్గొండ జిల్లాలోని రెండు మూడు గ్రామాలకు సంబంధించినది. పోలీసులు అక్కడకువెళ్ళి పార్టీ విచక్షణ లేకుండా ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఎవరుతప్పు చేస్తే వారిపై కేసులుపెట్టడం జరిగింది. యస్. పి గారు కూడా వెళ్ళి, అక్కడ ప్రశాంత పరిస్థితులు ఏర్పాటుచేసి, ఎవరుతప్పు చేసినా, వారిపై చర్య తీసుకుంటారని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— అధ్యక్షి, నల్గొండ ఇన్సిడెంట్ చాలా సీరియస్ ఇన్సిడెంట్. విలేజెస్‌లోపడి వారి యిష్టంవచ్చినట్లుగా చేశారు. They have beaten the people in the villages.

శ్రీ జె. వెంగళరావు :— ఇద్దరు ముగ్గురిని అరెస్టు చేశారు.

RE :— DAETH OF SMT S. ACHAMMA IN LINGANNAPALEM ON 12-1-71

(శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, (మజరా) నెల్లూరుజిల్లా, కావలితాలూకా, లింగన్నపాలెంలో జరిగిన సంఘటన యిది. అక్కడ అచ్చమ్మగారనే ఆవిడ వున్నారు. ఆమె నిస్సంతు అయినందు వలన ఆమె తన ఆస్థినంతా తమ్ముడికి వ్రాసియిచ్చింది. వ్రాసి యిచ్చిన కొద్దిరోజులలోనే ఆమెకు పక్షవాతంవచ్చి నోరుపడిపోయింది. అందువలన, ఆమెను అక్కడినుండి హాస్పిటల్‌కు తీసుకు వెడదామని ఆమెతమ్ముడు తక్కినవారు ప్రయత్నిస్తుంటే, అక్కడవుండే మరికొంతమంది దురుద్దేశంతో ఆమెను తీసుకువెళ్ళనివ్వ కుండా అటకాయించారు. దానిపై ఆయన కావలి, రూరల్, పోలీసు స్టేషనుకు వెళ్ళి రిపోర్టు యిచ్చారు. కాని, వారు ఆయన రిపోర్టును తీసుకోదలచుకోలేదు. దానిపై వారు లోకల్ ఎం. ఎల్. ఎ. నుబ్బారాయుడు గారికి చెప్పుకుంటే, సుబ్బారాయుడుపోయి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్‌ను పట్టుకొని యిదిచాలా అన్యాయం అనిచెప్పిన దరిమిలా రిపోర్టు తీసుకుని, మేము విచారణ చేస్తాం అని సబ్-ఇన్‌స్పెక్టర్ నలుగురు కానిస్టేబుల్స్‌ను తీసుకుని ఆ గ్రామానికి వెళ్ళారు. ఈ లోపల ఏమిటి జరిగిందంటే —అక్కడ వీరికి విరోధులుగా వుండేవారు ఆ ఇంట్లోదూరి, ప్రామిసరినోట్లు, బంగారం నగలు మొదలయిన 25వేల ఆస్థిని దోచుకునిపోయారు. సబ్-ఇన్‌స్పెక్టర్ గారు పోయి —ఆమెను హాస్పి టల్‌కు తీసుకుపోవడానికి ప్రయత్నిస్తుంటే మరి ఎందుచేతనో, సబ్-ఇనస్పెక్టర్‌గారు మంది మార్బలంతో వెళ్ళినప్పటికి, నలుగురిని తీసుకునిపోయినప్పటికీ కూడా, ఆమెను అటకాయించినందువలన, ఆమెను అక్కడనేవదిలేసి, ఆమెకు ఏరక్షణా లేకుండా వైద్య సదుపాయం లేకుండాపోయింది. కాపుదలగా యిద్దరు కానిస్టేబుల్స్‌నుమాత్రం వారు వుంచి వెళ్ళిపోయారు, ఇప్పుడు అక్కడ వుకారు ఏమిటంటే —యీ కానిస్టేబుల్స్, ఆమెకు సంబంధించిన ఆక్కడి విరోధులు —వారికి యిచ్చిన ఆస్థిని కాజెయ్యటానే దురుద్దేశంతో ఆమెను పాయిజన్‌చేసి చంపారని —22వ తేదీన ఆమె చనిపోతే, సబ్-ఇనస్పెక్టర్ వీ రందరూపోయి, ఆమె మొట్టమొదటినుండీ ఎవరి రక్షణలోనయితే వున్నదో వారినెవరినీ విచా రించకుండా, పంచాయితీజరిపి అక్కడనే పూడ్చేసి వచ్చేశారు. దానివలన, పోలీసువారు, ఆమెకు సంబంధించిన విరోధులు లాలూచీఅయి, — 25వేల ఆస్థిపోవడమేగాక, ఆమెను హాస్పిటల్‌కు తీసుకువెళతామని ఎంత ప్రయత్నించినా, పోలీసువారు సరియైన రక్షణ యివ్వకపోవడంవలన, కుట్రకు లోబడడంవలన ఆమె ప్రాణం పోవడం జరిగింది ; ఈ విధంగా ఆస్థులకు, ప్రాణాలకు కూడా రక్షణలేకుండా పోతే మేము యింక ఎవరికి చెప్పు కోవాలి ? నా మనవి ఏమిటంటే — నేరుగా అక్కడికి వచ్చి, కామన్‌మాన్ ఇన్‌ది స్ట్రీట్‌ను విచారించండి. అక్కడ ఏవిధంగా జరిగిందో తెలుస్తుంది. శాసనసభ్యుడు వచ్చి చెబితేతప్ప రిపోర్టు తీసుకోని పరిస్థితివుంటే, మనుషులు చావుబ్రతుకుల్లోవుండి హాస్పిటల్‌కు వెళ్ళాలన్నా, వెళ్ళలేని పరిస్థితులలో వుంటేను, పోలీసు డిపార్టుమెంటు యీ విధంగా ప్రజలకు రక్షణకల్పించవలసినదిపోయి లాలూచీ అవుతుంటేనూ యింక మేము ఎవరితో చెప్పుకోవాలి ? అందుకే నేను యిదివరకు ఒకసారి మనవిజేశాను మంత్రి గారితో —మాకేమైనా రక్షణకవచాలు యిప్పించమని. ఈ విషయంలో కఠినచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

re:-Unemployment to Handloom Weavers due to Accumulation of Stocks.

Sri. J. Vengal Rao:—One S. Atchamma settled at Linganna palem, Kavali Taluk was under the protection of her brothers Mule Peda Rosireddy and China Rosi Reddy after the death of her husband. She gave immovable property worth Rs. 2,000/- to Chinakondamma, wife of her younger brother who was looking after her. As days passed, Chinnakondamma neglected her. At the age of 80 years, on 12-1-71, Atchamma had a paralytic stroke and she took ill. She sent for Malakondiah, son of her elder brother and his mother Pedakondamma and told them about her hidden movable property worth Rs. 1,500/- in the shape of jewels and pronotes. On her advice, they locked the house of Atchamma. On 13-1-71, Atchamma became unconscious and on that day, Chinakondamma and four others broke open Achamma's house and took away the movable property. They also prevented Malakondaiah from removing Atchamma to hospital. On a complaint made by Malakondaiah, Cr. No. 3/71 u/s 143, 341, 454 and 380 I P. C was registered on 19-1-71 at Kavali Rural Police Station and Sub-Inspector investigated personally. Atchamma was unconscious at the time of alleged offence and died on 22-1-71. Both sides claim right over the property.

After consulting the Law Officers, the police referred the case as civil in nature. The police took prompt action in the matter. They held no inquest on the dead body of Atchamma. The allegation that she was killed due to police connivance with the accused is totally false.

There are two groups in the village - one is supported by Sri G. Subba Naidu, M. L. A., Kavali and the other by Sri G. C. Kondaiah, and Sri Kondappa Naidu, President Vinjamur Samithi. The above issue of civil nature concerning close relations over some property dispute is being exploited due to group rivalries.

RE:-UNEMPLOYMENT TO HANDLOOM WEAVERS DUE TO ACCUMULATION OF STOCKS

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద కరువు అనేది ప్రకృతి కల్పితం రాష్ట్రం మొత్తంమీద 30 లక్షల మంది చేనేత పారిశ్రామికులకు ఏర్పడిన ప్రమాదం ప్రభుత్వకల్పితం. ఈ నాడు మన రాష్ట్రంలో ఐదారు లక్షల చేనేత మగ్గాలున్నాయి. వాటిపై 30 లక్షల మంది జీవనం చేస్తున్నారు. వారికి పనిపాటలు చూపడానికి మన రాష్ట్రంలో వెయ్యిప్రాథమిక చేనేత సహకార సంఘాలున్నాయి. పదివేలకు పైగా మాస్టర్ వీవర్సు ఉన్నారు. మొన్ననే మంత్రిగారు చెప్పారు ఒక ప్రశ్నకు సమాధానంగా. రాష్ట్రం మొత్తం మీద చేనేత సహకార సంఘాల వద్దను మాస్టరు వీవర్స్ వద్దను ఐదుకోట్ల రూపాయల విలువ కలిగిన బట్టలున్నాయని చెప్పారు. అది చాలా మోడెస్ట్ ఎస్టిమేట్ కావచ్చును. సాధారణంగా ప్రభుత్వం ఇచ్చే అంకెలు మోడెస్ట్‌గానే ఉంటాయి. మగ్గానికి రు. 200 ల బట్టల చొప్పున నిలువ ఉన్నాయని అంచనా వేసుకుంటే ఈ రోజున రాష్ట్రం మొత్తం మీద 10-12 కోట్ల రూపాయిల బట్టనిలువ ఉంటుంది. ఈ స్టాటిస్టికల్ డేటా సంపాదించడానికి ప్రభుత్వానికి మెషినరీ లేదు. చేనేత సహకార సంఘాలకు

సంబంధించిన కాకుల అంకెలు సంపాదించడం సాధ్యమవుతుంది తప్ప చేనేత సహకార సంఘాల వెలుపల ఉన్న 4 లక్షల మంది చేనేత పారిశ్రామికుల వద్ద ఉన్న బట్టల నిలువలు లెలుసుకోడానికి స్టాటిస్టికల్ మెషినరీ లేదు. ఈ నాడున్న పరిస్థితులు ఏమిటి? మైగ్రేషన్సు ప్రారంభమైనవి. జమ్మలమడుగు ప్రాంతంనుంచి దొమ్మరి నంద్యాల ప్రాంతంనుంచి కాళహస్తినుంచి శ్రీకాకుళంలోని పాతపట్నం నుంచి నరసన్నపేటనుంచి ఇంకా అనేక కేంద్రాలనుంచి చేనేత పారిశ్రామికులు వలస వెడుతున్నారు. వలస వెళ్లడమంటే పని పాటలు దొరుకుతాయనికాదు. ఉన్నచోట బిక్షాటనం చేయడం సిగ్గుచేటు కాబట్టి గ్రామాలు వదిలి బైటప్రాంతాలకు పోయి బిక్షాటన చేసేదుస్థితికి దిగజారారు. ఇలాంటి దుర్భరమైన పరిస్థితులు రాష్ట్రంలో ఏర్పడ్డాయి. దీనికి పరిష్కార మార్గంగా మంత్రిగారు ఒకమాట చెప్పారు. మేము ఇండియా గవర్నమెంటు వారిని ఒక కోటిరూపాయలు రుణం అడిగామన్నారు. ఆ రుణం ఈ సందర్భంలో అడిగించికాదు. అందువల్ల వారు చెప్పేది ఫార్ ఫ్రం ట్రూత్, ఈ హౌస్‌ను డెలిబరేట్‌గా మిస్‌లీడ్ చేస్తున్నారని నేను చెప్పవలసివుంది. 1969 వ సంవత్సరంలో మన రాష్ట్రంలో వరదలు వచ్చాయి. తుఫానులు వచ్చాయి. ఆరోజులలో చేనేత బట్టలు నిలువ ఉంటే ఇండస్ట్రీస్ సెక్రటరీగా ఉన్న మాడప్పగారిని కలుసుకుంటే చెక్స్‌టైల్ కమిషనరు రంగస్వామి గారిని పిలిపించారు. ఆ సమావేశంలో చేనేత పరిశ్రమను గురించి చర్చించిన తరువాత చెక్స్‌టైల్ కమిషనరు ఇండియా గవర్నమెంటుకు 1969 లో ఆంధ్రా దేశంలో ఉన్నచేనేత బట్టలనిలువలను కొనుగోలు చేయడానికి ఎపెక్స్, కేంద్రచేనేత సహకార సంఘాలకు కోటి రూపాయలు రుణం ఇవ్వాలని రికమెండ్ చేసారు. ఆ రికమెండేషన్ కామర్స్ డిపార్టుమెంట్‌నుంచి హైనాన్సు డిపార్టుమెంటుకు వెళ్లి ఆక్కడ బ్రేక్ పడింది. దాదాపు లాస్ట్ ఐనట్లే. ప్రభుత్వంతరపున మంత్రిగారు మేము కోటిరూపాయిలు రుణాన్ని కేంద్రప్రభుత్వాన్ని కోరినామని చెప్పడం డెలిబరేట్‌గా హౌస్‌ను మిస్‌లీడ్ చేయడమే తప్ప మరేమికాదు. అవసరమైతే దీనిపైన ప్రత్యేకంగా ప్రివిలేజి మోషను తెస్తాను. ప్రభుత్వఅవసరాలకు సూటికి 80 పంతులు బట్టకొనుగోలు చేస్తున్నాం అన్నారు. అదిహాస్యాస్పదంకాదు. ఎందుకల్లనంటే — 18-7-67 న జి. వో. ఇస్యూచేసారు. అనాటిప్రత్యేక పరిస్థితులను ఆధారం చేసుకొని ముఖ్యమంత్రిగారు ఒక జి. వో. ఇస్యూచేసారు. అందులో మూడు సంవత్సరాలకుమాత్రమే వర్తిస్తుంది అన్నారు. ఆ పీరియడ్ ఐపోయింది. 1970 జూలై తో ఆపీరియడ్ ఐపోయింది. దానిని పొడిగించాలంటే ఇంతవరకు పొడిగించలేదు. పొడిగించనప్పటికి ప్రభుత్వంచేనేత సహకార సంఘాలవద్దవారికి అవసరమైనబట్టలు 80 పర్సంటుకొంటున్నామని స్టేటుమెంటు చేయడమంటే డెలిబరేటుగా హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తూన్నారని అంటున్నాను. దీనిపైకూడా ప్రివిలేజి మోషను తీసుకురాబోతున్నాను. ఈ విషయాలపై ఎడ్జర్నమెంటు మోషను ఎలాచేయరు కాబట్టికాల్ ఎటెన్షన్ తీసుకువచ్చాను. బిక్షాటన చేస్తున్న లక్షలాదిచేనేత పారిశ్రామికులను గురించి హౌస్‌లో పదిమాటలు చెప్పుకోడానికి అవకాశం ఇవ్వకపోతే మేము ఏమికావాలి?

Mr. Deputy Speaker :--I am told that some telegrams have been received. Some members approached me that they want sufficient time to be spared for discussing this matter. I was told

that this was also considered at the Business Advisory Committee and it was felt that during the Demand on Industries some time should be apportioned for discussion on handlooms. If you all agree we will have a discussion and if some notice is given in writing we will set apart some time.

శ్రీ బి. రత్నసభాపతి :—ఇదిబిజినెస్ ఎడ్వైజరీ కమిటీకిపోవలసిన పనిలేదు. మీరు సరేఅంటేఅందరం ఒప్పుకోడానికి సిద్ధంగాఉన్నాము. Leadears are only there to discuss. We can focus attention on this particular subject in general discussion.

శ్రీ ప్రగడ కోటయ్య :—రెండు గంటల చర్చ ఎలాచేయండి.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు :—ఇండస్ట్రీ డిమాండులో అనికాకుండా రెండు గంటలు విడిగా కూర్చుని ఈ విషయంపై చర్చచేయడానికి అవకాశం ఇవ్వండి.

Mr. Deputy Speaker :—Let it come in the form of a notice. Let somebody give notice.

Sri C. V. K. Rao :—We will give notice for two hours discussion.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :—చాలా చెల్లిగ్రాములు వచ్చాయి. రెండుగంటల చర్చకు అవకాశం ఇవ్వండి.

శ్రీ జి. లచ్చన్న :—నోటీసు ఇవ్వాలంటే ఇస్తాము కాని నోటీసులేకుండా తమరు ఎనౌన్స్ చేయవచ్చును.

శ్రీ ప్రగడ కోటయ్య :—రేపు సాయంత్రం పెట్టించండి.

శ్రీ కాండా లక్ష్మణ బాపూజీ :—వర్చసమయంలో ముఖ్యమంత్రిగారు హాజరయేట్లా మాకోరికను అందచేయండి. ఆయన లేకపోతే మాచర్చలు గాలికిపోతాయి. ముఖ్యమంత్రి గారితోపాటు విజయభాస్కర్‌రెడ్డిగారు కూడా ఉండాలి.

Mr. Deputy Speaker ;—Let us go to the next one now.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు :—రేపు సాయంకాలం వేరే బిజినెస్‌లేదు. అనుమతిస్తే రేపుసాయంకాలం కూర్చోవచ్చు.

Mr. Deputy Speaker :—I cannot say off-hand.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు :—వేరేబిజినెస్‌లేదు. మంత్రిగారు తయారుగా ఉంటేయిప్పుడే ఒప్పించవచ్చు.

Mr. Deputy Speaker :—I cannot say off-hand just now that it will be to-morrow. But it will be adjusted.

శ్రీ ఎ. భగవంతరావు :—నా పర్సనల్ ఫీలింగ్ ఎమిటంటే 2 గంటల డిస్కషను అనవసరం.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—కనీసం చెప్పడానికి అవసరం అవుతుంది.

శ్రీ ఎ. భగవంతరావు :—ఇప్పుడు నేను చేయబోయే స్టేటుమెంటులోని ఫ్యాక్ట్స్ తప్ప అదనముగా చెప్పేది ఏమీలేదు. చర్చకు నాకు ఆక్షేపణలేదు.ఇప్పుడైనా సిద్ధముగా ఉన్నాను.

శ్రీ జి. లచ్చన్న :—రేపు సాయంకాలం పెట్టించండి.

Mr. Deputy Speaker :—I will look into it. Now, we shall go to the next one.

శ్రీ బి. నిరంజనరావు :—మేము కొంత చెప్పవలసినది ఉంది.

Smt. J. Eswari Bai :—Sir, we have received more than 150 Telegrams. It is most urgent.

Mr. Deputy Speaker :—You will also have an opportunity I said I will consider. It has to be considered along with the other agenda.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఎట్లాగయినా రేపు దీనిమీద డిస్కషను పెట్టించాలి.

Mr. Deputy Speaker :—It has to be considered along with the other agenda.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—రేపు సాయంకాలం రావాలి.

Mr. Deputy Speaker :—I will tell you before we disperse. ఎప్పుడు వస్తుందో చూడాలి.

శ్రీ జి. లచ్చన్న :—మంత్రిగారు ఆక్షేపణ లేదన్నారు. ఎల్లుండిపేరే ప్రోగ్రామ్సు ఉన్నాయి. దయచేసి రేపు పెట్టించండి.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—నాకాన్‌స్టిట్యూయన్సీ లోపల కూడా చాలామంది వీవర్స్ ఉన్నారు. మినిస్టరుగారికి రిప్రజెంట్ చేసుకొనడానికి దే ఆర్ వెయిటింగ్ ఔట్‌సైడ్. ఇది చాలాసీరియస్ విషయం. చర్చించడానికి అవకాశం యిస్తే సమస్యను సాల్వ్ చేస్తేమంచిగా ఉంటుంది.

శ్రీ బి. నిరంజనరావు :—రేపు తమరు మాట్లాడమన్నారు. బాగుంది. ప్రభుత్వం ఒక జీ. ఓ. యిస్యూచేశారు. డిపార్టుమెంటుకొరకు హ్యాండ్‌లూం బట్టను కొనవలసినదని. ఎంతవరకు కొన్నదో ఆ యిన్‌ఫర్మేషన్ కూడా బల్లమీద పెట్టించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—డిస్కషనుకు యింకొక 5 నిముషాలు పోతవి.

శ్రీ బి. నిరంజనరావు :—ఆరుమాసాల క్రిందట మంత్రిగారు యింటికి వెళ్లాను. వారియింటిలో బల్లమీద కాని ఎక్కడాగాని ఒక హ్యాండ్‌లూంక్లాత్ లేదు. ఉల్లిపాయ విషయం చెప్పిన హరిదాసు వ్యవహారంలాఉంది.

శ్రీ ఎ. భగవంతరావు :—నేను ఛాలెంజ్ చేస్తున్నాను. గౌరవసభ్యుని యింటిలో మాత్రం ఉన్నాయా?

(శ్రీ బి. నిరంజనరావు:— మంత్రిగారి యింటిలో ఉండాలి.

The Minister for Handlooms and Co-operative Sugar Factories. (Sri A. Bhagawantha Rao) :— No.

Sri Pragada Kotiah :—It is not a question to be put to a Member. You must have it in your residence also.

Sri A. Bhagawantha Rao :—I challenge there are so many weavers who do not wear even handloom cloth.

Sri Pragada Kotiah :—It is very unfortunate. You being a Minister. you are not using Khadi.

Mr. Deputy Speaker :—No challenges. Do not throw challenges. (Interruptions).

Sri A. Bhagawantha Rao :—No, no. I know number of weavers who do not wear handloom cloth.

Sri Pragada Kotiah :—It is on account of him the handloom weavers are suffering.

Sri A. Bhagawantha Rao :—Yes, it is because of him the handloom weavers are suffering. He is damaging the entire industry. You are responsible for this. I know that. (Interruptions)

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— దీనికి సంబంధం లేని విషయాలు చెప్ప కూడదని స్పీకరుగారు యిచ్చిన రూలింగు మంత్రిగారికి కూడా వర్తిస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వారు ప్రొవోక్ చేశారు.

Sri Niranjana Rao :—I am sorry. It was not my intention. What I said was the Government is not sincere. As an example I have cited the Minister.

Mr. Deputy Speaker :—You have not said Government. That is a bad remark.

Sri A. Bhagawantha Rao :—I am sorry, Sir. You do not expect me to wear handloom cloth.

Sri Pragada Kotiah :—No, no.

Sri A. Bhagawantha Rao :—You do not expect. Don't talk.

Sri K. Niranjana Rao :—Shame, shame.

Sri A. Bnagawantha Rao :—It is shame.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— డోన్ట్‌టాక్ అనేది చాలా తప్పు. ఇది పబ్లికు మీటింగు కాదు కదా. Is it a public "meeting to say "don't talk" ?

Sri A. Bhagawantha Rao :—What is the mode of his talking, Mr.?

Sri T. V. S. Chalapathi Rao :—Then you will be paid in the same coin. Please get it expunged, Sir ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— నేను లేచినప్పుడు అంతా కూర్చోండి. Let there be no personal challenges and let there be no provocations. I told you that there will be consideration for this discussion.

డా. టి.వి. ఎస్. చలపతిరావు:—అపార్ట్ ఫ్రం ఆల్ దట్, 'డోంట్ టాక్' ఏమిటండి. What is this ? Is it fair ?

ఇదిచాలా అపచారం. ప్లీజ్ గెట్ యిట్ ఎక్స్‌పన్‌జ్డ్.

Mr. Duputy Speaker :— All right. I will look into it.

శ్రీ బి. నిరంజనరావు :— నేను ప్రావోకేటివ్‌గా మాట్లాడలేదు. ఉన్న ఫ్యాక్ట్స్ చెప్పాను.

శ్రీ ఎ. భగవంతరావు :— ఏమిటా ఫ్యాక్ట్స్ ?

శ్రీ యన్. రాఘవరెడ్డి ;— వారిద్దరికీ ఏమయినా ఉంటే బయట మాట్లాడుకోవాలి, యిక్కడ ఎందుకు?

శ్రీమతి. జె. ఈశ్వరీబాయి :— ఆవేశంలో మెంబర్సు అంటారు. మినిస్టరు గారికి కూడా ఆవేశం వస్తే ఎట్లా ?

Mr. Deputy Speaker :— I wish that every Member should close this issue. Now, let us go to the next issue. దీనిమీద స్టేటుమెంటు అయినది.

RE:—ENHANCEMENT OF POWER RATES FOR AGRICULTURAL PURPOSE

శ్రీ పి. సుబ్బయ్య:—సర్. విద్యుచ్ఛక్తి రేటు 12 పైసల నుంచి పెంచడం రాష్ట్ర వ్యాప్తంగా....

విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు) :— దీనిపైన డిస్కషను అవసరంలేదు. దీనిపైన చీఫ్‌మినిస్టరుగారు స్టేటుమెంటు చేశారు. అదే స్టేటుమెంటు కేయాలి. అంతకంటే ఏమీలేదు. The Chief Minister announced already that the Government has taken a decision to maintain status quo ante.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మళ్ళీ 12 పైసలు అయినది కదా. డిస్కషను ఎందుకు !

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మేము రెండు మూడు రకాలుగా యిచ్చాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— క్రైమ్‌సేవ్ అవుతుంది. వారు స్టేటుమెంటు కేస్తారు. దానితో కాల్ అటెన్షన్ ముగించుకుని బడ్జెట్‌కు వెళదాము.

Sri N. Ramachandra Reddy :—There are other things also.

Mr. Deputy Speaker :—You have got the Demand and Budget discussion.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—సభ్యులు నాలుగు మాటలు చెప్పడానికి అవకాశం యివ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అరగంట పడుతుంది.

Sri C. V. K. Rao :—I raise a point of order, Sir. I am on my legs.....the provision under the rules must be respected to.

My point of order is that according to the rules when a subject finds its place on the Agenda and the members have given notice of that particular Call Attention motion, that is now the issue and should the members are arbitrarily deprived of making a statement.

Mr. Deputy Speaker :—I did not say that Mr. Rao. You have got a right. You take some other opportunity. Allow me to cover some further agenda because it is now 11-30 A.M.

Sri C. V. K. Rao :—Whatever may be, Sir, my request to the Chair is this. It is a simple request, a pertinent request. The subject matter may be followed. Kindly give us a chance to express ourselves. Let the Minister then reply.

శ్రీమతి అనసూయ :— డ్రౌట్ కండిషన్స్ పైన జరిగిన చర్చకు సమాధానము చెబుతూ 12 పైసలే యూనిట్ రేటు వుంచుతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మరల దానిపైనే అనవసరముగా మాట్లాడడము ఎందుకు అధ్యక్ష.

శ్రీ యన్. రాఘవరెడ్డి:—ఇంకా కొన్ని విషయాలు వున్నవి. వాటిని చెప్పుకొనడానికి అవకాశము యివ్వాలి.

శ్రీ శ్రీరంగయ్యచెట్టి:—రూలింగ్ పార్టీమెంబర్లను కూడ మాట్లాడడానికి అలౌ చేయాలి సార్.

Mr. Deputy Speaker :— Everybody will get it.
(Many interruptions)

(Mr. Speaker in the Chair.)

శ్రీ పి. కృష్ణమూర్తినాయుడు:—మినిమమ్ గారంటి విషయములో ఆలోచన చేసి మినిమమ్ తగ్గించాలా....

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:—తగ్గిస్తాము అంటే....

We will withdraw the motion provided the Minister assures to consider favourably the reduction of meter rent and at the same time the reduction of minimum guarantee. If the two points are cleared we will withdraw.

Sri V Krishnamurty Naidu :— We are not considering now, Sir.

శ్రీ యన్. రాఘవరెడ్డి:—మీటర్ రెంటు రు. 3-50 నుంచి 1-50 కి తగ్గించాము అన్నారు. ఇప్పుడు ఇన్ హోన్స్ మెంటు ఆఫ్ మీటరు రెంటు పైన కూడా చెప్పవలసి వుంది.

Mr. Speaker :—Notice relates to regarding the enchancement of power rates from 12 p. to 15 p. That is the subject.

Whatever it is this notice was called two or three days back. At that time the Minister got up and said "we are considering about that matter and I hope that a decision will be taken by the Government very soon". Now the decision has been taken. In complying practically, the suggestion was made by the members. If you want me to proceed with the business, I will proceed There are still 18 members who have given notice. Now it is 11-35 I am asking the members to be brief.

శ్రీ. పి. సుబ్బయ్య:—అధ్యక్ష, యూనిటు రేటు 15 పైసల నుంచి 12 పైసలకు తగ్గించడము బాగానే వుంది. ఇది కూడ మైసూరు, మద్రాసు రాష్ట్రములతో పోలిస్తే 3, 4 పైసలు ఎక్కువే కడుతున్నామని చెబుతున్నాను. దీనికి తోడు మినిమమ్ గారంటీ అని ఒక్కొక్క రైతు దగ్గర రు. 50/- లు వసూలుచేస్తున్నారు. ఇది మెట్ట ప్రాంతము రైతాంగానికి తీరని దెబ్బ. అందువల్ల యాక్చువల్ కన్‌సమ్షన్ ని దృష్టిలో పెట్టుకొని దానికి అనుకూలముగా పవరురేటు వుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అప్పుడే వ్యవసాయానికి కరెంటు సౌకర్యము యిచ్చి మెట్టప్రాంతాలవారిని ఆదుకొన్నట్లు అవుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి:—మీటరు రెంటు ఎక్కువగా వుందని అంటే రు. 1-50 పెడతామని గత సమావేశములో హామీయిచ్చారు. రు1-50 చొ. న 3 నెలలు తీసుకొన్నారు. మరల రు. 3-50 చేసేశారు. మీటరు రెంటు పెంచడములో అర్థము లేదు. మీటరు కాలిపోతే దాని ఖరీదు రైతు దగ్గర వసూలు చేస్తున్నారు. మినిమమ్ గారంటీ తగ్గిస్తామని హామీఇచ్చి యిప్పుడు వీలుకాదు అంటున్నారు. ఈ రెండు సమస్యలను ఆలోచించి తగు సదుపాయము చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. మహానంద:—అధ్యక్ష, మొదటనుంచి 12 పైసలే ఎక్కువగావుంది. దానిని తగ్గించాలి అంటూవుంటే 15 పైసలు చేసి మరల 12 పైసలకు తగ్గించారు. మినిమమ్ గారంటీ విషయము కూడ చాలబాధగావుంది. ప్రతి బావి 5 హార్స్ పవరు, 10 హార్స్ పవరు వుంటేనేగాని గారంటీ కావడములేదని ఎక్కువగా చెడుతున్నారు. 3 హార్స్ పవరు ఉపయోగించుకొన్నా 10 హెచ్. పి. ఉపయోగించుకొన్న రేటు కట్టాలంటారు. ఇర్రిగేషన్ వెల్స్‌కి కూడ 2 హార్స్ దాటి పోవడానికి వీలులేదు. బోర్డుపర్మిషన్ కావాలి అంటారు. అటువంటి యిబ్బందిలేకుండా చూడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:—అధ్యక్ష, యూనిటు రేటు 15 పైసల నుంచి 12 పైసలకు తగ్గించడము అభినందించదగిన విషయమే. మీటరు తగ్గించడము వల్ల మెట్టప్రాంతపు రైతాంగానికి సదుపాయం కలుగుతుంది. మేము నిన్న ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్‌ని కలసి మాట్లాడినపుడు బోర్డుకు చాల నష్టము వస్తున్నదని, రెమ్యూనరేటివ్ బేసిస్ మీదనడవాలి అంటే క్లస్టర్ స్కీమ్స్ మదనపల్లి మొదలగుప్రాంతాలలో తగ్గించే పరిస్థితి వస్తుందేమో అనే భయాందోళనలను వెలిబుచ్చారు సబ్సిడైజు చేసుకొని అయినా అటువంటి క్లస్టర్ స్కీములమ పూర్తిచేయాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ మాలె వెంకటనారాయణ:—అధ్యక్ష, యూనిటు రేటు 12 పైసలే వుంచి నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. 28 మే నాడు ఈ ప్రభుత్వము ఒక ఉత్తర్వు జారీచేసినట్లుగా తెయిస్తున్నది. పత్రికలలో కూడ వచ్చినది. రూరల్ ఎలక్ట్రిఫికేషను పనులు ఎక్కడికక్కడ ఆపుచేయాలని అంటే దానివల్ల రైతాంగము చాల నష్టపడుతుంది. దానికి వేరేకాల్ అటెన్షన్ నోటీసు యిచ్చాము దానిని తమరు ఆమోదించినట్లులేదు. దీనికి సంబంధించినది కాబట్టి ఆవర్స్ స్టాప్ చేయకుండా ప్రొసీడ్ అయ్యేవిధంగా చూడాలని కోరుచున్నాను.

(శ్రీమతి అనసూయ:—అధ్యక్ష, యూనిటు రేటు 15 పైసల నుంచి 12 పైసలకు తగ్గించినందుకు క్లష్టర్ స్కీములు ఆలస్యము కావచ్చునని బోర్డు చైర్మన్‌గారు చెప్పినట్లు ఈశ్వరరెడ్డిగారు చెబుతున్నారు. నాకాన్‌స్టిట్యూయెన్సీలో ఒక క్లష్టరు స్కీము శాంక్షను అయినది. ముఖ్యమంత్రిగారు వచ్చి ఇనాగ్‌రేటు చేస్తారని అన్నారు. 3 పైసలు తగ్గించారనే సంతోషము ఊరగాయ వేయడానికి వస్తున్నారనుకొంటే విస్తరే లాగివేసినట్లుగా వుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ టి. వి. రాఘవులు :—12 పైసల నుండి 15 పైసలకు పెంచినట్లు తరువాత తగ్గించినట్లు చెప్పారు. నాకు తెలిసినంతవరకు subject to correction-12 పైసల చొప్పున వసూలుచేసి 8 పైసల rate కే లెక్కకట్టి తరువాత refund చేసే ఆచారం వుంది. ఆ పద్ధతి వుంటుందా లేక 12 పైసలు ఖచ్చితంగా వసూలుచేస్తారా?

(శ్రీ జి. లచ్చన్న :—15 పైసలనుండి 12 పైసలకు తగ్గించామని ముఖ్యమంత్రి చెప్పారు. కాని మినిమమ్ రేటు గురించి ఏమీ చెప్పకుండా దాటివేశారు. మొన్నకూడా ఆ point గురించి ఎమీచెప్పలేదు. 15 పైసల నుండి 12 పైసలకు తగ్గించటంవల్ల ఇక్కడ మూడు పైసల తగ్గుదల కన్పిస్తున్నా మినిమమ్ చార్జీలో 170% పెరుగుదల వస్తున్నది. ఒకపంట మాగాణి పండించే రైతు ఎలక్ట్రిసిటీద్వారా సేద్యంచేస్తే రైతుకు ఎంతఖర్చు అవుతుంది, గవర్నమెంటు ఎంత చార్జిచేస్తున్నదీ చూస్తే ట్రాన్స్‌ఫార్మర్స్‌కు కాని, మీటర్స్ మీదకాని గవర్నమెంటు rates పెంచుతున్నారు. వాటివల్ల అదనంగా ఎంతలాభం వస్తున్నదో ఆలెక్కలు చెప్పవలసివుంది.

(శ్రీ పి. నరసింగరావు :—లోగడ మీటర్ rate 1-80 వున్నదానిని 4 రూపాయలకు పెంచారు. మినిమమ్ గ్యారంటీ 20 నుండి 50 కి పెంచారు. అప్పుడు అందోళన చేస్తే consider చేస్తామన్నారు. వీటి గురించి ఇప్పటికైనా ఆలోచించాలి.

(శ్రీ సి. వి. కె. రావు :-నిన్న ముఖ్యమంత్రిగారు చేసిన రిడక్షన్ ప్రకటన ప్రార్థించ తగినదే. కాని అది ఎప్పటినుండి? ఈనాడు విద్యుచ్ఛక్తి రేటు ఎక్కువ కావటం వల్ల రైతాంగం బాధపడుతున్నారు. అసలు లోపం ప్రభుత్వం electricity ని neglect చేసింది. ప్రభుత్వం చేసిన తప్పిదానికి రైతాంగం మీద భారం వేయకూడదు. కనీసం ఇప్పుడు తగ్గించిన దానిని కనీసం రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇవ్వాలని, 5 సంవత్సరాల వరకు ఇవ్వాలని కోరుతున్నాము. మీటర్ రేటువిషయంలో చెడిపోయిన మీటర్లకు, నాన్‌రీడింగ్ మీటర్లను కూడా రెంట్ వసూలు చేస్తున్నారు. అదికూడా లేకుండా చేయాలని కోరుతున్నాను.

Sri G. Sivaiah :—Sir I have given notice of an adjournment motion on the 19th and it has been converted into a call attention motion. My name was the first in the list. I was closely watching the discussion. I am not going to raise a point which has already been touched by the hon. Members. I am going to raise a new point. Please permit me.

Mr. Speaker :—I said I would give an opportunity to any one of you.

Sri G. Sivaiah :—It is not a question of a party.

Mr. Speaker :—It is not as though I do not want to give an opportunity.

Sri G. Sivaiah :—I have given notice of an adjournment motion.

Mr. Speaker :—If half-a-dozen Members want to exercise their right, what am I to do ? Kindly co-operate with the chair and sit down.

Sri G. Sivaiah :—Kindly go through the motion which I have given on the 19th on various points. ... ... I have got a different point.

Mr. Speaker :—Don't try my patience unnecessarily. Please sit down.

Sri G. Sivaiah :—You have converted my adjournment motion into a call attention motion.

Mr. Speaker :—I am not allowing you to speak now.

Sri G. Sivaiah ;—If you are so blunt, I have no other way.

(శ్రీ కృష్ణమూర్తినాయుడు:—అధ్యక్షా, మినిమమ్ గ్యారెంటి విషయంలో సభ్యులు చాలా మంది తగ్గించాలని చెప్పారు. మినిమమ్ గ్యారెంటిని పెంచి టారిఫ్‌ను తగ్గించటమా లేక మినిమమ్ గ్యారెంటిని తగ్గించి ట్యారిఫ్‌ను పెంచటమా అన్న ప్రశ్న వచ్చినప్పుడు మినిమమ్ గ్యారెంటి అలాగేవుంచి ట్యారిఫ్‌ను తగ్గించండి అనివారు అభిప్రాయం తెల్పారు. అందువల్లనే ముఖ్యమంత్రిగారు 15 పైసలకు పెంచినదానిని 12 పైసలకు తగ్గించారు. 3 ఫేజ్ మీటర్ అయితే రెంట్ 4-50 నుండి 3 రూపాయలకు తగ్గించటం జరిగింది. 1 ఫేజ్ అయితే రూపాయినుండి రూపాయిన్నరకు పెంచటం జరిగింది. అన్నిటి ధరలు పెరిగిన దృష్ట్యా దానిని తగ్గించే అవకాశంలేదు. కన్స్యూమర్ స్వంతంగా మీటర్ పెట్టుకోవాలంటే Act ప్రకారం పెట్టుకోవచ్చు. ఇతర రాష్ట్రాలలో టారిఫ్ రేట్లు తక్కువగా వున్నాయని చెప్పారు, నాదగ్గర ఫిగర్స్ వున్నాయి.

ఆంధ్రప్రదేష్‌లో 12 పైసలు.

కేరళలలో 9 పైసలు + డ్యూటి 0.9 = 9.9.

మహారాష్ట్ర 18 పైసలు.

మైసూరు 10 పైసలు +1 పైస డ్యూటి=11 పైసలు.

మిస్టర్ స్పీకర్:—మినిమమ్ గ్యారెంటి గురించి కూడా ఇతర రాష్ట్రాల్లో లెక్కలు చెప్పండి.

శ్రీ కృష్ణమూర్తినాయుడు:—ఆ ఫిగర్స్ నాదగ్గర లేవు. 15 పైసలనుండి 12 పైసలు చేసినా క్లస్టర్‌స్కీమ్స్ విషయంలో రెమ్యునరేటివ్ అవుతుందో కాదోనని విలేజ్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్‌వారు 15 పైసలకు పెంచాలని insist చేస్తున్నారు. 10 స్కీములు శాంక్షన్ అయిన తరువాత 11వ స్కీము వచ్చినప్పుడు insist చేశారు. అయినా 12 పైసలకు తగ్గించినా వాటికి దెబ్బతగులకుండా ప్రయత్నం చేస్తాము. క్లస్టర్ స్కీమ్స్ విషయంలో తగు శ్రద్ధ తీసికొని శాంక్షన్ అయ్యేటట్లు చూస్తాము.

Sri G. Sivaiah :—Sir, I am charging this Government. This Government wants to deceive the people. They have raised the rate from eight paise to twelve paise and they have further increased to fifteen paise. Now they have come down to 12 paise. This is not good.

Again, this Government is mixing minimum guarantee with other charges. They say they will remove the minimum guarantee and enhance the charges. Let the Government say that they will not increase the rate and they will not insist on the minimum charges.

Mr. Speaker :—I have asked the Minister to obtain figures of minimum guarantee from other southern States like Madras, Kerala and Mysore.

శ్రీ జి. శివయ్య:—ప్రభుత్వం 8 పైసలనుండి 12 పైసలకు పెంచి దానిని 15 పైసలకు పెంచి తిరిగి 12 పైసలు చేశారు.

మిస్టర్ స్పీకర్:—ప్రక్క రాష్ట్రాలలోవున్న మినిమమ్ గ్యారెంటి రేట్లు ఎలా వున్నాయో తెలుసుకొని సాధ్యమయినంతవరకు మన రాష్ట్రంలో అట్లా వుంచేట్లు చూడ మని చెబుతున్నాను. I have asked him to get the figures and he said he would collect the figures and inform the House.

శ్రీ కె. మునుస్వామి:—ఇట్ ఒంట్ సర్వ్ ది పర్పజ్, మదరాసు స్టేట్ మైసూరు స్టేట్‌తో పోలిస్తే in Madras State they are always drawing water from the wells whereas in Rayalaseema రాయలసీమలో బావులు వున్నవి. నీళ్ళులేవు, రాయలసీమకు నష్టము, అందువల్ల వాటితో కంపేర్‌చేస్తే లాభములేదు....

మిస్టరు స్పీకర్:—మదరాసు, మైసూరు, మహారాష్ట్ర తక్కిన అన్ని రాష్ట్రాల నుండి యిన్ఫర్మేషన్ తెప్పించమన్నాను....

(శ్రీ) కె. మునుస్వామి:—రాయలసీమలో అధమపక్షము వున్నటువంటిదానిని సర్వే చేయించి బొత్తిగా నీరులేనిచోట అయినా యిది యింప్లిమెంట్ చేయడానికి అవకాశాలుంటాయా?

PAPERS LAID ON THE TABLE

AMENDMENT TO THE RULES FOR TRAVELLING ALLOWANCE FOR THE MINISTERS FOR ASSUMPTION AND RELINQUISHMENT OF OFFICE AND FOR TOURS

Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy):—(deputising for the Chief Minister): I beg to lay on the Table a copy of the Notification issued in G.O. Ms No. 454, General Administration (Election-A) Dept. dt. 17-4-1971 making an amendment to the Rules for Travelling Allowance for the Ministers for Assumption and Relinquishment of Office and for Tours, in accordance with sub-section (3) of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications Act. 1953.

NONIFICATIONS ISSUED UNDER SEC. 7(2) OF THE A.P. M.V.T. ACT 1963

Minister for Labour and Rehabilitation (Sri G. Sanjeeva Reddi) (deputising for the Minister for Transport):—I beg to lay on the Table under sub-section (2) of Section 9 of the A.P M.V.T. Act, 1963 a copy of Notifications issued in the following G.Os. under sub-section (1) of Section 9 of the said Act :—

G.O. Ms. No. and Date	Date of publication in the Gazette
1. 639 dt. 6-4-1971	8-7-71
2. 668 dt. 19-4-1971	8-7-71
3. 729 dt. 17-5-1971	8-7-71
4. 910 dt. 14-7-1971	15-7-71

G.O. MS. NO 419, HOME (LAB. II) DATED 30-7-1970

G.O. MS. NO. 1182, HOME (LAB II) DATED 30-7-1970

Sri G. Sanjeeva Reddy:—I beg to lay on the Table a copy each of the following G.Os. as required under sub-section (4) of Section 62 of the Andhra Pradesh Shops and Establishments Act, 1966:—

1. G.O. Ms. No. 419, Home (Lab. II) Dept. dt. 10-4-70
2. G.O. Ms. No. 1182, Home (Lab. II) Dept. dt. 30-7-70

ANDHRA PRADESH COLLECTION OF STATISTICS (WORK STOPPAGES RESULTING FROM INDUSTRIAL AND LABOUR DISPUTES) RULES, 1971

Sri G. Sanjeeva Reddy :—

I beg to lay on the Table a copy of the Andhra Pradesh Collection of Statistics (Work stoppages Resulting from Industrial and Labour Disputes) Rules, 1971 issued in G.O Ms. No. 380, Home (Lab. V) dt. 26-2- 971 and published in Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dt. 8th April 1971 as required under sub-section (3) of Section 14 of the Collection of Statistics Act, 1953.

Mr. Speaker :—Papers laid on the Table.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. భగవంతరావు:—అధ్యక్షా, ఇందాక గౌరవసభ్యులు నిరంజనరావుగారు మా ఇంట్లో హ్యాండ్లూంక్లాత్ వాడడము లేదు అన్నారు. ఒకమాట చెబుతాను. ప్రభుత్వము ఆర్డరు యిచ్చినవి అన్ని హ్యాండ్లూంహౌజ్, మదరాసు, హైకో-ఫ్యాబ్రిక్స్, హైదరాబాదు, యీ గుడ్డ తప్పితే గవర్నమెంటు సర్వ్ చేసినవాటిలో యింకొక గుడ్డలేదని మనవి చేస్తున్నాను....

శ్రీ బి. నిరంజనరావు:—ముందే ఆ విషయము చెబితే బాగుండేదికదా.

Mr. Speaker:—Neither the Members nor the Ministers, when they do things, they do so not for the satisfaction of other members. They should do things for the satisfaction of their own conscience. I discharge my duties not for the satisfaction of Members, but to satisfy my own conscience.

శ్రీ జి. శివయ్య:—కట్ మోషన్స్ యివ్వడానికి టైము ఎక్స్టెండ్ చేయండి, యింకా రెండురోజులు యివ్వండి.

Mr. Speaker:—Unfortunately, as per the rules I have no discretion. The rule says 'fourth day'.....

డాక్టరు టి. వి. ఎస్. బలపతిరావు:—తమరు పేవ్ చేయవచ్చుగదా, నిన్న 6-45 వరకు జూబ్లిహాల్‌లో మీటింగ్, మొన్న డ్రౌట్ కండిషన్స్‌పైన చర్చ, where is the time for us?

Mr. Speaker:—I cannot change for tomorrow. I shall change it to 'until 5 p.m. to day'.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1971-72 (GENERAL DISCUSSION)

శ్రీ వై. సుబ్రమణ్యం:—అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రిగారు సభలో ప్రవేశపెట్టి నటువంటి బడ్జెటు ప్రసంగాన్ని నేను అభినందిస్తున్నాను, సమర్థిస్తున్నాను. కాని కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా నవసమాజాన్ని దృష్టిలో పెట్టుకొని మొదటి నుండి చివరదాకా యీ ప్రసంగములో చేర్చబడింది. దాని గురించి మనము న్యాయంగా

శ్రద్ధ వహించవలసినటువంటి విషయము. ఇంతవరకు ప్రణాళికలు అన్నిపైనుండి క్రిందికి వచ్చాయి, ఇప్పుడు క్రిందిభాగాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన సమాజాభివృద్ధి కొరకు ఏమి చేద్దామనే అభిప్రాయానికి ప్రాధాన్యము యిచ్చి పని చేయడానికి పూనుకున్నం దుకు చాలా సంతోషము. మన ఆంధ్రప్రదేశ్‌లో 28 వేల పైచిల్లర గ్రామాలు వున్నవి. ఈ గ్రామాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలి. పట్టణాలు తక్కువ వున్నవి. 17 వేల సమితులు, పంచాయతీలు వున్నవి. ఇది వ్యవసాయము ప్రధానముగా వున్నటువంటి దేశము, ఇప్పుడు అనావృష్టి ఏర్పడుతుందని అంతా గగ్గోలుగా వుంది. ఈ వ్యవసాయము బాగా వుంటేనే అందరికి శక్తి కలిగించడానికి అవకాశముంటుంది. వ్యవసాయము అభివృద్ధి కొరకు యిప్పటివరకు ప్రయత్నాలు జరుగలేదు. నాగార్జునసాగర్, పోచంపాడు అక్క-డక్కడ ఏవో ఒనరులు కల్పించాలో వాటికోసము ఎక్కువ ధనము వెచ్చించి అభివృద్ధి కోసము పాటుపడడము జరుగుతున్నది. అందరికి కావలసింది తిండి, తిండి గురించి మన రాష్ట్రము స్వయంపోషకము కావాలి. అయ్యే అవకాశముంది. అందుచేత దానిగురించి అందరు కలసి పనిచేయవలసిన అవసరముంది, స్వయంపోషకము కావడానికి ఏ ఏ అవసర మైన కార్యక్రమాలు తీసుకోవాలో వాటి గురించి పనిచేయడము ప్రధానమైనటువంటి క ర్త వ్యము, ఇప్పుడు అనేకకోట్ల రూపాయలు రుణాల క్రింద యిస్తున్నారు, రైతులకు సరిగా అందుబాటులో లేవు. ఒక విత్తనముపేసి వేయి విత్తనాలు వుత్పత్తిచేసేవాడికి ముఖ్యంగా తోడ్పడవలసిన అవసరముంది. బ్యాంకులు నేష్నలైజ్ చేసినప్పటికి, సహకార సంఘాలు పెట్టినప్పటికివారికి ఏమి ప్రయోజనము లేదు, వారికి అందుబాటులో వుండే అవకాశాలులేవు, కాబట్టి నా సూచన ఏమంటే, అగ్రికల్చరల్ సహకార బ్యాంకు అనేది పెడితే, డబ్బుకర్చార హారతిలాగా మధ్యలో పోకుండా, వారికి అందుబాటులో వుండి, వారికి ఎప్పటికప్పుడు వారి అదుపు ఆజ్ఞలలో వుంచుకోడానికి అవకాశము కలుగుతుంది. ఇది ప్రభుత్వము ఆలోచించ వలసిన విషయము. స్వయంపోషకత్వము కావాలంటే యీ పని చేయాలి. ఇక రెండవది, జీవధారలు వున్నటువంటి ప్రదేశాలలోగాకుండా—అవి లేనటువంటి ప్రదేశాలలో—రాయల సీమ వుంది—ఎన్ని ఆనకట్టలు కట్టినా వారికి ప్రయోజనము లేదు, అలాంటిచోట్ల అంతర —జలనిధులను తీసి కుటుంబానికి ఒక బావి అయినా వుండేట్లు చూడాలి అని కోరు కున్నాను....

ఇక్కడ నాగార్జునసాగరునుంచి పెద్దకాలువల ద్వారా నీరు తెప్పించి చెరువులు ంపాలి. అట్లాగయితే బావులలో నీరుంటుంది. అటువంటి వసతి వెంటనే కల్పించాలి. ాయలసీమ అభివృద్ధి సంఘం పెట్టారు. కొన్నికోట్ల రూ. యలు దానికిచ్చారు. కరువు ప్రదేశాలకు శ్రద్ధతీసుకుని డబ్బు ఎక్కువగా కేటాయించాలి. తరువాత పాడిపంట ిషయం. పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రయత్నిస్తున్నారు. వంగోలుసంతతి పశువులు చాల ప్రాధాన్యమయినవి. ఆ సంతతి క్షీణిస్తున్నది. అది అభివృద్ధి చేయాలి. కృత్రిమ రువులవలన పొలాలు నాశనమవుతున్నవి. పశుసంపద అభివృద్ధిచేస్తే కృత్రిమ ఎరువు బాధ ండదు. పాడిపరిశ్రమ కూడ అభివృద్ధి చెందుతుంది. వంగోలు పశుసంతతి బాగా అభివృద్ధి ావాలి. ఇది ట్రాక్టరుల యుగమయింది. ట్రాక్టరులు మనము తయారు చేయడంలేదు. క్క-డినుంచో జర్మని రష్యానుంచి ట్రాక్టరులు ఎక్కువ ధరకు తెప్పిస్తున్నారు. అధిక రలవలన ఎవరూ ఉపయోగించుకోలేకపోతున్నారు. కాబట్టి పశుసంపద వంగోలు జాతిది

బాగా అభివృద్ధి కావాలి. తరువాత విషయం కూడుగుడ్డ. వ్యవసాయరంగంలో శ్రీకార్మికులు ఎక్కువగా ఉన్నారు. వారికి గ్రామీణ పరిశ్రమలు వృద్ధిచేయాలి. గాంధీగారు చెప్పినట్లు గ్రామాలలో ఆయా వృత్తులవారున్నారు. వారంతా రయితులవయిన పడ్డారు. తక్కువపెట్టు బడితో ఎక్కువ పనిచేయడానికి అవకాశం కల్పించాలి. అందుకని గ్రామ కుటీరపరిశ్రమలు అభివృద్ధి చేయాలి. గుడ్డల విషయం చెబుతాను. అందరకూ కరువుకాటకాలలో పనులు చూపించాలి. కరువు నిమిత్తము రెండు కోట్లు రూ. యలు ఇస్తే వారు ఆ డబ్బుతో ఏమి చేస్తారు రాళ్లు పగలగొడతారా రోడ్డులు వేస్తారా. కాబట్టి అందరూ ఇళ్ళలో రాట్నాలు, అంబరుచరఖాలు ఉపయోగిస్తే గుడ్డలకొరత తీరుతుంది. పని చూపించినట్లుగా కూడ ఉంటుంది. ఇది శ్రీరామరక్ష తరుణోపాయము. ప్రభుత్వం తగు శ్రద్ధవహించాలి.

ఇక విద్యావిధానం ఉంది. 300 కోట్లలో 60 కోట్లు ఖర్చుచేస్తున్నారు. నిరుద్యోగ సమస్య అలాగే ఉంది. ఉపాధ్యాయులు ఎక్కువయితే ఉపాధ్యాయులను తగ్గించారు. ఉద్యోగాలు లేనప్పుడు ఎందుకు కళాశాలలను పెంచడం, అందుచేత కొన్ని మార్పులు తేవాలి. వృత్తి విద్యావిధానం రూపొందించాలి. తరువాత వైద్యవిధానం గురించి బడ్జటులో ఒక మాట కూడ లేదు. యీ వైద్యముకు పెద్దపెద్ద భవనాలు అక్కరలేదు. దేముడిచ్చిన గాలి పంచభూతాలు ఉన్నాయి. యూనాని, ఆయుర్వేదము ప్రకృతి చికిత్సద్వారా రోగాలను నిర్మూలించవచ్చును. ప్రభుత్వం ఆయుర్వేదానికి ప్రాధాన్యత ఇచ్చారు. హోమియోపతికి ప్రాధాన్యత ఇచ్చారు. గుడివాడలో కళాశాల తీసుకున్నారు. కాని ఆసుపత్రి ఫిక్సుచేయలేదు. ప్రకృతి వైద్యశాలకు ప్రభుత్వం సహాయం చేసింది. 50 వేలు నష్టం వచ్చింది. ప్రకృతి చికిత్స ఆయుర్వేదము ప్రోత్సహిస్తే పల్లెలలో తేలికగా చికిత్స పొందడానికి ప్రజలకు అవకాశముంటుంది. నేను యీ బడ్జటును సమర్థిస్తూ పై సూచనలు చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామనాధం:—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జటును బలపరుస్తూ కొన్ని సూచనలు చెప్పదలచాను. గత పార్లమెంటు ఎన్నికలలో ప్రజాభిప్రాయం పూర్తిగా వ్యక్తమయింది. ఎన్నో పార్టీలు వ్యతిరేకంగా ఉండినా ప్రజలు సామ్యవాదంవైపు సంఘంలో మార్పు కోరుతున్నారనేది నిర్వివాదాంశం. సమాజానికున్న దుర్భరమయిన పరిణామాలు మెరుగుచేయడానికి అటు కేంద్రప్రభుత్వము ఇటు రాష్ట్రప్రభుత్వము ప్రయత్నించడం సంతోషించదగ్గ విషయం. యీ విషయంలో మార్పులు తేవడంలో కేంద్రం ఆర్థికరంగంలో కాని బ్యాంక్సు నేషనలైజు చేయడంలోగాని జనరల్ ఇన్సురెన్సు నేషనలైజు చేయడంలోగాని కార్యక్రమాలు తీసుకొనడం సంతోషించదగ్గ విషయం. వారికి కావలసిన సమసమాజ స్థాపనకు ఎదురయ్యే అడ్డంకులు తొలగించడానికి ప్రయత్నించడం సంతోషించ తగ్గ విషయం. లోగడ అనుకున్నట్లుగా యీ విషయంలో అడ్డంగా ఉన్న రాజ్యాంగంలో కొన్ని ఆర్టికల్సును మార్చడానికి కేంద్రం పూనుకొనడం ఆ విధంగా మెజారిటితో పాస్ చేయడం సంతోషించతగ్గ విషయం. మనం కోరుతున్న మార్పులు సంఘంలో తేవాలంటే ఎమెండుమెంట్సులేకుండా సాధ్యంకాదని అందరమూ గమనించాలి.

శ్రీ కె. రామనాధం :— ఆ విషయంగా కేంద్ర పార్లమెంటులో నిన్న వచ్చినటువంటి ఓట్లను చూసినట్లైతే ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ కూడా ఇంచు మించు

ఏకగ్రీవంగా మార్పు కోరుతున్నారన్నటువంటి విషయం స్పష్టం అవుతున్నది. ఈ రాజ్యాంగాన్ని మార్చిన తరువాత ప్రభుత్వం కావలసినటువంటి పనులను సక్రమంగా చేయడానికి, అతి త్వరితంగా చేయడానికి కూడా పూనుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్నటువంటి ఈ శ్రద్ధనే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కూడా తీసుకొనడం అనేది చాలా సంతోషించతగ్గ విషయం. మనకు ఉన్నటువంటి విషయాలుగా వెనుకబడిన వర్గాలకు, సంఘంలో అట్టడుగున ఉన్న పేద ప్రజానీకానికి, హరిజనులకు, గిరిజనులకు సాంఘిక న్యాయాన్ని చేకూర్చడానికి మనం తీసుకొనేటటువంటి కార్యక్రమాలు చాలా సంతోషించదగ్గవి. ఆ విషయాలు ఆచరణలో మాత్రం ఏ పొరపాటు జరగకుండా కావలసినటువంటి విషయంగా శ్రద్ధతో తీసుకోవాలని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ రోజున మనం చూసినట్లైతే మన ప్రభుత్వం తీసుకున్నటువంటి విషయాలలో వెనుక బడిన వర్గాలకు కావలసినటువంటి సహాయం చేయడానికి 10 లక్షల రూపాయలతో ఒక గిరిజన కార్పొరేషనును ఏర్పరచడం, అ విషయంగా గిరిజనులకు కావలసిన పరపతిని షార్టు టెరమ్ లోన్సును లాంగ్ టెరమ్ లోన్సునివ్వడానికి ప్రయత్నం చేయడం, ఇక్కడ ఉన్నటువంటి అటవీ వస్తువులన్నింటినీ కూడా సక్రమమైన ధరకు గిరిజనులవద్ద ఖరీదు చేయడానికి, వాటిని మార్కెట్టు చేయడానికి కావసినటువంటి పెసిలిటీస్ అన్నింటినికూడాఏర్పరచడమనేది చాలా సంతోషించ తగ్గవిషయమే.హరిజనులకు, గిరిజనులకు కూడా ఇంకా వారు అమ్మేటటువంటి పస్తువులకు ధరలుఎక్కువుగా గిట్టుబాటు అయ్యేట్లు చేసే ప్రయత్నం కూడా చాలా సంతోషించతగ్గ విషయమే. అదేవిధంగా ఈ రాష్ట్రంలో జరిగినటువంటి 10 లక్షల ఎకరాల పంపిణీ కూడా మనం అందరూ సంతోషించాలి. కాని భూమి పంచిపెట్టినంతమాత్రాన పేదలకు ఒరిగేది ఏమిలేదని వాటిని సక్రమంగా సాగు చేసుకొనేటటువంటి అవకాశాలు కూడా కల్పించాలని దానికి కావలసినటువంటి డబ్బును నేషనలైజు చేసిన బ్యాంక్సునుంచి కానివ్వండి, కోపరేటీవ్ సంస్థలనుంచి కానివ్వండి వారికి లభ్యమయ్యే విధంగా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కూడా నేను మనవి చేస్తున్నాను. నిన్ననే బ్యాంకింగు అధికారులతో ప్రభుత్వం వారు కొంతమంది లెజిస్లేటర్సును కలిపి ఏర్పాటు చేసినటువంటి మీటింగులో చీఫ్ మినిష్టరుగారు చెప్పినటువంటి విషయం అందరూ ఆలోచించి కావలసినటువంటి పరపతిని ఏర్పాటు చేసే విషయం తగినటువంటి శ్రద్ధ తీసుకోవాలని కోరడం చాలా సంతోషించ తగ్గవలసినవిషయం. అదేవిధంగా ప్రభుత్వం వారికి మనవి చేసేది ఏమంటే ఈ ఇచ్చినటువంటి భూములను ఏదో ఒక రూపంగా అవసరం అయితే సెక్యూరిటీగా తీసుకొని వారికి ఆ భూములను సాగులోకి తెచ్చేటటువంటిది, బాగు పరచేటటువంటి దానికి కావలనటువంటి డబ్బును ఇచ్చేటట్టుగా ఏర్పాటు చేయాలని వారిని కోరుతున్నాను. షెడ్యూలు జాతుల సంక్షేమం కోసం ఈ ఏడు 10 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి నిర్ణయించుకొనడం అనేది చాలా ముదావహమైన విషయం. ఈ విషయంగానే వారికి కావలసినటువంటి ఇళ్లస్థలాలను, గృహ నిర్మాణానికి కావలసినటువంటి అప్పునుకూడా వారికి ఇచ్చేటటువంటి ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అయితే మిగతా చోట్ల హరిజనులకు ఇచ్చేటటువంటి ఇళ్లస్థలాల విషయంలోగాని వారికి కట్టేటువంటి కాలనీ విషయంలోగాని ఒకమాట చెప్పకతప్పదు. హరిజనులకు ఇళ్లస్థలాల కేటాయింపును గురించి ఎన్నో సంవత్సరాలుగా మనం మాటలు చెప్పడం

అంటూ జరుగుతూ ఉన్నదేగాని కార్యక్రమంలోమాత్రం వారికి ఏ మాత్రం వెసులుబాటు కలగడం లేదనే విషయం చెప్పకతప్పదు. ఇప్పటివరకు ఉన్న ప్రొసీజరు చాల అడ్డం వస్తున్నదని ఇదేదో క్రాస్ ప్రోగ్రాముగా వారుఇచ్చేటటువంటి ఏర్పాటు చేస్తాపని ప్రభుత్వం చెప్పడం జరిగింది. గాని కేటాయింపుచేస్తేమాత్రం ఏవిధంగాను వారికిక-వలసినటువంటి స్థలాలను ప్రతి గ్రామాలలోను కేటాయించేటటువంటి అవకాశం లేదనేటటువంటి విషయం గమనించాలని కోరుతున్నాను. ఈ రోజునమనం కావాలని ఎంతో ఎక్కువ మొత్తాన్ని ఇచ్చినప్పటికి కూడా రాష్ట్రంమొత్తంలో ప్రతిగ్రామంలోకూడా హరిజనులకు తగిన ఇళ్ల స్థలాలు లేవని వారికి కావలసటువంటి ఇల్లుమార్కెట్టు రేటుప్రకారం కొని ఇచ్చేటట్లైతే వారికి మనంఏమాత్రం చేయలేమనేటటువంటి విషయం కూడా గమనించాలని కోరుతున్నాను. ఈ రోజున రాజ్యాంగంలో ఉన్నటువంటి మార్పును కాస్త అక్షరాగా తీసుకొని ప్రభుత్వం బంజరు భూములను ఇవ్వడమే కాకుండా అవసరమైతే రైతులవద్ద నుంచి గాని భూస్వాములవద్దనుంచి గాని మినిమమ్ రేటుకు తీసుకున్నప్పుడు ఏదో కొదిపాటి పరిహారంతో ఈ మొత్తాన్నిగనుక మనం తీసుకొనే ఏర్పాటుచేసినట్లైతే ప్రతి గ్రామంలో కూడా ఉన్న మొత్తంలో కొంతవరకైనా వారికి వెసులు బాటు కలిగించే అవకాశం ఉంటుందని గమనించాలని కోరుతున్నాను. చాలా సంతోషించతగ్గ విషయం. ఎల్. ఐ. సి. వారు 10 కోట్ల రూపాయలు గృహవసతిని కలిగించడానికి ఇస్తారని చెప్పి చీఫ్ మినిస్టరుగారు చెప్పారు. అయితే ఈ 10 కోట్ల రూపాయలతో మనం చేయకలిగింది ఎంత ఉంటుంది అన్న విషయాన్ని గూర్చి కూడా ఆలోచించాలి. అయితే 10 కోట్ల రూపాయలు ఇతరంగా ప్రభుత్వం ఖర్చు పెట్టినట్లుగా ఏదో కాంట్రాక్టర్లకు మధ్యవర్తులకు ఎక్కువ మిగిలే పద్ధతిగా కాకుండా వారందరికీ గృహాలు కలిగించేవిధంగా ఇది పేద ప్రజలకు మాత్రమే అందుబాటులోకి వచ్చేటటువంటి విధంగా తగు జాగ్రత్తతీసుకొని ఈ గృహనిర్మాణ విషయాన్ని వారు పూర్తిచేయాలని కోరుతున్నాను. ఈ వేళ చేశంలో తీసుకొని వచ్చినటువంటి మార్పునకు అనుగుణంగా మనంకూడా ఇప్పుడు భూమి గరిష్ట పరిమితి చట్టాన్ని సవరించడం చాలా సంతోషించతగిన విషయమే. అయితే నరసారెడ్డిగారు లోగడ చెప్పినట్లుగా ఆ విషయంలో కుటుంబ కమతాన్ని నిర్వచించేప్పుడు వ్యక్తులు కాకుండా కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని కావలసిన సవరణ చేయడం అనేది కూడా చాలా అవసరం అని మరొకసారి మనవి చేస్తున్నాను. అదేవిధంగా పట్టణఆస్తుల గరిష్ట పరిమితిని గురించి మనం శాసనం చేయడానికి నిర్ణయించుకొన్నాము. ఆ విషయంలో ఈ రోజున కావలసిన ఎమెండుమెంటుచేసేటటువంటి అధికారాన్నికూడా కేంద్ర ప్రభుత్వం సంపాదించింది. ఈ గరిష్టపరిమితులను పట్టణ ఆస్తులపై విధించేటటువంటి చట్టాన్ని కూడా తీసుకొని తగిన దానికి ఎదో మార్కెట్టు రేటుఅని గాకుండా ఆ విషయం లోకూడా తగిన శ్రద్ధతీసుకొని ఈ ఆస్తులకు పరిమితులను విధించే విషయం త్వరగా ఆలోచించాలని నేను మరొకసారి మనవి చేస్తున్నాను. ఏదో పట్టణ ఆస్తులని, భూములని విడివిడిగా కాకుండా సమిష్టిగా ఆస్తులకే పరిమితం చేయాలని అది ఆదాయనికి కూడా ఒక పరిమితం చేయాలనే కాని ఏదో ఆస్తులను మార్చిడి చేస్తున్నామనే విషయంగా కాకుండా ఏదో ఒకరకమైనటువంటి ఆస్తులున్నటువంటి వర్గానికి మాత్రమే నష్టం వచ్చేటటువంటి విధానంగాని మరొక వర్గానికి ఏ పరిమితులు లేకుండా

ఉండేటటువంటి విధంగా మనం సోషలిస్టు సమాజాన్ని స్థాపించలేమని సోషలిస్టు సమాజమే మన లక్ష్యం అయితే తప్పకుండా మొత్తం ఆస్థికి పరిమితం విధించే చట్టాన్ని అటువంటి చట్టాలను తీసుకొని వచ్చేప్రయత్నం చేయాలికాని ఏదో ఒక రకమైనటువంటి ఆస్థిని మాత్రమే పరిమితం చేసినంతమాత్రన సంఘంలో ఉన్నటువంటి వ్యత్యాసాలను తొలగించలేమని నేను ప్రభుత్వం వారికి మనవి చేస్తున్నాను. ఈ విధంగా కావాలన్నట్లైతే ఈ రోజున జీతాలు తీసుకొనే ఉద్యోగస్తులను కనుక మనం దృష్టిలోకి తీసుకొన్నట్లైతే పల్లెటూరులో ఉండేటటువంటి రైతుకు మాత్రం రు. 3,600 లను వచ్చేటటువంటి ఆస్థులను పరిమితంచేసి ఇక్కడ ఉండేటటువంటి ఉద్యోగస్థులకే కానివ్వండి, బ్యాంకర్లకే కానివ్వండి, బయటనుంచి వచ్చిన కేపిటలిస్టులకు ఎవరికీ అయినప్పటికిూడా పరిమితం లేనటువంటి విధానంగా మనం వారి ఆస్థులను తీసుకొనేటటువంటి అవకాశాలను కల్పిస్తున్నాము అనేటటువంటిది కూడా ప్రభుత్వం గమనించాలని కొరుతున్నాను. ఈ రోజువ ఒక్క పల్లెటూరులో ఉన్నటువంటి వారిని మాత్రమే మనం వేరు చేసినట్లుగా వారి అభిప్రాయం కనిపిస్తూ ఉన్నదని, వారి పిల్లలను చదివించుకో లేని పరిస్థితులలో వారిపైన ఈ పరిమితులను తెచ్చి పెడుతున్నామనేటటువంటి దృష్టి వారికి కలిగిస్తున్నా మని నేను ప్రభుత్వానికి తెలియచేయక తప్పదు. ఈ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పరిపాలనా వ్యవస్థలో కూడా చాలా మార్పులు తెచ్చిపెట్టామని ఈ బడ్జెట్ స్పీచ్‌లో చెప్పడం జరిగింది. కాని నిజం ఏమంటే ఈ రోజున నిజమైన నిర్ణయాలు తీసుకొనే అధికారం అలాగే అమలు జరిపే విషయంలో అధికారం వీటిని ఎక్కువగా వికేంద్రీకరించాలని, నిర్వహించగల పనులనుబట్టి ఆర్థికమైన అదుపు ఉండాలని, సాంకేతిక సిబ్బందిని సరిగా వినియోగించుకోవాలని, సామాన్య ప్రజలపట్ల ఎక్కువ సానుభూతి, గ్రహింపు ఉండాలని దీనికి అనుగుణంగా ఈరోజున మనం పరిపాలనా వ్యవస్థను మార్పుచేయడం జరిగింది. కాని నిజంమాత్రం ఇంచుకు విరుద్ధమని చెప్పక తప్పదు. ఈరోజున మనం అధికార వికేంద్రీకరణను కోరుతూ, స్థానిక స్వపరిపాలన కోరుతూ మనం జిల్లాలలో ప్రవేశపెట్టిన పరిపాలన మాత్రం పూర్తిగా అధికారాన్ని కేంద్రీకరించామని అక్కడ స్థానిక స్వపరిపాలన ఏమిలేదనేటటువంటి విషయం చెప్పక తప్పదు.

ఈ రోజున అధికార వికేంద్రీకరణ అంటూ ఎమిలేవని చెప్పాలి. ఇపుడు కలెక్టర్లను మనం చూసినట్లయితే వారు రాష్ట్రంలో ఏ ఒక మంత్రికి లేనటువంటి అధికారాన్ని జిల్లాలలో కలిగి ఉన్నారని చెప్పక తప్పదు. మంత్రులకు మాత్రం వారిశాఖల పైననే అధికారం ఉంటుంది కాని కలెక్టర్లకు మాత్రం వారి జిల్లాకు సంబంధించినంత వరకు అన్ని శాఖలపైన అధికారం ఉంది. అక్కడ యీవేళ జరుగుతున్న పని ఏమిటంటే ప్రజాప్రతినిధులతో స్థానిక పరిపాలన ఏర్పరుద్దామనే దృష్టితో జిల్లాలలో కూడా ప్రజా ప్రతినిధులకు అధికారాన్ని అప్పగించడం మారుగా అధికారాన్ని వికేంద్రీకరణచేసి కేంద్రం నుంచి ఏదో ఒక రూపేణా అక్కడ జిల్లాలకు అధికారాలను దఖలుపరుద్దామనేటటువంటి ప్రయత్నంలో ఉన్నారు. ఈరోజున జరుగుతున్నటువంటి విషయం ఏమిటంటే ప్రజలకు గాని, ప్రజా ప్రతినిధులకుగాని ఏ నిర్ణయాలు తీసుకునేటటువంటి అవకాశంలేకుండా కలెక్టర్లకు మాత్రమే అధికారాలను, అవకాశాలను యివ్వడం జరిగింది. ప్రజా ప్రతినిధు

లను మాత్రం పూర్తిగా విస్మరించడం జరిగిందని మాత్రం చెప్పక తప్పదు. అంతే కాకుండా ఏ విషయం అయినా వారికి తెలిసినా తెలియకపోయినా ఏవో ఒక రూపంలో ఐ. ఎ. ఎస్. ఫ్యాస్ అయినంతమాత్రాన ఆయన సర్వజ్ఞుడు అనేటటువంటి దృష్టితో ప్రతి డిపార్టుమెంటుపైన ఆయనకు అధికారం యివ్వడం మంచిదికాదు. వ్యవసాయం విషయంలో, పశువుల విషయంలో, ఇంజనీరింగు విషయంలో యీ అన్ని విషయాలలో ఆయనకే తెలుసునని ఆయనతోటి సబార్డినేట్స్ అందరిపైన నిర్ణయాలు తీసుకొనే అధికారంతోటి టెక్నికల్ ఎక్స్‌పర్ట్సుకు కాకుండా ఒక కలెక్టర్‌గారికే యివ్వడం విషయంలో మనం కావాలని కోరుకున్న సాంకేతిక సిబ్బందిని సరిగా వినియోగించుకోవాలని చెప్పడానికి మారుగా దానికి వ్యతిరేకంగా జరుగుతోందని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను. ఈరోజున మనం కావాలని కోరుకున్న ప్రతిదానిని విరుద్ధంగా అక్కడ చేస్తూవుంటే మనం అనుకున్న పరిపాలనావ్యవస్థను సంస్కరించబోతున్నామని చెప్పడం, దానిని ఏర్పరిచేమని చెప్పడం సరికాదని అందువల్ల దీనిని శ్రద్ధగా పరిశీలించాలని కోరుతున్నాను. దానిని సరిదిద్దాలని కోరుకుంటున్నాను. డైరెక్షన్ సెన్స్ విషయం యిక్కడ మనవిచేయక తప్పదు. డైరెక్షన్ సెన్స్ వసూలులో కొన్ని లోపాలు ఉండడంవల్ల కాని, కష్టాలు, యిబ్బందులవల్ల కానీయండి అది సరిగా జరగకపోయినందువల్ల యీ సంవత్సరంకాని. వచ్చే సంవత్సరంకాని డైరెక్షన్ పనులను పూర్తిచేసేఅవకాసంలేకుండాపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వంవారికి నేను మనవిచేసేది మనం చేపట్టినటువంటి ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని మధ్యలో విడిచిపెట్టడం విజ్ఞత అనిపించుకోదని, అవసరమైతే ఏదో విధంగా నిధులు కేటాయించాలని పనులు పూర్తిచేసే ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక ధరలు విషయం గమనించినట్లయితే యీ ధాన్యం ధరలు పూర్తిగా పెరిగినాయి ఈ విషయం అందరికీ తెలిసినదే. ఆ విషయంలో అనేకసార్లు చెప్పడంకూడా జరిగింది. దానికి కావలసినటువంటి చౌక డిపోలు ఏర్పాటుచేసి అందరికీ అందుబాటులో ఉండేట్లుగా యీ ధాన్యం ధరలను కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. విడుదలచేసిన బియ్యం చాలవు. కావలసిన బియ్యం విడుదలచేసి ధరలు అదుపులో పెట్టాలని ప్రభుత్వాన్ని నేను కోరుకుంటున్నాను.

శ్రీ బి రత్నసభాపతి:—అధ్యక్ష మరి ఆర్థిక మంత్రిగారి ఉపన్యాసము చదివిన తరువాత ప్రాముఖ్యంగా రెండు విషయాలు కనిపించాయి. ఒకటి యీ శాసనసభాకాలం 5 సంవత్సరాలలో అంత్యదశకు వచ్చినాము. అందువల్ల యీ స్పీచ్ వ్యాలిడిక్టరీ స్పీచ్‌గా తీసుకోవాలి. ఎందుకంటే యిదివరకు వారు సమర్పించిన స్పీచ్‌లో కాని గతంలో లేక మొన్న మొన్ననే మాట్లాడినపుడుగాని ఆ స్పీచ్‌కి యీ స్పీచ్‌కి తేడా ఉంది. ఇదివరకుచేసిన స్పీచ్‌లో ప్రభుత్వ కార్యకలాపాలు రివ్యూచేస్తూ నోట్ యిచ్చేవారు. ఈ స్పీచ్ అట్లా లేదు. అందువల్ల ముఖ్యంగా ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని మానిఫెస్టో తయారుచేసారా అని అర్థంచేసుకోవలసి వస్తోంది. రెండవది ఇదివరకు బడ్జెట్ స్పీచ్‌లో లాగాకాక యీ స్పీచ్‌లో ప్రత్యేకంగా ఉన్న భాష, శైలి, వేరుగా ఉంది. కాకపోతే దేశంలో ఉన్నటువంటి ఆర్థికవ్యవస్థకు వాస్తవిక పరిస్థితికి మరి యిందులో తెలియచేసినటువంటి దానికి సరిగా ఉందా అనేదే యిక్కడ ప్రశ్న. వారు తెలియజేసిన విషయం ఏమిటంటే

Basically, the efforts of the Government have been directed towards the achievement of a rapid rate of growth in which

primacy of importance is accorded to those sections of the society which are farthest removed from the national minimum relating to basic needs," వారు యింతవరకు చేసినటువంటి కార్యక్రమాన్ని అంతా కూడా ఆర్థికాభివృద్ధి చేకూర్చడానికి సమకూర్చడానికి, యీ ఆబ్జెక్టివ్ ఆశయాన్ని నెరవేర్చడానికి చేసినామని చెప్పారు. "In an unequal society like ours, any socialist programme of action has necessarily to be based on the identification of the less developed sections of society, under-developed areas and the need for corresponding structural changes in the existing institutional frame-work." మరొకపేజీలో మరీ విచిత్రమైన సంభాషణ చేసారు. కొత్తకొత్త పదజాలము ఉపయోగించారు. మంత్రిగారు ఉపన్యాసము యిచ్చినపుడు యీ విషయాన్ని గురించి అర్థంచెబితే బాగుంటుంది. చాలా సంతోషిస్తాము. "I should also refer in this connection, to a package of schemes which have been taken up for implementation since last year, representing a new thinking and a new beginning in securing growth with social justice." ఈ ఉపన్యాసము అంతా చదివితే నాకు పైనాన్స్ మినిస్టర్‌గారు బడ్జెట్ స్పీచ్ చదువుతున్నారా లేకపోతే అకాడమిక్‌గా ఒక పుస్తకం చదువుతున్నారా అనే అనుమానం, సందేహం వస్తుంది. ఎందుకంటే వారు రెప్యూచేస్తూ ఒక కొత్తపద్ధతిలో ప్రోజెక్టు చేస్తున్నారు. సంఘంలో ఆర్థికపరిస్థితులలో వ్యత్యాసాలు ఉన్నాయి. ఆ వ్యత్యాసాలను తొలగించాలన్న నగ్నసత్యాన్నివారు ఒప్పుకున్నారు. ఆ వ్యత్యాసాలు ఏమిటోమాత్రం చెప్పి ఉండలేదు. ఆ వ్యత్యాసాలు ఏమిటో చెప్పి ఉంటే వాటిలోని తీవ్రత ఆ సంఘంలో మనం చేయవలసి ఉన్న కార్యక్రమాలు ఏమిటో తెలిసి ఉండేది. బాధలుపడే ప్రజలను మోసము చేయడానికి తీసుకు వచ్చిన ఎలక్షన్ మానిఫెస్టోలాగ యిది ఉంది. మన సంఘంలో వున్న ఆర్థికవ్యవస్థను పరిశీలన చేయడానికి ప్రయత్నం చేయలేదు. 23 సంవత్సరాలనుంచి ఆర్థికవ్యవస్థలో యీ పధకాల వ్యవహారం జరుగుతోంది. కొన్నివేలకోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాము. ఇటువంటి పరిస్థితులలో యీ గ్రోత్, యీ సోషల్ జెస్టీస్ ఎంతవరకు సాధ్యము అన్నది చూడవలసి వున్నది. గొప్పగొప్పవారు చెప్పిన విషయాలు మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. 1962 సంవత్సరంలో పార్లమెంటులో బ్రహ్మాండమైన చర్చ జరిగింది. ఆరోజు డాక్టర్ లోహియాగారు చర్చను ప్రారంభించారు. అందులో వారు చెప్పింది ఏమిటంటే "I want to sink this in the national consciousness, that 27 crores of people of India have to live on three annas per day." నెహ్రూగారు పార్లమెంటులో ప్రైమ్ మినిస్టర్‌గా ఉన్నారు. ఆరోజు బ్రహ్మాండమైన డిస్కషన్ జరిగింది. ఆరోజు నెహ్రూగారు, ప్లానింగ్ మినిష్టరు నందాగారు యీ స్టేట్‌మెంట్ రిప్యూస్ చేసారు. నందాగారు తరువాత యీ స్టేట్‌మెంట్ చేసారు. "The figure of three annas per head per day given by Dr. Lohia is not even 3 or 5% of the population of 2.2 crores of people. 60% of population to which Dr. Lohia referred to have an estimated over-all per-capita expenditure of 7.5 annas per day" ఇదీ వారు చెప్పింది. కాని ఆరోజుకు యీ రోజుకీ కూడా యీ ఆర్థికవ్యత్యాసాలు సంఘంలో అట్లానే ఉన్నాయి. శ్రీ నందాగారు ఒక అణా ఎక్కువో తక్కువో ఉంది అన్నారు. ఈ స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత నెహ్రూగారు దీనిపైన ఒక కమిటీ

వేసారు. ఒక కమిషన్ వేసారు. మహాల్‌నబీస్ కమిషన్ వేసారు. పెద్ద పెద్ద ఆర్థిక పే త్తలను, మేధావులను చర్చచేయమన్నారు. రివ్యూ చేయమన్నారు. ఆ రిపోర్టుకూడావచ్చింది. అందులో వాళ్ళు చెప్పింది ఏమిటంటే. On the basis of the above information it appears that in I960-61, 10% of the population of rural India that is about 35 million persons have to subsist on less than 30 Paise per day and for about 80% of the rural population that is about 280 persons, the total consumption expenditure per head was below Rs. 27.96 or less than a rupee per day. It is only at the extreme that the upper limit value exceeded 390 per person, which might be regarded as a level of affluence in Indian conditions. ఇదీ వారు చెప్పినటువంటి సత్యమైన విషయం. అందువల్ల యీరోజు కూడా ఆర్థికవ్యవస్థలో ఉన్న హెచ్చు తగ్గులు పెరిగిపోతున్నాయి తప్ప తగ్గడం లేదు. మొట్టమొదట డా. లోహియా చెప్పి నటువంటి విషయమే మహలోనబీస్ ఎక్స్‌పర్ట్ కమిటి కూడా కన్‌ఫరం చేసింది. అయితే, అధ్యక్షు, రేట్ ఆఫ్ గ్రోత్ గురించి చెప్పారు. మరి ఇంతకాలము నుంచి అనేక కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆర్థిక వ్యవస్థ పెంపొందించుతూ ఉన్నాము అనేటటువంటి వ్యవహారముకూడా ఉన్నది. అదికూడా చూడవలసిన అవసరం ఉన్నది. మరి మన దేశములో ఈ ఆర్థిక వ్యవస్థలో ఉన్నటువంటి హెచ్చుతగ్గులను విచారించడానికి శాంపుల్ సర్వేసు చేస్తున్నాము. ఇప్పుడు చదివినటువంటి రిపోర్టు అన్నీకూడా, 16 శాంపుల్ సర్వేస్ చేసిన తరువాత వచ్చినటువంటి కంక్లూషన్సు మనకమిటీవారు తెలియజేశారు. ఆ తరువాత ఈమహాలానబీ కమిటీ చేసిన రిపోర్టు తరువాత నేషనల్ శాంపుల్ సర్వేస్ జరిగినాయి. ఆ తరువాత ఏవిధంగా ఉన్నాయనేది కూడా మనము తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. ఇది యాన్యుయల్ స్వరాజ్‌లో పబ్లిష్‌చేశారు. ఆ ఆర్టికల్ కేవలం 22వ నేషనల్ శాంపుల్ సర్వే వాళ్ళు చేసినటివంటి ఫైండింగ్సును ఆధారముచేసుకొని ఈవిధంగా తెలియజేశారు:—

More shocking still are the conclusions recently published in the 22nd round of the National Sample Survey. This official document reveals that the per capita expenditure of the Indian masses, whether rural or urban, has not experienced any improvement over the last twelve years ending 1963.

In 1967 68 per cent of the rural masses were in the lowest category of the absolutely poor with an average per capita consumption per month of Rs. 40 or Rs. 1-53 per day. ఈవిధంగా 1960-61 లో చేసినటువంటి శాంపుల్ సర్వే రిపోర్టుకు తరువాత 1967-68 లో చేసినటువంటి శాంపుల్ సర్వేకు ఉన్నటువంటి తేడా చూడండి. 60-61 లో ఏమో 52 పర్సెంటు ఆఫ్ ది పాపులేషన్ వాజ్ అండర్ ది క్యాటగిరి ఆఫ్ పూర్, మళ్ళీ 67-68 సంవత్సరము వచ్చేటప్పటికి మన క్యాటగిరి ఆఫ్ పూర్ పర్సెంటేజ్ 52 నుంచి 70 పెర్సెంటుకు పెరిగింది. ఇది తమరు చేసినటువంటి ఘన కార్యమని మనవిచేస్తున్నాను. ఆ తరువాత మరొకవిషయము. మొన్న ఎలక్షన్సు జరిగే ముందు కొంతమంది మేధావులు పార్లమెంటు మెంబర్సు వీరందరు కూడ దేశములో ఉన్నటువంటి ఆర్థిక వ్యవస్థను అంతా పరిశీలన చేసి ఒక రిపోర్టు ఇచ్చారు. అందులో ఒక పారగ్రాఫ్ మాత్రము వదివి వినిపిస్తాను.

The economy is in shamples. Though the country has every potential of being prosperous, its rate of growth in per capital real income terms is one of the lowest in the world.

This is the result of the Second and Third Five Year Plans. Surely with this record of the complete failure of socialism in India we do not have to jump on to this sinking ship just when it is about to go down under the water.

మనము సాధించినటువంటి గ్రోత్‌ను గురించి చెప్పుతున్నాను. Growth with social justice. Its rate of growth of per capita is one of the lowest in the world. Even the neighbouring countries enjoy a higher per capita income, and better living standards than India. Singapore's per capita income is ten times that of India, Japan's twenty times and Australia's thirty-three times. While India's per capita income rose during the last ten years by 4 per cent, Japan's rose by 210 per cent, Australia's by 87 per cent and Singapore's in only five years, by 50 per cent. In real terms, the per capita income today is less than what was in the thirties under British Rule.

Twenty five years of rule has made India one of the poorest countries of the world. The unemployed, partially unemployed and seasonally unemployed run into the staggering figure of more than 150 million persons. In the last few decades, prices have risen by more than 10 times and the inflationary spiral still goes on unchecked. Additional taxation to the tune of over Rs 25,000 crores has been imposed in these years on an impoverished people. The foreign indebtedness of the country recklessly expanding to Rs. 7000 crores has mortgaged the future generations of the country till well high into several decades of the next century.

అధ్యక్ష, ఇది మనకు ఉన్నటువంటి ఆర్థిక వ్యవస్థ. దీనిని దృష్టిలో పెట్టుకొని, దీనిని బ్యాక్ గ్రౌండుగా పెట్టుకొని మన ఆర్థికశాఖ మంత్రిగారు ఉపన్యాసము చేశారు. ఇందులో కొత్తకొత్త పదాలు ఉపయోగించారు, మనకు అర్థంకానటువంటి, నత్యదూరమైనటువంటి పదాలు ఉపయోగించారు. కనుక ఇది కేవలం ఎలెక్షన్‌ను దృష్టిలో పెట్టుకొని, వోట్లకోసం, ప్రజలను మోసగించడానికి ఈవిధమైన అర్థంలేనటువంటి మాటలు, పదాలు ఉపయోగిస్తున్నారని మీకు చెప్పుతున్నాను. ఆ తరువాత ఇందులో ఒక పెద్దచాప్టర్ ఉన్నది ఇండస్ట్రీస్‌పైన. మరి 48 సంవత్సరంలో మొట్టమొదటిగా ఇండస్ట్రీసు ఎట్లాగు ఉండాలి, వాటి విషయంలో మన విధానము ఏ ప్రిన్సిపుల్స్‌పైన ఏ ఫ్యాక్టర్స్‌పైన ఆధారపడి ఉండాలి అని పార్లమెంటులో ఒకచర్చజరిగి, జవహర్లాల్ నెహ్రూగారు ప్రైం మినిస్టరుగా ఉన్నప్పుడు ఒక తీర్మానం చేశారు. 56 సంవత్సరం వచ్చేసరికి ఆతీర్మానం మారి దానిపైన అమెండ్‌మెంట్సు జరిగి మరొక తీర్మానము 56 లో వచ్చింది. ఆ తీర్మానం మీద ఆధారపడే ఇంతవరకు జరుగుతూ ఉన్నది. కాని ఆతీర్మానం మనుకు ఆంధ్రప్రదేశ్‌లో అమలుజరగలేదని ఇదివరకే అసెంబ్లీలో మనవిచేసుకొన్నాను. కనుక ఆతీర్మానంలోకి నేను మరలపోవడంలేదు. కాకపోతె ఈరోజు నేను అడుగుతున్నాను. మళ్ళీ ఎలెక్షన్సు వస్తున్నాయి. మళ్ళీ 5 సంవత్సరాలకు కావలసినటువంటి కాంపోయేటటువంటి కార్యక్రమము

మనము చేసుకొంటున్నాము. అటువంటి పరిస్థితులలో ఇండస్ట్రీస్ను మన ఎకానమిక్ డెవలప్మెంటులో ఆర్థిక విధానము పెంపుదలతో ముఖ్యమైన స్థానం ఏర్పరచుకొన్నది కనుక మీరు మీయొక్క విధానము ఏమిటని చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈరోజు ఉన్న అనెంప్లాయిమెంటును సాల్వ్ చేయడానికి మీరు ఇండస్ట్రీస్ను పెడుతున్నారా, లేక పోతే మన సంపదను ఆధారం చేసుకొని ఆ ప్రిన్సిపుల్స్ పైన ఇండస్ట్రీస్ను పెడుతున్నారా లేకపోతే ఈరోజు వ్యవసాయ రంగములో రూరక్ ఏరియాస్లో ఉన్న ఆర్థిక పరిస్థితిని పెంపొందించడానికి, వాళ్ళ పర్చేసింగ్ కెపాసిటీని పెంపొందించడానికి ఇండస్ట్రీస్ను పెడుతున్నారా అనేటటువంటి ఈ మూడు ఫ్యాక్టర్సును కూడా దృష్టిలో పెట్టుకొని ఇదమిద్దమైన ఒక పాలసీని ఏర్పరుచుకోవలసిన అవసరం ఉన్నది. కాని ఈ స్పీచ్ మీ ఎలెక్షన్ మ్యానిపెస్టోగా, దానికి సంబంధించిన ఇండికేషన్ లేకపోవడం చాలా శోచనీయము. మరి పబ్లిక్ సెక్టారులో ఇండస్ట్రీస్ను ఉన్నాయి. మొన్న 3, 4 ఇండస్ట్రీస్ను గురించి మన చేబిల్ మీద పెట్టారు—హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్సు ఫాక్టరీఉన్నది, సిర్పూర్ గ్లాస్ ఫ్యాక్టరీ, ఇట్లాంటివి ఉన్నాయి. ఏ ఇండస్ట్రీస్ను పెట్టినప్పటికి గాని మనకు నష్టము వస్తూఉన్నది. ఇంతవరకు, ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది మొదలుకొని ఈరోజుకు గవర్న్మెంటు పెట్టిన ఏ ఫ్యాక్టరీ చూచినప్పటికి కూడ నష్టము వస్తున్నది. లాభము రాపడంలేదు కనుక ఈ లాసను ఇట్లాగె కంటిన్యూ చేయడంలో ప్రభుత్వమయొక్క ఉద్దేశము ఏమిటని అడుగుతున్నాను. ఏ ఆశయాన్ని సాధించడానికి ప్రభుత్వరంగములో ఉన్నటువంటి పరిశ్రమలను నష్టముతోనే కంటిన్యూ చేస్తున్నారు? ఏమి, ఈపరిశ్రమలలో లాభము వచ్చేటట్లు చేయడానికి వీలులేదా? లేనటువంటి పరిస్థితులు ఉన్నప్పుడు, ఎవరైనా ప్రయివేటు రంగములోనుంచి ఎఫిషియంట్ పీపుల్, కాంపిటెంట్ పీపుల్ ముందుకు వచ్చి మేము ఈపరిశ్రమలను తీసుకొని మీకు కంతుల ప్రకారంగా మీ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ తీర్చుకొని వాటిని ఎఫిషియంట్గా రన్ చేయగలుగుతాము అని ఉన్నప్పుడు, వారికి ఎందుకు ఇవి ఇవ్వకూడదని? లేకపోయినట్లయితే వీటివల్ల గొప్ప నష్టము జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈరోజు ఇండస్ట్రీస్లో చాలా త్వరితంగా ముందుకు పోవాలని అనుకొన్నప్పుడు ఇండస్ట్రీస్లో లాభము తీసుకురాకుండాఉంటే, దానియొక్క డీమారలైజింగ్ఎఫెక్ట్ ప్రయివేటు రంగములోకూడ పడుతుంది. మొత్తము ఇండస్ట్రీస్ను యొక్క పాలసీకే దెబ్బ తగులుతుంది. తరువాత మరొక విషయము. స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ వాళ్లరిపోర్టు నిన్న చేబిల్ మీద పెట్టారు. వాళ్లపైనాన్సింగు ప్యాటరన్, వాళ్లలోనింగు ప్యాటరన్ చూస్తే, గవర్నమెంటు పాలసీ ఒక రకంగా ఉంటే, ఇక్కడ జరుగుతున్నటువంటి వ్యవహారము మరొకరకంగా, దానికి వ్యతిరేకంగా ఉన్నది? ఇదేమిటి అని ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ను రీజినల్గా విభజించినాము. కోస్టల్ ఏరియాస్, రాయలసీమ అండ్ తెలంగాణా అని. తెలంగాణాకు, రాయలసీమకు, కోస్టల్ ఏరియాకు ఈ ఈ పద్ధతి పైన మనము ఈ పైనాన్షియల్ అసిస్టెన్సు ఇవ్వాలని, డెవలప్మెంటల్ యాక్టివిటీ అంతాకూడా రెగ్యులేట్ చేయాలని చేసుకొన్నాము. ఆ పద్ధతిప్రకారంగా తెలంగాణాకు 5 పార్టు, రాయలసీమకు 3 పార్టు, కోస్టల్ ఏరియాకు 2 పార్టు ఇవ్వాలని అన్నారు. కాని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్సింగ్ కార్పొరేషన్ వాళ్లు ఇచ్చేటటువంటి లోన్సు అగ్రిగేట్ అంతా కూడ ఏ పద్ధతిలో పోతున్నదో తమరు చూడండని మనవిచేస్తున్నాము.

కోస్టల్ జిల్లాలలో గత సం. జరిగిన లోనింగ్ పేట్రన్ చూస్తే—ఆజిల్లాలలో 316 యూనిట్స్ స్టార్ట్ చేశారు. వాటికి లోన్స్ 593 లక్షలు ఇచ్చారు. అంటే మొత్తం పైన 37 పర్సెంట్ కోస్తాజిల్లాలకు ఇచ్చారు. రాయలసీమలో 182 ఇండస్ట్రీస్ లోన్‌కు అప్లికేషన్‌పెట్టుకొంటే 287 లక్షలు అంటే 17 పర్సెంట్ ఇచ్చారు. తెలంగాణాలో 305 యూనిట్స్‌ఉంటే వాటికి 747 లక్షలు అప్పు—అంటే 46 పర్సెంట్ ఇచ్చారు. గవర్నమెంట్ ఫిక్స్ చేసిన దానికంటె, గవర్నమెంట్ నిర్ణయించిన పాలసీకంటె చాలాతక్కువ లోన్స్ రాయలసీమకు వచ్చాయి. మీరు చేసే పాలసీకి, ఇక్కడ జరిగే విధానానికి చాలా విరుద్ధంగా ఉంది. అందులోఉన్న పరమరహస్యం ఏమిటని అడుగుతున్నాను. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ గురించి కొంత వ్రాశారు. అది మనదేశంలో ఉన్నటువంటి మొత్తం ఎకనమిక్ యీవిల్స్, ఎకనమిక్ ఇల్స్‌కు రూరల్ ఏరియాలో ఉన్నటువంటి బాధలకు పెనేషియా అన్నారు. సమగ్రమైనటువంటి ఇంటగ్రేటెడ్ సొల్యూషన్ ఫర్ ఆల్ ఎకనమిక్ ఇల్స్ పోగొట్టుతుంది అన్న ఉద్దేశ్యంతో ఆగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్ దేశం మొత్తంమీద స్టార్ట్ చేశారు? This scheme as it is offered today is doomed to fail land the people into trouble. మనదేశానికి 200 ట్రాక్టర్స్ తీసుకు వచ్చారు. అవి తూర్పు జర్మనీ నుంచి తీసుకువచ్చారు. రైతు తన ఆర్థికశక్తినంతా ఉపయోగించి, 17, 18 వేలు ఖర్చుపెట్టి ఏదో బాగుపడదామనే ఉద్దేశ్యంతో ట్రాక్టర్‌తీసుకు వస్తే—యీరోజు ఆ ట్రాక్టర్ గతి ఏమిటని అడుగుతున్నాను. ఆ ట్రాక్టర్స్ కొన్న గతి రైతుల గతి ఏమిటని అడుగుతున్నాను. దీనిలో ఒక బోల్డ్‌యాటిట్యూడ్ చేసుకోవాలి. గవర్నమెంటు ఒక విధమైన ట్రాక్టర్స్‌ను రైతులకు చూపించి బిగినింగ్‌లో పెస్ట్‌అయిన తరువాత ఇంకో ట్రాక్టర్‌ను మనకు సప్లయి చేసిన వ్యవహారం మనకు ఎస్టాబ్లిష్‌అయింది. మనం తూర్పు జర్మనీగవర్నమెంట్‌కు ఖచ్చితంగా తెలియజేసి యీ ట్రాక్టర్స్‌ను విత్ డ్రాచేసి రైతులకు వేరే ట్రాక్టర్స్ సప్లయి చేయుటం యీ ప్రభుత్వం విద్యుక్తధర్మం : మోరల్ అండ్ ఎకనమిక్ డ్యూటీ మన ప్రభుత్వంపైనఉంది. స్మాల్‌ఫార్మర్స్ ఏజన్సీ అన్నారు. దానిని గురించి చాలా సబ్జిక్టీ జరిగింది. దీనికి మాస్టర్ ప్లాన్ చేసినామని చెప్పుకొంటున్నారు. కాని ఇక్కడ అసెంబ్లీలో, జిల్లాపరిషత్‌లలో, సమితులలోగాని దానినిగురించి తెలియచెప్పటంగాని, చర్చించటంగాని జరగలేదు. ఒక్కొక్కజిల్లాకు కోటి రు. లు ఇస్తున్నామని ధానివల్ల బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతున్నదని అంటున్నారు గాని దానివివరాలు ఇంతవరకు తెలియలేదు. ఒక సంవత్సరంనుంచి ప్రచారంతప్ప, యీ కోటి రు. లు ఎక్కడ ఖర్చుపెడుతున్నారో, ఎవరికి ఉపయోగపడుతున్నదో ఇంత వరకు తెలియజేయలేదు. మొన్న మా జిల్లాపరిషత్‌లో కొద్దిగా డిస్కషన్ జరిగింది. దీనిలో వచ్చిన సబ్సిడీలు లోన్స్ అన్నీగ్రామాలలో ఉన్నటువంటి కోపరేటివ్ సొసైటీల ద్వారా పంపకం జరుగుతుంది అని మాకుతెలియజేశారు. ఇదివరకు కోపరేటివ్‌సంస్థలను యీ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజన్సీగా పెట్టినందువల్ల ప్రజలడబ్బు ఏవిధంగా సుర్వినియోగం జరుగుతున్నదో ఏవిధంగా అదృశ్యమైపోయిందో, ఏవిధంగా కొంతమంది పెద్దల పాకెట్స్‌లోకి పోయిందో అదేవిధంగా తిరిగి జరగటానికి ఉద్దేశ్యపడి యీ విధంగా కయారుచేశారా అనేభావం మాకు రాకతప్పదు. 'ఈ కోటి రు. లు ఏ కొద్దిమందికో ఉపయోగపడటానికి ప్రయత్నిస్తున్నారు. అధికారదుర్వినియోగం ఏవిధంగా జరుగుతున్నదో స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ ఇక్కడ చాలాసార్లు తీసుకువచ్చాము. ఎన్ని కోట్ల రు. లు

ఎంతమంది ఏవిధంగా బతికించారో చెప్పాము. పోయిన సమావేశంలో చాలా ఘాటుగా వెల్‌ఫేర్ అసోసియేషన్ వ్యవహారం తెలియజేశాము. ఆ వెల్‌ఫేర్ అసోసియేషన్ వడిపే పెద్దమనుషుల గుణగణాలను గురించి మేము ప్రశ్నించి నపుడు మంత్రిగారు వారి గుణగణాలకంటె కూడా అక్కడఉన్న పెద్దమనిషి గుణగణాలు చాలా మంచివి అని చెప్పారు. ఆ విధంగా చెప్పబడిన పెద్దమనుషులు యీనాడు కోర్టులో ఉన్నారు. కొన్నిమాసాలు జైలులోకూడా ఉంటూవచ్చారు. వారి గుణగణాలను గవర్నమెంట్ గుర్తించి వారు ఉండవలసిన అర్హత ఉన్నటువంటి స్థలంలో పెట్టారు. వారు ఉండవలసిన స్థానంలో ఉంచబడ్డారు. వారంతా అక్కడ ఉండగా ఇక్కడ ఉన్న పెద్దమనుషులు ఇక్కడే ఉన్నారు. వీరికంటె మంచి గుణగణాలు ఉన్నవారు మంచి స్థలంలో ఉన్నారు. వీరు వారిని ప్రోత్సాహంచేసి యీ వెల్‌ఫేర్ అసోసియేషన్‌ను ఏ దారి పట్టించారో మనకు తెలుసు. అటువంటి పెద్దమనుషులు ఇక్కడ ఉండటం అన్నది జరుగుతున్నది ఇటువంటి ప్రభుత్వముమొక్క ధృక్పథము, మైఖరి దేశంలో సంఘంలో ఎటువంటి పరిస్థితికి దారితీస్తుందో మీరులలోచించాలి. కొంతమంది పెద్దలు చెప్పిన మాట తమకు జ్ఞాపకం చేస్తున్నాను. ఈ ఆఖరురోజుల్లోఅయినా మనకు జ్ఞానోదయం బుద్ధిపరిణామం వస్తుందనే ఆశతో వచ్చేరోజుల్లో ప్రభుత్వం ప్రజలకు మేలు చేసేదానికి వీలవుతుందనే ఉద్దేశ్యంతో యీ రెండుమాటలు చెబుతున్నాను. కరప్షన్ అనే పుస్తకం వచ్చింది. దానికి దేశంలో ప్రచారం ఉంది. మొంటారియో ఒక వీక్‌లీ చేసిన పరిశోధన గురించివ్రాస్తూ—"Corruption" by Montirio. The Editor of a national weekly had asked his readers two simple questions to guage the feelings of the people on the eve of the fourteenth Republic Day. The questions were :

What, according to you, are the three main barriers that stand between the vision and the reality? Can you name our saddest leisure?

The answers were shocking, for they echoed the common man's general feeling of cynicism towards authority. One retired judge, now a popular writer, confessed that our saddest failure is the inordinate increase and spread corruption in all spheres of public and private life. This canker is fast destroying our economy and our morale. It is tragic because people now have come to believe that those in authority are themselves corrupt and so do not wish to improve matters though they make a lot of noise to distract attention from this and to meet the rising tide of criticism."

In utter desparation the then Indian National Congress President Mr. D. Sanjivayya, avrily remarked at Indore in 1963 that 'Congressmen who were paupers in 1947 are now millionnaires and multi-millionnaires. They own palatial buildings and factories... ... without have any ostensible sources of such income."

"Sri J. B. Kriplani :—'Political Corruption in India': In history, usually revolutions are the result of corruption and nepotism among rulers and administrators. The French Revolution was caused by widespread corruption in the Government and the October Revolution in Russia was also because of corruption among

the Czarist bureaucracy. In receipt years, the Chiang Kai-Shek Government on the mainland of China fell because of widespread corruption in the administration. Corruption corrodes the moral fibre not only those in Government but also the people It brings about inefficiency in the Government and the people alike. The corruptionists try to by-pass the law by greasing the palms of those in authority.

మనదేశంలో మన సంఘంలో ఉన్నటువంటి పరిస్థితులు ఇంత అధ్వాన్నమైన పరిస్థితికి రావటానికి కారణం మనమే అన్నది గుర్తించుకోవాలి. డా. ఎన్క్రూమా-ఘనాలో 20 సం.లు డిక్టేటర్గా ఉండి స్వానుభవంతో వ్రాసిన సెంటెన్స్ చదువుతాను. "The kingdom of politics has become the main driving force in public life." బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వంవచ్చి 7 సం.లు అయితే గత నాలుగున్నర సంవత్సరాలలో మనకు ఉన్న అనుభవంచూస్తే-ఒకవైపున యాజిటేషన్స్ పెరిగిపోయాయి. ఆంధ్రప్రదేశ్ అంతటా ఒక టెన్షన్ యీ రోజువరకు నిలిపింది. మొట్టమొదట స్టీల్ ప్లాంట్ యాజిటేషన్తో మొదలైంది. 30 మంది ప్రాణాలు ఆహుతి అయినవని, 3 కోట్లు నష్టం అయిందని మన ప్రభుత్వమే అసెంబ్లీలో స్టేటుమెంట్ ఇచ్చింది. డి. ఎన్. రెడ్డి గారికి వీరికి వచ్చిన తగాదావల్ల ఎంతమంది కుర్రవాళ్ళు చనిపోయారో తమకు తెలుసు. బ్రహ్మాండమైన ఉద్యమం ఇక్కడ తెలంగాణా ప్రజలు చేయటంవల్ల దాదాపు 500 మంది చనిపోయినారని మనకు అన్ అఫీషియల్ రిపోర్టు వచ్చాయి. అది కొంతవరకు నిజమేనని హోమ్ మినిస్టర్గారు స్టేటుమెంట్ ఇచ్చారు.

ఇది మేన్ మేడ్. మన ప్రభుత్వ యంత్రాంగంలో సూపర్విజన్లో మన కండ్లారా చేతులారా చేసినటువంటి హత్యాకాండ. దేముడు చేసినటువంటివి కొన్ని ఉన్నాయి. రెండు మూడు సైక్లోన్స్ వచ్చినాయి. దానివల్ల జనం నష్టం అయినారు. రైతులకు కావలసినంత నష్టం జరిగింది. రాయలసీమలో బ్రహ్మాండమైనటువంటి, చరిత్రలో కనివిని ఎరగనంతటి కరువులు వచ్చినాయి. ఈరోజు మరల కరువును ఎదుర్కొంటోన్నాము. ఈ విధంగా దేవుడు, మనిషి యిద్దరు కలిగి ఈ రాష్ట్రానికి ఈగతి పట్టించారు. ఈ గతిలో నుంచి బైట పడడానికి అవకాశం లేదా అని అడుగుతున్నాను. మనం ప్రజలముందుకు పోతున్నాము. అసత్యమైనటువంటి, అబద్ధాలైనటువంటి ఈ బడ్జెట్ స్పీచ్ ఈరోజు ఎలక్షన్ మానిఫెస్టోగా మార్చబోతున్నారు. అటువంటి పరిస్థితులలో మనకు ప్రజలు సరైనటువంటి వర్డిక్టు, సరైనటువంటి తీర్పు యిస్తారని ఆశిస్తున్నాను. దేవుడిని ఒకటే తడవ కోరుకుంటున్నాను. వాళ్ళకు మంచిబుద్ధి పుట్టించి యిప్పటికైనా ఈ కరప్షన్ను అణగద్రొక్కి ప్రజలలో నమ్మకం కలిగించే చర్యలు ఈ ప్రభుత్వం చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

Sri K. Vema Reddy (Kadiri) :—Sir, in supporting the budget, I wish to make some observations touching a few matters.

At the outset, it is my duty to congratulate the Finance Minister for making us heave a sigh of relief that no fresh taxation proposals were included in the budget except tapping a few resources suggested by the Finance Minister to make up the deficit in a fragmented manner.

You know, Sir, the fourth plan is still in the womb of the

Planning Commission and the budget allotment for this year is not very definite in view of the fact that the fourth plan is not finalised despite the fact that the budget presented to the House goes to show that the prosperity of the State is progressing. This very fact, I believe, reflects our faith in the leadership of Smt. Indira Gandhi, our great Leader and the socialist policies propounded by her based on social economic justice pave the way for the liquidation of poverty, removal of social disparities and strengthening the weaker sections of the society who form 70% of the people. Socialism offers a vision of a new order and Smt. Indira Gandhi is a symbol of that new order and the people look upon her as a great saviour to implement the policies for achievement of social justice. In the words of Smt. Indira Gandhi, the victory in the recent mid-term election opens the door for the social aspirations of the people, but the journey is long and the task stupendous. As a matter of fact, Sir, the passage of the Bill amending the provisions of the Constitution including the Fundamental Rights Chapter is a great victory to the people and an assertion of the sovereignty of Parliament contributing to and facilitating the implementation of socialist policies.

When the country is poised for economic advance the Bangla Desh problem is thrust upon us by the West Pakistan Leadership of Military Junta headed by Yahya Khan to jeopardise the economy of this country. This Government under the leadership of Sri Brahmananda Reddy have oriented their policies and programmes for the achievement of social justice, such as assignment of land to the landless poor, housing programmes for the weaker sections, creation of opportunities for the unemployed including the educated unemployed. The Central Government have also undertaken to see that the problem of unemployment among the educated classes is minimised to a great extent.

As regards regional imbalances, Government have taken steps to minimise the regional imbalances in the State, i.e. in Telangana and Rayalaseema. As a matter of fact, Government have undertaken long-range plans to develop Telangana in the matter of education, in the matter of irrigation facilities, in the matter of electricity and other developmental activities. So also is the case of Rayalaseema. The recent constitution of the Rayalaseema Development Board is a step towards the development of Rayalaseema and special attention is being given by the Government for its development. Being the Chairman of the Rayalaseema Development Board I know what is being done in Rayalaseema. However, the Board's powers are limited. It has no power of supervision for the execution of the schemes by the Departmental Heads. It should be armed with more powers to see that the works under the special programme are put through and the Board should be made answerable to the Rayalaseema people in the matter of the development of the region.

Coming to agriculture, the green revolution with its techniques in modern methods of cultivation, hybrid varieties and the application of fertilisers on a large scale, have stepped up

production, and the country is about to reach self-sufficiency. The Indo-French Project in Anantapur has given a fillip to dry farming in the area, and recently it was demonstrated that with a meagre rainfall of 4" or 5", a good crop can be raised. As regards ground-water programme, a new Directorate has been set up by the Government which is very useful for the expansion of the ground-water scheme, specially in the scarcity areas of Rayalaseema and Telengana.

Referring to Irrigation, Rayalaseema has no major projects like Circar Districts. Its projects are few and it is matter of gratification that the Pulivendla Canal Scheme has been taken up, which is a long-cherished desire of the people and for which Rs. 20 Lakhs has been provided. So far as minor irrigation schemes are concerned, Sir, you know they play a vital role in improving the economy of the scarcity areas and allocation of more funds is needed for renovation of tanks, supply channels, deepening the wells etc.

With regard to industries, the pace of progress is not so encouraging as stated in the budget speech The progress is not at all spectacular though since about a decade there has been some progress. Industries, as you know, Sir, generate employment and also contribute to the prosperity of the country. So far as industries are concerned, in Rayalaseema, very few industries are established; most of them are located roundabout Hyderabad and Visakhapatnam and it is for Government to see that more industries are established in Rayalaseema to relieve unemployment and pressure on land. Agriculture is not a paying proposition in Rayalaseema as we have to depend upon rains which always fail. As such industry is the second line of defence so far as Rayalaseema is concerned when rains fail.

Banks, as has already been stated on the floor of the House, have not played as important a role in the extension of credit facilities to the weaker sections, to the artisans and to the small farmers, as we would have liked them to do. Yesterday a meeting was held and the whole matter was discussed at length. There must be a change in their attitude and they must see that credit facilities are provided to the weaker sections. It is for Government to see that more credit facilities are provided to the weaker sections. The welfare of the weaker sections is the welfare of the society as they form the bulk of the population. They have been neglected for decades and the socialist policies of Government must come to the rescue of the weaker sections.

One word about the Telangana problem. I do not want to go into the controversy. I am very glad that a very good climate has been created by the Telangana people for the solution of the problem and we are sure that the efforts of the Prime Minister and the Chief Minister will fructify and that the Telangana problem would be solved without detriment to the interests of the country.

Thank you, Sir.

శ్రీ పి. మధుసూదనరెడ్డి:—అధ్యక్షా, బడ్జెట్‌పై నా అభిప్రాయాలను వెలిబుచ్చే ముందు మన రాష్ట్రంలో ఏర్పడిన క్షామపరిస్థితులను గూర్చి మాట్లాడడం అత్యవసరంగా భావిస్తున్నాను. అధ్యక్షా, నిన్న సాయంత్రం డ్రౌట్ కండిషన్స్‌గూర్చి రెండుగంటలు చర్చ జరిగింది. అందులో నా జిల్లాలోని క్షామపరిస్థితులనుగూర్చి చెప్పడానికి అప్పుడు నాకు అవకాశం లభించలేదు. మా నిజామాబాదు జిల్లాగురించి శ్రీ తిమ్మారెడ్డిగారు అదే రోజు ఉదయం ఒక రిపోర్టు అందజేశారు. అందులో "The rainfall received in June 1971 in all districts is below normal except in Kamareddy and Banswada Taluks....." అని చెప్పారు. ఈ రిపోర్టు చదివినవారికి ఒక అభిప్రాయం కలగడానికి అవకాశమున్నది. అదేమంటే-నిజామాబాద్ డిస్ట్రిక్టులో కామారెడ్డి, బాన్సువడ తాలూకాలలో వర్షాలు బాగా కురిశాయి అనే అభిప్రాయం కలగడానికి అవకాశమున్నది. అధ్యక్షా, నిజానికి, యీరోజున నిజామాబాదు డిస్ట్రిక్టులో ఎక్కువ నష్టపడింది, సర్వనాశనం అయిపోయినది యీ రెండు తాలూకాలేనని నేను మీకు మనవిజేస్తున్నాను. ఎందుకంటే-జూన్ మాసములో అడపాదడపా వర్షాలు పడుతూనే వచ్చాయి. కామారెడ్డి తాలూకాలో మెట్టవ్యవసాయం చాలా ఎక్కువ. అందులోనూ, మొక్కజొన్న సేద్యం దాదాపు ప్రతి రైతు చేస్తాడు అనేది నేను సభవారి దృష్టికి తీసుకువస్తున్నాను. చిన్నరైతు, పెద్దరైతు అనే తారతమ్యంలేకుండా, ఒక హరిజనుడు అయినప్పటికి, ఇంటిచుట్టూవున్న పెరడులో మొక్కజొన్న సేద్యంచేసుకుని నెలా, రెండునెలలకు సరిపడా ఉత్పత్తిచేసుకుంటాడు. అందులోను, అక్కడ 85 పర్సెంట్‌కు చాలా ముఖ్యమైన ఆహారం కామారెడ్డి తాలూకాలో మేయిజ్. వర్షాలు జూన్ మాసంలో పడడంవలన, సమయానికి పైరు చాలా బాగా వచ్చింది మొక్కజొన్నపైరు. పైరు బాగా రావడం రైతులను ఎంతో ఉత్సాహపరచింది. ఆ ఉత్సాహంలో వారు పెర్టిలైజర్ రూపంలోను, యితరత్రా ఎకరానికి మూడు నాలుగువందలవరకు వారు యిన్వెస్ట్ చేశారు. జూన్ మాసం తరువాత, జులై, ఆగష్టు ఆయిపోతున్నది, ఇప్పటివరకూ వర్షాలు లేవు. జూన్‌మాసంలో వర్షాలు కురిశాయి నిజామాబాదు జిల్లాలో అని రిపోర్టు. కాని, అప్పటినుండి, యిప్పటివరకూ వర్షాలు లేవు. కామారెడ్డి తాలూకాలో జూన్‌మాసాం తంవరకూ వర్షాలు పడడంవలన, రైతుల ఎంతో యిన్వెస్ట్ చేశారు. అందువలన, యీ తాలూకాలోని ప్రజలు పూర్తిగా నష్టపడి, సర్వనాశనం అయిపోయి, యీ రోజున ఆకాశం వంక కళ్ళుతెరిచి చూస్తున్నారు. ఈ రిపోర్టులోనే వుంది, అధ్యక్షా, ఇది జూన్ 30 వరకు వచ్చిన రిపోర్టు. అందులోనే యింకొక వారంవరకు వర్షాలు పడని పరిస్థితిలో ఈ మొక్కజొన్నేగాక యితర పంటలు కూడా చేతికివచ్చే అవకాశంలేదని వ్రాశారు. యిది ఆగస్టు అయిదవతేదీ ఇవాళ. కామారెడ్డి తాలూకాలోని రైతులకు ఏమిచేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ముందుముందు ఎట్లా బ్రతకాలనేది ఒక సమస్య అయిపోయింది. తాము తీసుకొచ్చిన అప్పులు ఎట్లా తీర్చాలో తెలియడంలేదు. ఏ ఆధారమూ లేదు. ముఖ్యమంత్రిగారు క్షామనివారణకు రెండు కోట్లు యిచ్చామని డిక్లేర్ చేశారు. అది కూడా రెవిన్యూబోర్డు ఆధీనంలో వుంచారు. అధ్యక్షా, ఒక విషయం మీ దృష్టికి తీసుకువస్తాము. ఇంతకుముందు కూడా-ఫ్లడ్స్ వచ్చినప్పుడు, రెవిన్యూబోర్డు ఆధీనంలోనే డబ్బు వుంచడం జరిగింది. అందులో ఎంత దుర్వినియోగం జరిగిందో ఇంతకుముందు సభ్యులు తెలిపారు. తహసిల్దారు, రెవిన్యూ యినస్పెక్టరు, పట్టేదారు వీరు వున్నారు. డామేజ్ అయితే యాభై మంది వందరూపాయిలవరకు యివ్వమన్నారు. తహసిల్దారుకు స్వయంగా వందరూపాయిలు

యిచ్చే అధికారం యిచ్చారు. అన్నీ ఫాల్స్ అప్లికేషన్సు తీసుకుని డబ్బు దుర్వినియోగం జరుగుతోంది. ఇటువంటి అప్లికేషన్సు కలెక్టర్లకు తహసిల్దారులకు ఇవ్వబడ్డాయి. రివెన్యూ అధికారులకు డబ్బు అప్పగిస్తున్నారు. ఇటువంటి దుర్వినియోగం జరుగకుండా శ్రద్ధ వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. క్షామనివారణకు ఇవ్వబడిన డబ్బు సరియైన వ్యక్తులకు పనులకు ఉపయోగపడేట్లు దీనిని పర్యవేక్షించాలని మనవిచేస్తున్నాను. క్షామ నివారణ కార్యక్రమాల క్రింద రోడ్లు, బిల్డింగులు కట్టాలనే అభిప్రాయం ఉంది. క్షామ నివారణ పని అన్నప్పుడు ఆ ఏరియాలో ప్రతి గ్రామంలోను అందరు రైతులు కూలీలు అనుభవించే అవకాశం ఉండాలి. ఎక్కడో ఒకచోట రోడ్డువేయడమో బిల్డింగుకట్టడమో చేసే కొంతమంది గుత్తదారులు వారి స్వాధీనంలో ఉన్న కొంతమంది పనివారలను తెచ్చి పని చేస్తారు కాని దీనివల్ల ఏ గ్రామంలోను ఏ ప్రాంతంలోను కూలీలకు అవకాశం లభించదు. ఈ డబ్బును రోడ్లకోసం బిల్డింగులకోసం ఖర్చుచేసే బదులు ఆయా గ్రామాలలో చిన్నచిన్న ఇరిగేషను పనులకోసం వినియోగించాలని కోరుతున్నాను. రైతులకు బావులు లోతుచేయడానికి క్రొత్తబావులు త్రవ్వడానికి వ్యవసాయదారులకు వసతి కలిగించే పని కల్పించే విధంగా వుండాలని మనవిచేస్తున్నాను. క్షామపరిస్థితులు ఏర్పడినప్పుడు పైర్ పైర్సిస్ షాప్స్ పెట్టడం ఆచారం. పెడుతూనే వున్నారు. పదివేల టన్నుల బియ్యం విడుదల చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. సంతోషం. తాలూకా హెడ్ క్వార్టర్సులో మాత్రమే పైర్ పైర్సిస్ షాప్స్ పెడుతూంటారు. ఇందులో ఎంతో బ్లాక్ మార్కెట్ జరగడం, అవహరమైనవారికి దొరక్కపోవడం జరుగుతూంటుంది. ఒక్క తాలూకా హెడ్ క్వార్టర్సులో పెట్టి నంతమాత్రంచేత లాభంలేదు. పెద్ద గ్రామాలన్నింటిలోను పెట్టాలని మనవిచేస్తున్నాను. ఇందులో పేద ప్రజలకు బలహీనవర్గాలకు ఎంతో సహాయం చేసామని చెప్పుకున్నారు. ఇందులో చెప్పుకోదగ్గది పదిలక్షల ఎకరాలను పేదలకు పంచామని చెప్పే మాట. గృహ వసతులు కల్పిస్తున్నామని కూడా చెప్పారు. నాది ఒక మనవి. పదిలక్షల ఎకరాలైనా మరెన్ని ఎకరాలైనా ఈ ప్రభుత్వం ఇప్పుడుచేసే వ్యవహారం ఏమీలేదు. బంజెర్లు, బంచెరాయిలని ఏవైతే అనుకుంటున్నారో అవన్నీ 20-25 సంవత్సరాలుగా భూమిలేని ప్రజల స్వాధీనంలో ఉన్నవే. ఈ కార్యక్రమం ఎప్పుడో జరిగింది. ఇప్పుడు క్రొత్తగా భూములు ఇచ్చినామని చెప్పడం అబద్దం. మొదటినుంచి సేద్యంలో ఉన్నవే. ఇప్పుడు పట్టాలు ఇవ్వడం జరిగింది. హరిజనులకు ఇండ్లస్థలాలకై కేటాయించిన డబ్బు నిజంగా హరిజనులకు చెందుతున్నదా అంటే లేదు. ఇండ్లస్థలాలు కొనడానికి తిరిగి భూస్వాములకే వెడుతున్నది. పేరు హరిజనులది, డబ్బు భూస్వాములది. ఈ పద్ధతి మారాలని మనవిచేస్తున్నాను. నిజామాబాదు జిల్లాలోని నిజాంసాగరు తెలంగాణా ప్రాంతంలో పెద్ద ప్రాజెక్టు. దీనికి మార్చినెలలో వోట్ ఆన్ ఎక్కౌంటులో మూడుకోట్లు కేటాయించారు. ఈ బడ్జెటులో ఒక్క పైసకూడా కేటాయించలేదు. ఇది చాలా అన్యాయం. నిజాంబాదు జిల్లాలో ఈ ప్రాజెక్టు క్రింద ఎంత నష్టపడిపోతున్నారో ఫిగర్సు చెబుతాను. దీని ఆయకట్టు 230 వేల ఎకరాలు. ఈరోజు అంతా సిల్టుతో నిండిపోయి సగం ఆయకట్టుకుకూడా నీళ్ళురావడం లేదు. ఇటువంటి ముఖ్యమైన ప్రాజెక్టుకు ఎస్టిమేట్సు తయారుచేసి మూడు కోట్లు అంచనా వేసారు. ఈ బడ్జెటులో ప్రొవిజను పెట్టకపోవడం చాలా అన్యాయం. ప్రత్యేకంగా దీనిని దృష్టిలో పెట్టుకుని కేటాయించాలని కోరుతున్నాను. నిజామాబాదు జిల్లాకు 1967 లో మెడికల్ కాలేజి ఇస్తామని అన్నారు. ఇంతవరకు లేదు. 26-6-71తో

పోస్టు గ్రాడ్యుయేటు సెంటరు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంతవరకు లేదు. ఎకమడేషను లేదంటారు. మా కామారెడ్డి కాలేజీలో ఎకమడేషన్ వుంది. ఆ విషయం ఆలోచిస్తారా అని అడుగుతున్నాను వీకర్ సెక్షన్స్ గురించి హరిజనుల గురించి మాటలు చెబుతున్నారు కనుక ఒక ఉదాహరణ చెబుతాను. బాంస్వాడ తాలూకాలో కలెక్టరు నలుగురు హరిజనులకు 15 కుంటలు భూమిశాంక్షను చేసాడు. రివెన్యూ మినిస్టరుగారు దానికి స్టే ఇచ్చారు. మీ పోషలిజం సంగతి ఇదే అని నేను చెబుతున్నాను. ఆ హరిజనులు ఈపాటికి ఇక్కడికి వచ్చే ఉండవచ్చు. చెప్పేది ఒకటి, చేసేది మరొకటికాకుండా ఉండాలి. దీనివల్ల పేద ప్రజలకు ఏమీ లాభంలేదు. ఇదంతా ఎన్నికలు వస్తున్నాయి కనుక ప్రజలను మోసంచేయడానికి చేస్తున్న తతంగం తప్ప మరేమీ కాదని చెబుతున్నాను.

శ్రీ వి. వి. కృష్ణంరాజు:—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు 1970-71 వ సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెటును నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ఇందులో ప్రభుత్వం చేసే ప్రజాహిత కార్యక్రమాలు గురించి సామాన్య ప్రజానీకానికి వెనుకబడినవారికి ఉచిత రీతినిచేస్తున్న సహాయ సహకారాల గురించి సవిస్తరంగా సుస్పష్టంగా పొందుపరచిన విషయం గమనించ తగినది. అందుకు ఆర్థికమంత్రిగారిని అభినందిస్తున్నాను. షెడ్యూల్డ్ కులాలకు తదితర వెనుకబడిన కులాలకు ఆర్థికంగా వెనుకబడినవారికి ఎలాంటి అభ్యుదయ కార్యక్రమాలు సాగించారో, ఎటువంటి ఆర్థికస్థోమతువారికి కలిగించారో విపులంగా పొందుపరచారు. రత్నసభాపతిగారు మాట్లాడుతూ ఈ బడ్జెటులో ఉపయోగించిన పదజాలం మాకు అవగాహనకాలేదని రాబోయే ఎన్నికల కార్యక్రమాలకు ఒక నాందిగా ప్రజలను మోసగించే ప్రధాన కార్యక్రమంగా బడ్జెటు ఉందని చెప్పిన మాట చాలా ఆశ్చర్యం కలిగించింది. కాని బహుశా నా ఉద్దేశ్యమువారు కడపజిల్లానుంచి వచ్చారు కాబట్టి తెలుగు భాషలో ఎక్కువ సంస్కృత పదాలు వాడడంచేత దానిని అర్థంచేసుకోలేకపోయారేమోనని నేను అనుకుంటున్నాను. కారణం ఏమిటంటే ప్రభుత్వం ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూంటే అదంతా కూడా రేపు జరగబోయే ఎలక్షను కార్యక్రమాలకోసం చేస్తున్నారు, ఏమీ చేయలేదనడం....

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రాయలసీమవారికి సంస్కృతంలో అర్థం కాలేదనేది చాలా అబ్జెక్షనబుల్. ఆ మాట అనడం మంచిదికాదు.

శ్రీ వి. వి. కృష్ణంరాజు బహుచూర్:—కడపజిల్లావారు అన్నాను కాని రాయలసీమ అని అనలేదు. ప్రభుత్వం యిదివరకు జరిపిన కార్యక్రమాలు, వర్తమానంలో జరుపుతున్న కార్యక్రమాలు భవిష్యత్తులో జరగవలసిన కార్యక్రమాలు సుస్పష్టంగా యిందులో పొందుపరచిన సందర్భంలో ఎలక్షను ప్రాపగాండాకోసం చేశారంటే కొన్ని మాటలు అర్థంకాలేదని ఆశ్చర్యం కలిగింది. ఆ కారణంచేత ఉపయోగించాను తప్ప యింకో రీతిగా జరగలేదని మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే జరిగిన కార్యక్రమాలు చూపించారు. ఇట్టి పరిస్థితులలో ఆర్థికశాఖమంత్రిగారు యిక్కడ సభలో ప్రతిపాదించిన బడ్జెటు స్వరూప స్వభావం జాతి మొత్తంగా కార్యక్రమం వర్తమానంలో కార్యక్రమం భవిష్యత్తులో దేశం యొక్క పరిస్థితి అర్థంచేసుకుని ప్రాంతీయ దృక్పథంకాకుండా సహజంగా దేశవ్యాప్తంగా జరిగే కార్యక్రమానికి ఏ వర్గానికి నరిపడిన ఆర్థిక స్థోమతును చేకూర్చుకుని ఏ ప్రాంతంలో

ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలనే విషయాన్ని ప్రగతి పథంలో నున్న కార్యక్రమాన్ని రూపొందించిన సందర్భంలో అభినందించాలి. దానికి బదులు ఎలక్షను ప్రాపగాండాకోసము చేశామని చెప్పడం న్యాయంకాదు. తెలంగాణాలో రీజియనల్ కమిటీద్వారా తెలంగాణాలో ఎక్కడెక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరగాలనే విషయాన్ని ఎంతో ఉదారముగా చేసినది మంచిదే. అదే విధముగా రాయలసీమ డెవలప్మెంట్ బోర్డు పెట్టారు. సంతోషమే. తెలంగాణా రాయలసీమ ఏ స్థాయిలో ఉన్నాయో అదేస్థాయిలో శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని మొట్ట ప్రాంతాలు అంతకంటె అధ్వాన్నంగా ఉన్నాయి. కరువుకాటకాలతో సతమతమౌతున్నారు. ఆ మెట్టలాలూకాలను కూడా ప్రభుత్వం యోచించుకుని డెవలప్మెంట్ బోర్డు పెట్టుకుని అర్థికస్థోమతు కలిగించి ప్రణాళికాబద్ధమైన ప్రగతిని సాధించేటట్లు ఆ ప్రాంతాల ప్రజానీకానికి కూడా కార్యక్రమం రూపొందించడం సముచితమని తమద్వారా మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం తప్పు ఉందని చెప్పలేను. కోస్తా జిల్లా మెట్టప్రాంతంలో వుండే మాలాంటి శాసనసభ్యుల యొక్క నిర్లక్ష్యం నిస్పృహవారు పట్టించుకోలేక ప్రభుత్వానికి పదేపదే నివేదించడాలని కారణంచేత యింతవరకు ఈ కార్యక్రమం చేపట్టలేదనుకుంటాను. ప్రజల దురదృష్టం ఆ ప్రాంతదుర్భర పరిస్థితి చెప్పలేని పాపాన సోదర శాసనసభ్యులను హెచ్చరికచేయడం ఈ సందర్భంలో తప్పదు. ఏది ఏమయినప్పటికి టని లాలూకా కోన ఏరియా ఫారెస్టు ప్రాంతం పిఠాపురం రాజావారి వేటకోసం ఏర్పాటు అయినది. ఇప్పటికీ అది ఫారెస్టు ఏరియా అంటున్నారు. అక్కడ మత్స్య పారిశ్రామికులు, యాదవులు, హరిజనులు, వెనుకబడిన కులాలవారు కొన్నివందల సంవత్సరాలనుంచి సాగు చేస్తున్నారు. ఆ ప్రాంతంలో యిసుకదిబ్బలు ఎక్కువ. వాటి గురించి 10 సంవత్సరాల నుంచి నివేదించడం జరిగింది. ఆ సందర్భంలోనే ఫారెస్టు అని చెప్పిన కారణంచేత ఫారెస్టు జులుంతో ప్రజలకు ఏదయినా ఆటంకం కలుగకుండా ఉండడంకోసం ముఖ్య మంత్రిగారు రెండు సంవత్సరాలక్రితం స్టే ఆర్డర్సు యిప్పడం జరిగింది. కాని యింత వరకు ఆ శాఖకు చెందిన మంత్రులు పర్యటనచేయలేదు. ఈ మధ్య 6 మాసాల క్రితం ప్రస్తుతం ఫారెస్టు మంత్రిగారు శ్రీ సూర్యనారాయణ రాజుగారు చూసి ఆ యిసుకదిబ్బల గురించి కన్సర్వేటరు, ఆర్. డి. వో జాయంటుగా విజిటుచేసి రిపోర్టు యిస్తే తప్పనిసరిగా సరిగా పట్టాలు మంజూరు చేస్తారని చెప్పడం జరిగింది. అది జరిగి 10 మాసాలైనది. ఇంతవరకు ఎలాంటిది చేయలేదు. ఈ విషయంలో ప్రభుత్వం కొంచెం హెచ్చరిక చేసి సాధ్యమైనంత తర్వలో ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. కోస్తాజిల్లాలలో ఉండే 5-6 జిల్లాలవారు చాలా ఆత్మతతో వున్న విషయం యిదివరకు ముఖ్యమంత్రిగారితో చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు సానుభూతితో పరిశీలించి నాలుగవ ప్రణాళికలో యిన్ వెస్టిగేటు చేస్తామన్నారు. గోదావరినదిపైన పోలవరందగ్గర బ్యారేజిగాని అనకట్టగాని కట్టి విశాఖపట్నంవరకు కాలువలో నీరు తీసుకపోయి, వెస్టుగోదావరి, కృష్ణాజిల్లాలలో తూర్పుగోదావరి మెట్టప్రాంతాలకు మహత్తరమైన సేవచేయవచ్చును. ఏనాడో శాంతి రామమూర్తిగారు రామపాదసాగర్ విషయం ఏర్పాటుచేయడం జరిగింది. దానిని త్రోసిపారేసి పోచంపాడు, నాగార్జునసాగర్ జరిగింది. రామపాదసాగర్వలన మెట్టప్రాంతాలకు ఇరిగేషను కార్యక్రమమే కాకుండా విశాఖపట్నంలో నావిగేషనుకు యిండస్ట్రియల్ డెవలప్మెంటుకు కూడా అవకాశం ఉంటుంది. ఆ కాలువవల్ల నీటిసరఫరా కార్యక్రమం యింతవరకు

ప్రభుత్వపరంగా జరిగి యిన్‌వెస్టిగేషను జరగలేదు కనుక తప్పనిసరిగా ప్రభుత్వం ఇన్‌వెస్టిగేటు చేయించి కృష్ణా, వెస్టుగోదావరి, ఈస్టుగోదావరి, విశాఖపట్నం, గుంటూరు, కృష్ణా జిల్లాల మెట్టప్రాంతాల రైతాంగానికి ప్రజాసీకానికి తప్పనిసరిగా ఉపయోగపడే కార్యక్రమం చేపట్టాలని తమద్వారా మనవిచేస్తున్నాను. ఇంతవరకు జరిగిన కార్యక్రమాన్నిగురించి వాస్తవాన్ని ఒప్పుకోవాలి. కాని గోవిందరావుగారు రుద్రరాజు సత్యనారాయణరాజుగారు మాట్లాడుతూ ఈ బడ్జెటుచూస్తే భూస్వాములకు, ధనికవర్గాలకు సరిపడే బడ్జెటు తప్ప సామాన్య ప్రజానీకానికి సరిపడేదికాదని, సోషలిజం అనేది లేదని చెప్పడం అతిశయోక్తి. భూసంస్కరణలు జరిగిన విషయం అందరికీ తెలుసును. సమిష్టి కుటుంబాలను వ్యష్టి కుటుంబాలుగా ముక్కలుచేయడం పీలింగు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ మధ్య ఈ పీలింగు కూడా సమిష్టి కుటుంబంకాకుండా భార్య భర్త ముగ్గురు పిల్లలు అనే కుటుంబం ప్రాతిపదికగా సవరించాలన్నారు. ఈ మధ్య డ్రాట్ కంఫిషన్సుమీద నేను ఒక హెచ్చరిక చేశాను. 50 ఎకరాలున్న భూస్వాములు కూడా కరువుకాటకాలకు తట్టుకోలేక ఎండ్రిన్ త్రాగి చనిపోయిన విషయం మనవి చేశాను. 50 ఎకరాలు మెట్టచాలకపోతే దానిని మళ్ళీ తగ్గించి తీవ్రపరిణామాలు తీసుకురావడం దేశానికి వెన్నెముక అయిన రైతులకు యిలాంటి పరిణామాలు తీసుకురావడం భవిష్యత్తులో అరిష్టదాయకం అని చెప్పక తప్పదు. ఆ విధముగా తగ్గించడం సబబుకాదని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

Smt. J. Eswari Bai :—Mr. Speaker, Sir, the budget presented by the Finance Minister is an Election oriented one. Every item and every issue in the budget seem to have connection with the ensuing Assembly elections. The whole budget is geared to capture power and win the elections to the Assembly. Another peculiar feature of the whole budget seems to be to woe the weaker sections of the society, particularly the Scheduled Castes and tribes It is stated in the budget that 24 lakh acres have been distributed to the landless poor persons including Harijans and Girijans. Whether it is an actual land distribution or mere jugiary of figures, I cannot say. Twenty four lakhs of acres is indeed, a very, very huge figure. As far as my knowledge goes everywhere the complaint is that the Harijans are being deprived of their legitimate share in the land distribution.

Everywhere, the pull is in favour of those who are wealthy and who exercise influence at the Panchayat and Zilla Parishad level The Harijans are mere beggars in the field of land distribution. Even a few Harijans in my constituency have not received their promised few acres of land. Their cases are still pending with the revenue officials.

Now, coming to the biggest problem, not only the state of Andhra Pradesh but the country as a whole, has the problem of un-employment. As a matter of fact, the origin of the Telangana agitation is the service grievances of the Telangana employees of the Andhra Pradesh Government. The population of the country is multiplying by leaps and bounds and simultaneously the unemployment problem is growing by leaps and bounds. The Central Government Undertakings in Andhra Pradesh are manned 95% by persons from outside Andhra Pradesh. The Public sector undertakings

established by the Government of India in the State are meant particularly to give employment to the local people, but this is not the case at present. As a matter of fact, outside people have made Mohd. Ghazni's invasions into these sectors. The Central projects in the state are without local people, particularly in the higher and technical cadres. How many Telugu people are there in the central projects in the other states of India? They are almost nil. The entire South Central Railways is almost manned by persons from Southern and South Eastern Railway. The State Bank of Hyderabad with its hundreds of branches all over the State and which is a local bank established by the erstwhile Government of Hyderabad is almost manned by persons mostly from non-Telugu areas. The State Bank of Hyderabad is a notorious example whereby it has become a preserve of outsiders and the sons of the soil have not much place in it. What kind of nationalism is this, which want to deprive the local people of its inherent right to employment. I demand a total ban of any more outsiders being employed in either local or central projects in the State,

The Finance Minister has not stated anything with regard to the regionalisation of services, which the Government of Andhra Pradesh has launched. In this connection I want to quote one example of regional discrimination. For example take the number of employees employed in the Agriculture University at Rajendranagar, Hyderabad. This is a purely Telangana Agriculture University but a gentleman from Andhra region is the Vice-Chancellor of this University. Registrar and Deputy Registrars are Andhras 90% of the Protessors and Lecturers of the two Universities are from Andhra region. The Andhra region has got two Agricultural colleges. 97% of the Professors and Lecturers are all from the Andhra region and hardly a few Lecturers and Professors in those two colleges are from Telangana Invariably all the persons promoted in the Agricultural University are from the Andhra region. Various pretexts are made to deprive the Telangana people in the name of seniority, so called efficiency and qualification. If the Telangana people are senior they are deprived of their promotion in the name of efficiency. If they are fully qualified and efficiency they are deprived in the name of seniority. Thus, in various ways the Telangana people are deprived of their legitimate rights of employment and promotions in their own region. The same is the case in most of the departments of the Government. The Government should show the utmost sympathy, consideration and large-heartedness in tackling the service grievances of the Telangana people.

Now, coming to the employment of the Scheduled Caste people, all the talk and crash programmes of the Government for the amelioration of Scheduled Castes falls to the ground on the basic issue. The Scheduled Castes as a whole, particularly the Telangana Scheduled Castes employees are deprived of their legitimate employment and promotions. Absolutely no sympathy is being shown to them in giving them promotions and employing them in higher cadres. Even High Court judgements with regard to the promotions are not implemented, under the plea that they are

either inefficient or their so-called confidential records are bad. This kind of imperialistic method is being practised to suppress the Scheduled Castes. The population of the Scheduled Castes in the State is about 8 million What is their percentage in services? Except as chaprasis, peons, their percentage is negligible. In the higher cadres they are not even 1 percent. For example in the Weights and Measures Departments in the Government of Andhra Pradesh, out of nearly 100 Inspectors, there is not even a single Harijan Inspector except a lone Assistant Controller, who has won this position by his 24 years of service. What step the Government has taken to recruit Scheduled Caste people to this department?

I want the Government to be more generous, sympathetic and broad-minded in giving promotions and employing the Scheduled Caste people

Now, coming to the introduction of Telugu as a medium of instruction, in all Degree Colleges it is narrow-mindedness and smacks of worst regionalism. Further, the Government has announced that the Telugu medium Degree holders will get preferential treatment in the matter of employment. The Andhra Pradesh Government seems to be walking in the foot-steps of the Tamilnadu Government. They too wanted to have Tamil medium in all the Schools and Colleges of the State, but the public agitation was so intense that it gave up this project. Each student was allowed to have his choice of medium. From the point of view of all India Services, Telugu medium will hit hard the students of this State in All India Service examinations. This Telugu Medium business will hit hard the Telangana students, who are a by-product of Urdu and English. Further, this will deprive the Schedulec Castes people, who are now trying to come in their own by studying English and competing for higher services. If Telugu medium comes they will be almost debarred from All-India services and all other higher services in the State. Hence, I plead with the Government to go slow with this policy of Telugu medium in all Degree Colleges in the State.

Now, coming to the Housing problem of the Scheduled caste and tribes, the Finance Minister has not stated in his Budget speech, how many houses he is going to construct in the state during the year 1971–72. According to the statistics the population of the Scheduled Castes and tribes in the State is about 10 million, that means the figure works out to Rs. 1/- per head. In these days to construct a small hut, it takes a few hundred rupees, let alone a one room pucca tenement. How many hundreds of years it will take to house these poor scheduled castes people. In the twin cities of Hyderabad and Secunderabad we have been hearing reports that so far 5 lakhs of rupees has been distributed by the Government from the Gandhi Centenary Fund to the hut-dwllers. Each hut-dweller is supposed to have been paid Rs. 100 per head. How many are the hut-dwellers and how many are not, is the question? And those who received this small insiginificant amount seem to have enjoyed in drinking liquor for a few days instead of repairing their crumbling huts. Instead, the Government could

have constructed out of this amount atleast 2000 to 3000 pucca tenements, which would have been an asset to these poor hut-dwellers.

Now Government has announced that it is distributing house sites to harijans. It has not so far stated how many house-sites, it has distributed in the State particularly in the twin cities of Hyderabad and Secunderabad, where there is a concentration of Scheduled Castes population My information is that the State Officer, Secunderabad during the past several years has been manipulating to sell Government land to influential and rich persons for a mere farthing instead of giving the same to poor Scheduled Castes and other backward classes.

Now coming to the Cooperative Department vis-a-vis the Scheduled Castes, there are hardly few Scheduled Castes Co-operative housing Societies in the State. The Co-operative Department is not at all encouraging registration of Scheduled Caste Co-operative Housing Societies and giving them loans. There is one such instance in Hyderabad. The Deputy Registrar Co-operative department in the city flatly refused to register a Schedule Castes and Backward Classes Housing Society on the ground that he has got 200 Housing Societies in the twin Cities and that he cannot register any Housing Society for the Schedule Castes on the ground that they have no capacity for repayment of loans. The question is how many Scheduled Caste Societies are there out f these 200? The answer is zero. This shows the hatred of the officials towards the Scheduled Caste people. Such officials who are working against the policies of the Government should be dealt with severely.

శ్రీ రహంతుల్లా :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వారి ఈ టరమ్‌లో ఎన్నో కష్టాలను ఎదుర్కొని వారు సాధించిన అఖండ విజయాలకు వారిని అభినందిస్తున్నాను. అలాగే బడ్జెటును బలపరుస్తున్నాను. బడ్జెట్టుపై మాట్లాడిన చెక్కుమంది ప్రతి పక్ష సభ్యులు ఈ బడ్జెటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టబడిందని చెప్పారు. కాని ఇటీవల జరిగిన ఎన్నికలలోనే ప్రజలు తమ తీర్పును ఇచ్చారు. నేను ఎంతోకాలం నుండి ఎసంబ్లిలో సభ్యునిగా వున్నాను కాని అంత పవిత్రమైన బడ్జెటును, ఇంత విశద ముగా వున్న బడ్జెటును ఇంతకుముందెన్నడూ చూడలేదు. అన్ని ఐటమ్స్‌ను కవర్ చేసినందుకు ఆర్థికమంత్రిగారిని అభినందిస్తున్నాను.

కడపలోని డ్రాట్ కండిషన్స్ గురించి కొంత చెప్పవలసివుంది. కడప జిల్లాలో ఇంతవరకూ వర్షాలులేవు. చెరువులలో నీరు లేదు. త్రాగటానికి బావులలో నీరులేదు. నిన్ననే ఇందు నిమిత్తమై ముఖ్యమంత్రిగారు 2 కోట్ల రూపాయలు ఇచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. ఇప్పటికైనా తక్షణమే కొన్ని పనులు తీసుకోవాలి. కడపజిల్లాలో నందిపల్లిపిక్కము ఒకటి వుంది. దానిని 10, 15 సంవత్సరాల క్రితం సర్వే చేశారు. దానిక్రింద 217 చెరువులకు నీరు పారుదల అవుతుంది, 2400 ఎకరాలు సాగవుతుంది. దానికి 16, 17 లక్షలతో ఎస్టిమేషన్స్ వున్నాయి. ఎన్నోసార్లుదానిగురించి ముఖ్యమంత్రి గారికి వ్రాశాము. ఆశాఖామంత్రిగారికి రెండు వుత్తరాలు వ్రాస్తే సెక్రటరిగారికి పంపా

మని ఒక సమాధానం వచ్చింది. దానివల్లసాగుచేసుకోవచ్చు. దానిని వెంటనే చేపట్టా లని కోరుతున్నాను. అలాగే బడ్డిమడుగు చెరువు వుంది. జిల్లాపరిషత్తు మీటింగులో నెలరోజులలోపు ఎస్టిమేషన్స్ ఇన్వెస్టిగేషన్స్ పూర్తికావాలని చెప్పడం జరిగింది. ఆ ప్రాంతంలో ఆ స్కీము తప్ప వేరే స్కీము లేదు. దానిని తొందరగా చేయకపోతే ప్రజలు తీవ్ర కష్టాలకు గురిఅవుతారు కనుక దానిని వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. రెండవది, యీ హరిజనులకు స్థలాలు యిస్తున్నారు, బంజరు భూములు యిస్తున్నారు. ఇంకా ఎన్ని ఏండ్లు పడుతుందో తెలియదు, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు పంచాయతి సమితులు కూర్చుండి చేస్తేగాని అది కావడము లేదు, నేను మనవి చేసేది, కలక్టర్స్‌కు అధికారము ఇస్తే ఒక్కొక్క నియోజకవర్గములో అందరిని పిలిపించి యీ భూమి మీకు యిస్తాము, యీ భూమి మీకు యిస్తాము అని నిర్ధారణ చేస్తే బాగుంటుంది. కడప దగ్గర ఒక భూమి యిస్తామని చెప్పారు, నిర్ణయముచేశారు, హరిజనులు రోజూ ఆ భూమి చుట్టూ తిరుగుతూ యీ ప్రక్క నాకుకావాలి, యీ ప్రక్కనాకు కావాలి అనిఅంటున్నారు, వారు వేశారు, ఆరు నెలలవరకు కోత వేయడానికి వీలులేదు, ఏమిచేయాలి? తరువాత స్మాల్ ఫార్మర్సుకు షార్ట టర్మ్ లాంగ్‌టర్మ్ లోన్స్ యిస్తారు. మాదగ్గర కో-ఆపరేటివ్ సొసైటి వుండేది, అది ఏమైందో ఎక్కడికి పోయిందో తెలియదు. సొసైటీ వద్దేగాని యివ్వము అంటున్నారు. సొసైటివుంది, 500 జనాభా వుండే వూరిలో ఒకరు తీసుకుంటే యింకా 499 మంది ఏమికావాలి? కొత్తసొసైటీని పెట్టి పనిజరిపిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ల్యాండ్ రెవిన్యూ వసూలు చేయడానికి వైము యిచ్చినా తహసిల్దార్లు తొందరపెట్టి విలేజ్ కర్ణమ్మును సప్పెన్షన్‌లో పెడుతున్నారు, అది లేకుండా చేయాలి. కడప యీజ్ ఎ సెంటర్, అన్ని రామెటరియల్స్ వున్నాయి, అయినా ఒక యిండస్ట్రీ రావడము లేదు, అటు వైజాక్‌కు యిటుహైదరాబాదుకు పోతున్నాయి. రాయల సీమను డెవలప్ చేయాలంటే యిండస్ట్రీస్‌కు సంబంధించి కొన్ని వెసిలిటీస్ యివ్వాలి. కరువు ప్రాంతాలు అని కర్నూలు, చిత్తూరు, అనంతపురము అని చెప్పారు, కడపను మాత్రము మరిచిపోయినారు. ఇటీవల కడపను కూడా డిక్లేర్ చేశా మన్నారు. చాలా సంతోషము. ఇండస్ట్రీస్ వెసిలిటీస్ కర్నూలు, చిత్తూరు, అనంత పురం జిల్లాలకు యిచ్చారు, పోయిన మాసములో 28, 29 లలో రాయలసీమ బోర్డు సమావేశము జరిగినప్పుడు కడపకు యిస్తామని చెప్పి వున్నారు. ఇంకా రాకుండా వుంటే వచ్చేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. నంద్రిప్రదేశ్ స్కీము రెండు మూడు నెలల్లో పూర్తిచేస్తారని ఆశిస్తూ, నాకు యీ అవకాశము యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపు తుంటూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్ష, ఉపన్యాసము చాలా పేజీలతో బాగానే వుంది. ఇందిరాగాంధీ ఎన్నికల సమయములో సోషలిజం గురించి చెబితే ప్రతివారు ఆహ్వానంగా స్వీకరించారు. ఇదికూడా దాదాపు ఎన్నికల స్పీచి. అయితే ఇందిరాగాంధి గారు ఒకటి అమలు జరిపారు, అంతవరకు సంతోషమే. కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌మెంట్ తీసుకవస్తామని చెప్పారు, తీసుకవచ్చి పాసు చేసినందులకు ఆమెను అభినందిస్తున్నాను. డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌వమ్ము అయ్యే పరిస్థితుల్లో యిది తీసుకరావడానికి ధైర్యముగా నిల బడి అమెండు చేయడము అభినందించవలసిన విషయము. ఇది భారతదేశ చరిత్రలోనే

ప్రధానమైనటువంటి ఘట్టము. ఇవాళ యింకొక ప్రకటన వచ్చింది, సంతోషము. అదేమంటే, కేంద్ర ప్రభుత్వము చైనాతో సంప్రదింపులకు సంసిద్ధముగా వున్నదని-ఆ సంప్రదింపులు అవతలినుండి కూడా రావాలని అవి జయప్రదము కావాలని నా ఆశ. ఎందుకు కోరుతున్నామంటే, బెంగాల్ దేశము స్వాతంత్ర్యమై వారు జరుపుతున్నటువంటి వుద్యమానికి యిది తోడ్పడుతుంది. వారికి రాజకీయంగా నష్టములేకుండా వుంటుంది. బెంగాల్ దేశాన్ని రికగ్నైజ్ చేయాలి. దానికి కావలసిన ప్రపంచ వాతావరణాన్ని తీసుకరావలసిన అవసరముంది. సంతోషకరమైన విషయము మరొకటి వుంది. అదేమంటే అమెరికన్ ప్రభుత్వము తలతిక్కగా వ్యవహరించినప్పటికి అక్కడ వున్నటువంటి రిప్రజంటేటివ్ అసెంబ్లీ, వారు నిర్ణయముగా, బెంగాల్‌దేశ్ పరిస్థితి సమన్వయం చేసుకునేవరకు మేము ఏమాత్రము సహాయము చేయడము అని చెప్పడము ప్రపంచమంతా అభినందించవలసిన విషయము. ఇది నిజంగా ముజిబుర్ రహమాన్ విజయని భావిస్తున్నాను. చిన్నవిషయము, మనము కామన్‌వెల్త్‌లో వున్నాము, కామన్‌వెల్త్ యూరోపియన్ ఎకామిక్ కౌన్సిల్‌లో చేరబోతుంది. దానివల్ల ఆంధ్రదేశము పొగాకుమీదగాని, చెక్స్‌టైల్స్‌మీదగాని, షుగర్‌మీదగాని నష్టము పొందబోతుంది, అందువల్ల, దీని విషయము కేంద్రప్రభుత్వము తేలుస్తుందా? కేంద్రప్రభుత్వము యీ విషయము తేలుస్తారా లేకపోతే కామన్‌వెల్త్‌నుండి మమ్ములను విడిపొమ్మంటారా అని యీ సందర్భములో చెప్పడము అవసరం. ఇకపోతే మన పద్ధతులు అన్ని ఎట్లా వున్నాయంటే, మాటలు కోటలు దాటుతున్నాయి, కాళ్ళు గడపలు దాటడడము లేదు, సిద్ధాంతాలు పరుగెత్తుతున్నాయి, కాని ఆచరణలేదు. దేశములో యింతవరకు 4 వ ప్రణాళికలేదు, వుంది అంటున్నారు, ఎక్కడవుందో తెలియడంలేదు, అభూతకల్పన - దేముడు ఎక్కడచూచినా వుంటాడు అన్నట్లుగా వుందా? 3 వ సంవత్సరములో వున్నాము, డబ్బు ఎంతో తెలియడము లేదు. మన సర్‌కేపిటా యిన్‌కమ్ చూడండి. 1955 వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్‌లో 239 యిండియా మొత్తముమీద 212—60-61 లో ఇండియా మొత్తముమీద 293 మనదేమో 270-1968-69 లో కంట్రి మొత్తముమీద 365 అయితే మనది 284 వుంది-రోజురోజుకు ప్యారిటీకి దూరము అయిపోతున్నాము. ఆ లెక్క-కూడా కరక్ట్‌కాదు, అయినా అది కూడా లేదు మనకు. ఇంకొక మాట చెప్పాలి, ఆంధ్రప్రదేశ్ మొత్తముమీద ఎంత పబ్లిక్‌డెట్ వుందంటే 737 కోట్లు, సంవత్సర ఆదాయముచూస్తే 1998 కోట్లు-అంటే దాదాపు మూడవవంతు డెట్ అంటే యిని ఎట్లా తీర్చుకునేది ? అసలు ఆంధ్రదేశము బ్రతుకుతుందా ? భారతదేశము సంగతి అట్లా వుంచండి....ఇకపోతే బడ్జెటు ఉపన్యాసము.....

Mr. Chairman: "I am to announce to the House the following decisions of the meeting of the Business Advisory Committee held on 4-8-71.

1 The Assembly will meet from 4 p.m. to 6 p.m. on 7th August, 1971 to consider the following Bill as reported by the Regional Committee.

The Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Bill, 1971.

2. The Assembly will meet on Sunday, the 8th August, 1971 instead of on 14th August, 1971.

3. The Voting on Demands for Grants for 1971–72 will be taken up in the following order :—

8–8–71 9–8–71	6 hours	Demand No. 25	Community Development Projects, National Extension Service and Local Development Works.
		Demand No. 42	Municipal Administration.
10–8–71	3 hours	Demand No. 23	Co-operation.
11–8–71 12–8–71	6 hours	Demand No. 1 Demand No. 2	Land Revenue Excise Department
		Demand No. 4	Sales Tax Administration
		Demand No. 5	Other Taxes and duties Administration
		Demand No. 6	Stamps Administration
		Demand No. 7	Registration Department
		Demand No. 35	Famine Relief
		Demand No. 55	Capital Outlay on Schemes of Government Trading.
13–8–71 14–8–71 15–8–71	...	Holidays	...
16–8–71 17–8–71	6 hours	Demand No. 17	Education.
18–8–71 19–8–71	6 hours	Demand No. 20 Demand No. 21	Agriculture Fisheries
		Demand No. 22	Animal Husbandry
		Demand No. 40	Forest Department
		Demand No. 46	Capital Outlay on Schemes of Agricultural Improvement & Research.
		Demand No. 53	Capital Outlay on Forest
20–8–71 21–8–71 22–8–71	6 hours	Demand No. 13 Demand No. 12 Demand No. 11	Police Jails Administration of Justice
		Demand No. 37	Territorial and Political Pensions.
		Demand No. 38	Privy Purses and allowances of Indian Rulers
		Demand No. 44	Compensation to Zamindars.

		Demand No. 41	Miscellaneous Departments.
24-8-71	...	Holiday	...
23-8-71 25-8-71	6 hours	Demand No. 29	Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes.
		Demand No. 28	Women Welfare Department, Tourism.
26-8-71 27-8-71	6 hours	Demand No. 8	State Legislature.
		Demand No. 9	Heads of State Ministers and Headquarters Staff.
		Demand No. 10	District Administration and Miscellaneous.
		Demand No. 11	Administration of Justice
28-8-71 30-8-71	6 hours	Demand No. 31	Irrigation
		Demand No. 30	Interest on Capital Outlay on Multipurpose River Schemes.
		Demand No. 48	Capital Outlay on Multipurpose River Schemes.
		Demand No. 49	Capital Outlay on Irrigation.
		Demand No. 33	Public Works.
		Demand No. 51	Capital Outlay on Public Works.
31-8-71	3 hours	Demand No. 32	Electricity.
		Demand No. 50	Capital Outlay on Electricity Schemes.
1-9-71 2-9-71	6 hours	Demand No. 24	Industries.
		Demand No. 47	Capital Outlay on Industrial and Economic Development.
		Demand No. 14	Commerce and Export Promotion etc.
		Demand No. 16	Mines and Archeaology
		Demand No. 34	Ports and Pilotage
		Demand No. 55	Capital Outlay on Schemes of Government Trading.
2-9-71 3-9-71	6 hours	Demand No. 18	Medical.
		Demand No 19	Public Health.
4-9-71	3 hours	Demand No. 26	Labour and Employment
		Demand No. 3	Taxes on Vehicles.

The Assembly will discuss a resolution on the Bangla Desh situation on 18th August, 1971, after Question Hour.

The House then adjourned till half-past eight of the clock on Friday the 6th August, 1971.